డిసెంబర్ 2013

₹ 5

ఆంధ్రప్రదేశ్

అందరికీ నచ్చే మాసపత్రిక




INTERNATIONAL CHILDREN'S FILM FESTIVAL INDIA
పిల్లల్లో ఆనందం పరవళ్ళు తొక్కిన వేళ ...
18వ అంతర్జాతీయ బాలల చలన
చిత్రోత్సవ దృశ్యాలు

ఈ సంచికలో . . .







శాలివాహన శకం 1936
పౌష్ 9 - మార్గశిర 10

సంపుటి : 57 సంచిక : 6

ఆంధ్రప్రదేశ్

(తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో ప్రచురితం)

కమీషనర్ & పబ్లిషర్
ఎం. దానకిషోర్, ఐ.ఎ.ఎస్.

ప్రధాన సంపాదకులు
జి. వల్లీశ్వర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
కె.ఎస్. శాస్త్రి

సహ సంపాదకులు
వెన్నూరి గణేశ్, రాజశేఖర్ వి.
ప్రసాద్ గోపాల, ఎ. మధుసూదన రెడ్డి

ముఖచిత్రం
'క్రిస్మస్ తాత' శుభాకాంక్షలు
(ఆర్టిస్టు : పాలాల)

రెండవ కవర్
పిల్లల్లో ఆనందం వరదవెల్లు కురిసిన వేళ...

మూడవ కవర్
ఈ దేశం గర్వించదగిన 'భారతరత్న'లు
(ఆర్టిస్టు : కుంకి)

నాల్గవ కవర్
నీ భవిష్యత్ ఒక భద్రం 'బంగారుతల్లి'
(ఫొటో గ్రాఫర్ ఆర్. సీతారామయ్య)

ప్రతి రూ. 5/- ఏడాది చందా రూ. 50/-

ప్రచురణ
సమాచార, పౌర సంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి. గార్డ్స్
హైదరాబాద్ - 500 028

ఫోన్ : 040-23300258

ముద్రణ
కార్తీక్ ఆఫ్సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

పాఠకుల స్పందన

నిజంగా అందరికీ నచ్చే పత్రిక

'ఆంధ్రప్రదేశ్' అక్టోబరు సంచికలో 'తెలుగు వెలుగులు' శీర్షికన ప్రచురించిన 'తెలంగాణా విదిది వుండదేమన్న ఉన్నవ' వ్యాసం నిస్సంశయంగా ఆకట్టుకుంది. ఆకట్టుకుంది. ఉన్నవ వెంకట్రామయ్యగారి నిస్వార్థ సేవా తత్పరత, కుల మతాలకు అతీతంగా సంఘాలను స్థాపించి, 'సంఘాల వంతెన'గా వారు పొందిన కీర్తి నాకు రోమాంచితమైంది. తాను నాయకుడుగా కాక, నాయకులను తయారు చేసిన వారి 'మనీషితనం' నన్ను ముగ్ధుణ్ని చేసింది. ఇలాంటి మహనీయుల చరిత్రల నందించిన 'ఆంధ్రప్రదేశ్' మాసపత్రిక నిజంగా అందరికీ నచ్చే మాస పత్రిక అని నా భావన.

- 'భువనసదస్య' యల్లా సుబ్రహ్మణ్య శాస్త్రి,
పద్మారావునగర్, హైదరాబాద్

ట్రాఫిక్ వ్యవస్థకు అద్దం పట్టింది

నూతన వధువు సర్వాభరణ భూషిత అలంకార శోభితగా పెండ్లి మండపానికి వచ్చిన రీతిగా, 'ఆంధ్రప్రదేశ్' నవంబరు సంచిక 'దీపావళి కానుక'గా పాఠకులకు అందింది. 'దీపావళి హాస్య కథల పోటీ' లో ఎంపికైన కథలు నిజంగా హాస్య భరితంగా ఉన్నాయి. 'మెట్రో' కథ హైదరాబాద్ మహానగరం ట్రాఫిక్ వ్యవస్థకు అద్దం పట్టేదిగా ఉంది. నాల్గవ కవరు పేజీలో ప్రచురించిన చిత్రం సహజంగా చక్కగానమర్చింది.

- ఎర్గోని శ్యామసుందర్,
ఉప్పుగూడ, హైదరాబాద్

బహుమతికి అర్హమైన కథలు

చక్కని, చిక్కని, తెలుగుదనం ఉట్టిపడే రచనలతో 'ఆంధ్రప్రదేశ్' నవంబరు సంచిక మనోహరంగా ముస్తాబై అందింది. 'ఉద్యోగం ఇద్దరికీ, జీతం ఒక్కరికి' అనే మకుటంతో 'తెలుగు వెలుగులు' శీర్షికలో దుగ్గిరాల దేశముఖ్‌పై ప్రచురించిన వ్యాసం ఎంతో బాగుంది. తెలంగాణా మాండలికంలో తిరిదేవర భానుమూర్తి నిర్వహిస్తున్న 'పర్సెల్ బాలే కిషన్' శీర్షిక ఆసక్తి కల్గిస్తోంది. దీపావళి హాస్యకథల పోటీలో బహుమతికి ఎంపికైన కథలు అర్హమైనవిగా ఉన్నాయి.

- డాక్టర్ శివభూషణం, నరసింహరాజు పేట,
తిరుపతి

మహిళలకు పట్టాభిషేకం

గత పంచాయితీ ఎన్నికలలో మహిళలు ప్రధాన పాత్ర వహించి, అనేక గ్రామాలలో, వార్డులలో విజయం సాధించి, గ్రామాల ప్రగతిలో ప్రముఖ పాత్ర వహించనున్నారు. నిస్సందేహంగా పురుషుల కంటే, మహిళలే చురుకుగా, బాగా ఉత్సాహంగా పని చేసి ప్రజలకు అందుబాటులో ఉన్నారనే విషయం వాస్తవం. 'మహిళలకు పట్టాభిషేకం' మకుటంతో 'ఆంధ్రప్రదేశ్'లో వ్యాసం ప్రచురించినందుకు కృతజ్ఞతలు.

- కోలాహలం మోహన రాజా
మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

హాస్య కథలు బాగున్నాయి

'ఆంధ్రప్రదేశ్' నవంబరు సంచికలో 'ప్రతి అమ్మ, నాన్నకి అవసరం' మకుటంతో కవీమణి రాసిన 'ముందు మాట' ఎంతో బాగుంది. తల్లిదండ్రుల బాధ్యతను బాగా గుర్తు చేశారు. 'దీపావళి హాస్య కథల పోటీ' లో ఎంపికైన మొదటి మూడు బహుమతుల కథలు చాలా బాగున్నాయి. మంచి హాస్య కథలను ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతలకు ధన్యవాదాలు. దీపావళి కార్టూన్లు, కవితలు ఎంతో బాగున్నాయి.

- పులిజాల రమేందర్ రావు
వనస్థలిపురం, హైదరాబాద్

'వెలుగుజాడలు' ప్రశంసనీయం

'ఆంధ్రప్రదేశ్' పత్రిక ప్రతి మాసం చదువుతున్నాను. 'తెలుగు వెలుగుజాడలు' ధారావాహిక మీరు అందిస్తున్న సమాచారానికి ధన్యవాదాలు.

- డాక్టర్ వెలగా వెంకటప్పయ్య
తెనాలి, గుంటూరు జిల్లా

ప్రతి అంశం బాగుంది

'ఆంధ్రప్రదేశ్' పత్రికలో ప్రచురిస్తున్న ప్రతి అంశం బాగుంటున్నాయి. ముఖ్యంగా, నవంబరు సంచికలో ప్రచురించిన సుజాతాదేవి కథ, తిరిదేవర భాను మూర్తి గారి 'పర్సెల్ బాలే కిషన్', డా. నారాయణ రెడ్డి గారి 'ఉమసంహారం' కవిత, 'శ్రీరమణీయం', 'తెలుగు వెలుగుజాడలు' శీర్షిక చాలా బాగుంటున్నాయి. మెట్రో రైలుకు సంబంధించిన విషయాలు బాగా వివరించారు. 'పెదవులు కదపకుండా చదివించే పద్యం' ఆసక్తికరంగా వుంది.

- వి. హెచ్. అంజనేయులు,
బ్యాంక్ కాలనీ, ఖమ్మం

చక్కటి విశ్లేషణ

'ఆంధ్రప్రదేశ్' నవంబరు సంచికలో 'ప్రతి అమ్మ, నాన్నకి అవసరం' మకుటంతో కవీమణి శ్రీ దాస కిషోర్ రాసిన 'ముందుమాట' వాస్తవానికి చాలా దగ్గరగా, ఆలోచింపదగేదిగా వుంది. పిల్లలలో సామాజిక ధోరణులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపైనా వుంది. ధర్మబద్ధమైన సంపద గురించి శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు బాగా వివరించారు. కార్టూన్లు బాగా నవ్వించాయి. 'పెదాల సుబ్బారావు' కథ హాస్యాన్ని పండించింది.

- మామిడ్యాడ ఎ.వేంకటశర్మ
బ్యాంక్ నగర్, శ్రీకాకుళం

అరుదైన 'అద్భుత' ఫోటో

'ఆంధ్రప్రదేశ్' నవంబరు సంచిక నాల్గవ కవరుగా ప్రచురించిన 'అరుదైన ఫోటో' అద్భుతంగా వుంది. దీపావళి హాస్య కథల పోటీలో ఎంపికైన కథలు బాగా నవ్వించాయి. రాష్ట్ర అభివృద్ధిని సూచించే మరిన్ని చిత్రాలను ప్రచురించండి.

- వి.యస్.బాబు,
ఉయ్యూరు, కృష్ణా జిల్లా

ప్రేమ కల్పించుకోవాలి...

మెట్రో రైలు ముఖచిత్రంతో వెలువడిన 'ఆంధ్రప్రదేశ్' నవంబరు సంచిక బాగుంది. 'ముందుమాట' లో పిల్లల గురించి హితబోధగా చెప్పారు బాగుంది. 'సంపాదకీయం' లో 'పెన్షన్' పెంపు గురించి వివరించారు. ఈ పెన్షన్ ఇతర పెన్షనర్లకు, వారి వారసులకు కూడా కొనసాగించాలని కోరుకుంటున్నా. 'ఒక రోజున్నది గుండె లోతుల్లోంచి...' కవిత ప్రేమ కల్పించుకొని బేలగా మీద ఉండుకోవాల్సిన కవిత. ఆర్. నాగేశ్వర రావును అభినందించే అనువాదకుల్లో నేనూ ఒకడిని. ఆర్. నాగేశ్వర రావు, పద్మనాభం గురించి రాసిన వ్యాసాలు బాగున్నాయి.

- గన్నవరపు సీతారామారావు
నవీన్ నగర్, హైదరాబాద్

'ఆంధ్రప్రదేశ్' పత్రికకు చందా

అన్ని వర్గాల ప్రజలను అలరించే విధంగా, వినూత్నంగా, విజ్ఞానదాయకంగా వెలువడుతున్న 'ఆంధ్రప్రదేశ్' మాసపత్రిక ఇంటింటా చదువదగిన ఒక విశిష్ట పత్రిక. ఈ పత్రికకు చందాదారులుగా చేరాలనుకుంటున్న వారు వార్షిక చందా నిమిత్తం 50 రూపాయలు మనియార్డరును **'అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, హైదరాబాద్'** పేరిట పంపాలి. పూర్తి చిరునామాతో సహా ఈ క్రింది చిరునామాకు ఎం.ఓ. పంపించాలి.

అకౌంట్స్ ఆఫీసర్
సమాచార, పౌర సంబంధాల శాఖ, సమాచార భవన్, ఏ.సి. గార్డ్స్,
మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ -500 028

జిజ్ఞాస

ఆశ్చర్యం వినిపించే –

నవంబరు 14 నుంచి 20 వరకు హైదరాబాద్‌లో జరిగిన 18వ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవంలో కొన్ని సినిమాలు 'పిల్లల చదువు' ప్రధానాంశంగా చూపించాయి.

వీటిలో రెండు భారతీయ సినిమాలు వున్నాయి. 'స్నేహ యాత్రే' అనే కన్నడ సినిమా, 'చదువుకోవాలి' అనే తెలుగు సినిమా పూర్తిగా 'చదువు' అవసరాన్ని పిల్లల్లో, తల్లిదండ్రుల్లో బలంగా నాటుకునేలా చేయాలన్న ప్రయత్నం చేశాయి.

'ఇకో ఫ్రెండ్' (థాయ్‌లాండ్) వంటి కార్టూన్ చిత్రాల సినిమాలు పిల్లల్లో విజ్ఞానపరంగా ఆలోచనాశక్తిని పెంచే ప్రయత్నం చేశాయి.

క్రమంగా పిల్లల కోసం తీసే సినిమాలు కూడా కేవలం వినోదం ప్రధానంగా కాక, విజ్ఞానం, వికాసం లక్ష్యాలుగా కూడా తయారవుతున్నాయి.

ఇలాంటి మంచి సినిమాల్ని పిల్లలకి చూపించడం తల్లిదండ్రులు పాటించదగ్గ ఒక స్ఫూర్తిదాయక విధానం.

అదే సమయంలో పిల్లల్లో ఊహాజనిత శక్తిని (imaginative power) పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఇంకా చాలా వుందని సూచిస్తుంది.

పిల్లలు – ఇల్లు, అమ్మ, నాన్నలని దాటాక బాహ్య ప్రపంచాన్ని చాలా చూస్తుంటారు. వాళ్ళకి ఊహ వికసిస్తున్న వయసు వచ్చిన దగ్గర్నుంచీ అనేక సందేహాలు తలెత్తుతుంటాయి.

సూర్యుడి కిరణాలు వేడిగా వుంటే, చంద్రుడి కిరణాలు చల్లగా ఎందుకుంటాయి నాన్నా? నదుల్లోని నీళ్ళు తియ్యగా వుంటాయి కదా, ఈ నదులన్నీ కలిసి సముద్రంలో కలిసినా అక్కడ నీళ్ళెందుకు ఉప్పగా వుంటాయి నాన్నా?

... ఇలాంటి అనేక సందేహాలు పిల్లల మనసుల్ని తొలిచేస్తుంటాయి.

నిచ్చెన మీద నిచ్చెన, నిచ్చెన మీద నిచ్చెన కట్టుకుని ఆకాశంలోకి వెళితే చంద్రుడి దగ్గరకెళ్ళిపోతామా?

బరువు తక్కువ లోహ మిశ్రమంతో తయారు చేసిన రెక్కలు కట్టుకుంటే మనం కూడా పక్షిలాగా గాలిలోకి ఎగిరిపోవచ్చు కదా?

... ఇలాంటి ఊహాజనిత ప్రశ్నలు పిల్లల్లోని సృజనాత్మక భావాలకి అద్దం పడుతుంటాయి.

కాని ఎంతమంది తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులు పిల్లల సందేహాలకి, ప్రశ్నలకి ఓపిగ్గా సమాధానం చెబుతున్నారు?

మనం ఏదో రాసుకుంటూ వున్నప్పుడో, ఏదో పనిలో హడావుడిగా తిరుగుతున్నప్పుడో, గంభీరమైన సమస్య గురించి ఆలోచిస్తున్నప్పుడో . . . ఇలాంటి ఏ సందర్భంలోనయినా పిల్లలు ఈ సందేహాల్ని లేవనెత్తవచ్చు. వాళ్ళకి వాళ్ళ మనసుని తొలిచేస్తున్న సందేహం తప్ప మన మూడ్ ముఖ్యం కాదు.

కాని మనలో ఎంతమంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల్లోని ఈ జిజ్ఞాసాశక్తిని గుర్తించి, సమాధానం చెప్పటానికి ఆసక్తి చూపుతున్నారు?

తమ పనిలో మునిగిపోయి, పిల్లలు అలా ఏదన్నా అడిగితే విసుక్కుంటారు, తిరస్కరిస్తుంటారు. "తరువాత చెబుతాను, పో" అని గదమాయిస్తారు. ఇలా చేయటం ద్వారా వాళ్ళలోని విజ్ఞానపరమైన జిజ్ఞాసని అణచి వేస్తున్నామని తెలుసుకోరు.

జిజ్ఞాస పిల్లల్లో వుండటం చాలా సహజం. దానికి తగిన ఆదరణ ఏ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి లభిస్తుందో అక్కడ పిల్లల్లో జ్ఞానమూ పెరుగుతుంది. వికాసమూ వేగవంతమవుతుంది – అని మనస్తత్వ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

మంచి సినిమాలు పిల్లలకి చూపించడంతో మన బాధ్యత తీరిపోదు. వాళ్ళలో విజ్ఞానతృష్ణని పెంచాలి.

వాళ్ళ విజ్ఞాన దాహానికి తగినంత ఓర్పుతో, సహనంతో వాళ్ళకి జవాబు చెప్పాలి. సందేహాలు తీర్చాలి.

సందేహాలు తీరుతున్న కొద్దీ వాళ్ళలోని సృజనాత్మకత వెలికి వస్తూ వుంటుంది. దాన్ని ప్రోత్సహించాలి.

ఏ పిల్లలకి ఇలాంటి ప్రోత్సాహం లభిస్తుందో, అలాంటి పిల్లలు దేశం గర్వించదగిన సృజనాత్మక శక్తులుగా పెరుగుతారు. మన పిల్లలకీ అలాంటి అవకాశం కల్పించాలని ప్రతి తల్లిదండ్రీ కోరుకుని, ఆ దిశగా ప్రయత్నం చేస్తారని ఆశిద్దాం.

కమిషనర్



అతిశయోక్తి కనుపించదు

"జనాభాలో సగం మహిళలు"

ఇది తరచూ వినిపించేదే - ముఖ్యంగా మహిళల గురించి రాజకీయ చర్చలు జరిగిన ప్రతి సందర్భంలోనూ ప్రస్తావించబడే - అంశం.

అయితే నగరాల్లోని ప్రజలకు కనిపించని మహిళాశక్తి గ్రామాల్లో వుంది. 'పుంది' అని 'గ్రామీణ మహిళలు, శిశువుల అభివృద్ధి' కార్యక్రమం(DWACRA) నిరూపిస్తోంది. మన రాష్ట్రంలో స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా చేరిన కోటిమందికి పైగా మహిళల విజయగాథలు వింటే - మన మహిళాశక్తి ఎంతగా ప్రభవిస్తోందో అవగతమవుతుంది.

ఒకప్పుడు కేవలం కూలిపనికి వెళ్ళటం ద్వారా ఇంటికి ఎంతో కొంత ఆర్థిక ఆలంబనగా నిలిచిన మహిళలు, లేదా కేవలం వంటింటికి పరిమితమై పిల్లల్ని సాకటమే ప్రపంచంగా గడిపిన మహిళలు ఇవ్వాళ స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా చేరాక, పావలా వడ్డీకి రుణాలు పొందే పథకం వల్ల ప్రయోజనం పొందుతూ వచ్చారు. రెండేళ్ళ క్రితం ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి చొరవవల్ల అమల్లోకి వచ్చిన పథకంతో - సకాలంలో రుణాలు చెల్లించటం ద్వారా - పూర్తిగా వడ్డీ రాయితీ పొందేలా వ్యాపార ప్రణాళికల్ని పెంచుకున్నారు.

ఇలాంటి మహిళా శక్తికి మరింత ఆలంబనగా వుండేలా 'స్త్రీ నిధి' అనే తొలి మహిళా బ్యాంకుని మన రాష్ట్రంలో శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి ప్రారంభింప చేశారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా ఒక మహిళా బ్యాంకుని ప్రారంభించింది. అయితే ఇది పూర్తిగా జాతీయ స్థాయి బ్యాంకు. ఇతర వాణిజ్య బ్యాంకులతో సమానంగా పనిచేయటానికి ఉద్దేశించిన బ్యాంకు.

పూర్వపు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినమైన నవంబరు 19న ముంబాయిలో ఈ బ్యాంకుని ప్రారంభిస్తూ, మన ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ "మహిళల సాధికారత దిశగా ఇది ఒక చిన్న అడుగు మాత్రమే" అన్నారు.

నిజానికి ప్రధాని వినమ్రంగా చెప్పదలిచారు కనుక దీనిని 'చిన్న అడుగు' అన్నారు. కాని ఇది చిన్న విషయం కాదు.

1947లో స్వాతంత్ర్యం వచ్చే నాటికి ఈ దేశంలోని మహిళా జనాభాలో అక్షరాస్యులు అయిదు శాతానికి మించలేదు. ఆ రోజు ఇలా మహిళల కోసం ఒక బ్యాంకు అవతరించే రోజు వస్తుందని భారత రాజ్యాంగ నిర్మాతలు సయితం భావించివుండరు.

కాని ఇవ్వాళ్ళ పరిస్థితి వేరు. మహిళలు ఆర్థికంగా శక్తిమంతులు కావటానికి అక్షరాస్యతతో సంబంధం లేదని నిరూపించేటంతగా వాళ్ళలోని యాజమాన్య సామర్థ్యాలు DWACRA కార్యక్రమాల ద్వారా దేశ వ్యాప్తంగా వెలుగులోకి వచ్చాయి. అక్షరాస్యత కూడా పెరిగింది. ఇవ్వాళ భారత మహిళల్లో దాదాపు 66 శాతం అక్షరాస్యులయ్యారు. అక్షర జ్ఞానాన్ని మించిన వ్యాపార పరిజ్ఞానం మన గ్రామీణ మహిళలకు వుందనీ, ప్రభుత్వం ఆలంబనగా నిలిస్తే వాళ్ళు ముమ్మందుకు దూసుకుపోగలరని కేంద్ర ప్రభుత్వం గ్రహించటం, అందుకు తగినట్లుగా వాళ్ళకి చేయూతనిచ్చే 'మహిళా బ్యాంక్'ని ప్రారంభించడం అభినందనీయం.

ఇతర వాణిజ్య బ్యాంకులు రుణాలివ్వటానికి సంకోచించే కేటరింగ్, శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు నిర్వహణ, సంబరాల నిర్వహణ (event management) వగైరా అవసరాల కోసం మహిళలకు ఈ బ్యాంకు రుణాలిస్తుంది. ఏడేళ్ళలో 771 శాఖలుగా విస్తరించటాన్ని, రూ. 60 వేల కోట్లకు వ్యాపారాన్ని పెంచటాన్ని ఈ బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. ముందుగా 2014 మార్చి నాటికి ప్రతి రాష్ట్ర రాజధానిలోనూ ఒక శాఖ ఏర్పడుతుంది.

అందుకే, మహిళా శక్తికి కొత్త జవసత్వాలను సమకూర్చగల ఈ బ్యాంకు - "మహిళల, బలహీనుల అభ్యున్నతి కోసం తపించిన శ్రీమతి ఇందిరాగాంధీకి నిజమైన నివాళి" అని యుపిఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ అనటంలో అతిశయోక్తి కనిపించదు.







చిత్రకాలం ఊపించాడు చిదంబరం. పిల్లాడికి నిద్ర పుచ్చించాల్సిన సందర్భం కాదది.. చదువు పడాలి.. పనుల్నోవాలి.. కనుమరేవాలి. కాని.. నిద్ర చరంటరం... అందంగా.. హాయిగా.

పైబెర్తు మీంచి కోతి పిల్లలా ప్లేట్లెండుతూ, తన బక్కపలచ శరీరం మీద మోపేసే పాడి చంద్ర గుంట పెదవ చేస్తే అతగాడికి వాటి కదిలించలేమా అంటే... కొంచెం ముందు చూపుతో ప్రవర్తించాల్సిందే.

తెల్లారేసరికి ప్రయాణం చేయాల్సి వుంది. అప్పర్ బెర్త్ అలాట్ అయ్యింది తనకి. తను చెప్పలేని వుక్క వయసున్న సీనియర్ సిటిజన్ అయినా అయ్యిందా లోయర్ బెర్త్ ప్రయత్నించిన కారణంగా లోయర్ బెర్త్ దొరకలేదు.

ఎదురుగావున్న సోఫాలుచ్చి తాతగారి "ఏమిటి" - అయిన. ఓ బంధ మీసాల మధ్య వయస్కుడు. వయస్సు చల్లారించి అటని భర్మపత్ని, ఇంకా కట్టకు హ్యాంట షర్ట్ తగిలించకున్న ఓ యువకుడు. గుర్నీచుగులాంటి ఓ యువతి, ఇద్దరు కోతి పిల్లలు - మొత్తం ఏడుగురు.

భోజనాలయ్యాయి. చిదంబరానికి నిద్రకళ్ళు వసుతున్నాయి. ఆ ఫ్యామిలీ మెంబర్లు ఎప్పుడూ కూడా ఇంకో రెండు మూడు గంటలు దాకా నిద్రపోయేలా లేరు. పైగా - మొత్తం కంపార్ట్‌మెంటంతా వినిపించే గొంతులతో మాట్లాడుకుంటున్నారు. పోట్లాడుకుంటున్నారు కూడా. ఇంతలో ఓ చిన్న

నో రిక్వెస్ట్...ప్లీజ్!

- టి.రాఘవ

ఎదురు సీట్లోని సోఫాలుచ్చి తక్కువ్లాల మనుగారుడికి తమ తాలూకు కోతిపిల్లల మాటేస్తే మెంట్లినా చిదంబరం చిరాకు పడకపోవడం మంచిదిగా అనిపించింది.

"మా మనవలు కోతులు. ఒక్క క్షణం కాలు నేలమీద నిలవదు వెధవలకి" అని, నవ్వి, ఆ కోతితో "ఒరేయ్ దిగు ధడవా" అని ముద్దు చేస్తూనే గద్దించాడు.

"ఉహూ... నేను దిగను తాతయ్యా ఇంకొకొద్దిగా అక్కడే పడుకుంటా..." అంటూ అప్పర్ బెర్త్ మీదకు ఎక్కేశాడు వాడు.

ఆ పిల్లాణ్ని లోలోన తిట్టుకుంటూ, 'మా బాబే! బుజ్జి దొబ్బడబేలా పాడిస్తే పాడిచాడ్డుగాని... ఇప్పుడే అప్పుడే పోయాడు' అనుకుని, "పోనీ -అక్కడే పుండనీయండి" అన్నాడు చిదంబరం. ఎందుకంటే వాడు అక్కడే సెటిలైతే తనకు లోయర్‌బెర్త్ ఖాళీ దొరుకుతుంది - అనుకుని.

కోతి మళ్ళీ అప్పర్ బెర్త్ మీదకు ఎగబాకాడు. ఇంకో కోతి వాడికి తోడై. ఇద్దరూ కిచకిచలాడుతున్నారు.

"నిద్రపోలేరుండి. బెర్తులు ఎక్కేద్దామా?" అడిగాడు చిదంబరం బుజ్జగిస్తున్నట్టు.

"మీ బెర్తేది?" సిమెంటు రోడ్డు మీద రోలరు నడుస్తున్న గొంతుతో ఎదురు భర్మపత్ని మీసాల పెదిరింది.

గొంతు తడుముకుంటూ గొంతు సవరించుకొన్నాడు చిదంబరం.

"అప్పర్‌బెర్త్ సార్. కాని.. మీ పిల్లలు సరదా పడుతున్నారుగా - పాపం వాళ్ళని ఆ బెర్త్ మీద పడుకోనివ్వండి. నేను ఈ లోయర్ బెర్త్ మీద."

అతని మాటలు పూర్తికాక ముందే మీసాలావిడ భర్మపత్ని 'పదువు ముక్క' కలగజేసుకుంటూ, "అక్కర్లేదు.. ఎందుకూ.. మీ బెర్త్ మీదకు మీరెక్కేయండి" అనేసింది- కేసు వినకుండానే జడ్జిమెంట్ ఇచ్చేసిన జడ్జిలా.

"అంటే... పెద్ద వయసువాణ్ని.. మోకాలి నొప్పికూడా వుంది.. పైకి ఎక్కలేను.. ఎక్కినా మగత పీకుంటాను.. మధ్యలో బాత్‌రూంకి లేవాల్సి వుంటాది వుంటుంది... అందుకని.. మీ పిల్లల్ని ఎవరన్నా..." ప్రాధేయపూర్వకంగా ధోరణే గతి అయ్యింది చిదంబరానికి.

"లేదు... లేదు... వద్దులెండి. మా పిల్లలు మాటే. మీ బెర్త్ మీదకి మీరెక్కి పడుకోండి" తెగేసి చెప్పేసింది వదువుముక్క - పరోపకారం మా ఇంటా వంటా లేదన్నంత ఖచ్చితంగానూ, తమ ప్రాపర్టీని ఎవరో కబ్జా చేస్తామంటే ఊరుకుంటామా అన్నంత పౌరుషంగానూ.

'దీపావళి హాస్యకథల పోటీ-2013'లో సాధారణ బహుమతి పొందిన కథ



సర్దార్ గౌతులచ్చన్న

మనకి సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్, మరొకరు సర్దార్ గౌతులచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్రస్థాయి. సర్దార్ అంటే సేనాని. ఆంధ్ర కురువృద్ధుల్లో ఒకరైన సర్దార్ లచ్చన్న పరాక్రమించని ఉద్యమం లేదు. సాధించని కార్యం లేదు.

గౌతు లచ్చన్న గంజాం జిల్లా సోంపేట తాలూకా బారువా గ్రామంలో 1909 సంవత్సరం ఆగస్టు 16న ఒక సామాన్య పేద కుటుంబంలో జన్మించారు. కల్లుగీత శ్రామికుని ఇంట్లో కాంతి రేఖ జన్మించింది. ఆయన మెట్రిక్యులేషన్ చదువుతుండగానే గాంధీజీ పిలుపువిని తన ఇరవయ్యో యేట స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు.

తెలుగువారి 'సర్దార్'!

1930లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించారు. దీనికి ప్రభావితుడైన గౌతు లచ్చన్న, బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీటితో ఉప్పు తయారు చేసి విక్రయించారు. వచ్చిన డబ్బును ఉద్యమానికి ఖర్చు చేశారు. విదేశీ వస్త్ర బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన దుస్తులను అగ్నికి ఆహుతి చేశారు.

ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్న లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, పలాస పేట సబ్ జైల్లో 40 రోజులు, మరో పది రోజులు బరంపురం జైల్లో పెట్టారు. 1932లో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను తిరిగి అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో ఆరు మాసాలు ఉంచారు.

అంటరానితనం మీద కత్తి ఝళిపించిన వీరుడు గౌతు లచ్చన్న. ఆయన నెలకొల్పిన హరిజన సేవా సంఘాలు, నిర్వహించిన హరిజన దళిత యాత్రలు ప్రజలనెంతో ఆకర్షించాయి. యువకులను వెంటేసి ప్రతిరోజూ బారువా గ్రామ వీధుల్లో నడిచి ఆయన గాంధీజీ భజన పాటలు పాడుతూ, కదిలి వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది.

రాత్రి పాఠశాలలు తెరిచి బడుగు వర్గాలకు విద్యాబుద్ధులు గరిపించారు. వారికి దేవాలయాల్లో ప్రవేశం కల్పించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో ఎందరో హరిజన విద్యార్థులు పైకి వచ్చారు.

ఆచార్య ఎన్.జి. రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త శకాన్ని సృష్టించింది. ఆ స్నేహం నాలుగు దశాబ్దాలు కొనసాగింది. గాంధీజీ - నెహ్రూల గురుశిష్యుల సంబంధం లాంటిదే రంగా-లచ్చన్నల సంబంధం. రంగాతో కలిసి ఆయన ఎన్నో ఉద్యమాలు నడిపారు. దేశంలో సహాయ నిరాకరణోద్యమం తారాస్థాయిలో ఉన్న రోజుల్లో ఆచార్య రంగా నిడుబ్రోలులో రైతాంగ విద్యావిద్యాలయం స్థాపించారు. అది పేరుకు రైతు పాఠశాల. నిర్వహిస్తున్నది స్వాతంత్ర్యోద్యమాల కార్యక్రమాలే. ఆ రైతాంగ విద్యాలయంలో తొలి బ్యాచ్ విద్యార్థిగా ప్రవేశించిన లచ్చన్న ఆ తరువాత రంగా గారి ఉద్యమాలన్నింటిలో ప్రధాన పాత్ర పోషించారు.

జమీందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. 1935లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఏర్పడింది. దీనికి లచ్చన్న కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీ అంగాలే. 1939లో సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మహాసభతో పాటు ఆ సంవత్సరంలోనే జరిగే భారత కిసాన్ సభలు పలాసలో జరగాలని గౌతులచ్చన్న చేసిన విజ్ఞప్తిని సభ ఆమోదించింది. దీని ప్రకారమే రైతు సభలు పలాసలో జరిగాయి. అఖండ ప్రతిభాశాలి రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించినా ఈ సభలు జయప్రదంగా జరిగి తీరాయి. దీనితో లచ్చన్నకు అఖిల భారతస్థాయి ప్రచారం వచ్చింది.

తెలుగు వెలుగులు

- జి. వెంకట రామారావు

స్వాతంత్ర్యోద్యమంలో చివరి ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం. ఈ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన లచ్చన్నను ప్రమాదకరమైన వ్యక్తిగా ప్రభుత్వం భావించింది. ఆయనను పట్టించి ఇచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. ప్రభుత్వం చివరికి ఆయనను బంధించి మూడేళ్ళ పాటు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. అప్పటి నుంచి ఆయన ఆంధ్ర అగ్రనాయకుల్లో ఒకరుగా పరిగణనలోకి వచ్చారు.

1946లో ఆంధ్ర కేసరి ప్రకాశం ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పుడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో ఆచార్య రంగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులయ్యారు.

రంగా గారి ఆదేశం పై లచ్చన్న పలాసలో కాంగ్రెస్ సేవా దళ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి, ఎందరో యువకులను అందులో చేర్పించారు. ఈ శిబిరంలో శిక్షణ పొందిన 200 మంది వాలంటీర్లు రాష్ట్రంలో పలు చోట్ల పర్యటించి యువకుల్లో దేశభక్తి భావాలు నూరిపోశారు. కార్మిక రంగంలో కూడా లచ్చన్న సేవలు బహుముఖమైనవి.

1947లో ఆయన ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు.

1950లో ఆచార్యరంగా కృషికార్ లోక్‌పార్టీ స్థాపించారు. మద్రాసు అసెంబ్లీలో ఆ పార్టీకి లచ్చన్న నాయకుడు. పొట్టి శ్రీరాముల ఆత్మాహుతి ఫలితంగా 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది.

మద్రాసు నుండి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజన నిర్ణయించడానికి ఏర్పడిన సంఘంలో కాంగ్రెస్ నుండి నీలం సంజీవరెడ్డి, ప్రజాపార్టీ నుండి తెన్నేటి విశ్వనాథం, కె.ఎల్.పి. నుండి సర్దార్ లచ్చన్న సభ్యులు.

1953 ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, 1955లో బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో లచ్చన్న పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన

పీట

గద్దెపీటను వేసి
పరమాత్ముని పటము నిలిపి
పాదాలను చేరితే
పరాత్పరుని కంటి చూపు
సరాసరి శీర్షానికి సోకి
బతుకు భద్ర పీఠ మెక్కింది.
జోడు పీటలను చేర్చి
దంపతులు జంటగా
కావించిన గృహప్రవేశ సంకల్పానికి
వాకిలి మూడుపూలు ఆరుకాయల
ప్రతిష్ఠాన మయింది.
వెండిపూల పీటను పరచి
నిండుగ వడ్డించిన విస్తరి
కడుపు చల్లని దీవెనలతో
ఇంటి ఇల్లాలికి
అన్నపూర్ణకు సమ ఉద్దిస్థానమిచ్చింది.
గోదమూలకు చేరవేసిన పీట
సర్వ శుభయోగ సమయాలకు
నట్టింటికి వచ్చి వాలుతుంటుంది.
జడము తాను కానట్టు
చైతన్య కర్మగతుల సంచారము
నందుకుంటుంది.
ప్లాస్టిక్ కాలుష్య
పర్యావరణ యుగాన



హస్తకళల ఆవిర్భావమైన పీట
కల్యాణ వేళల భద్ర సదనమై
శత సంవత్సరాల
సహవాస బంధానికి
గట్టి ముడిని వేస్తుంది.
దేశ స్వాతంత్ర్య దీక్షల
సంవహన సమయాన
నూలు వడికిన చరఖా పీట
జాతి సమైక్యతల సూత్ర మల్లింది.
గృహ పరిసరంలో
ఆసన సుఖములవి ఎన్ని ఉన్నా
అమ్మమ్మ పీట మీద తలవాల్చి
కునుకు తీస్తుంది
పెరుగుతున్న కుటుంబంలో
కలుగబోయే అవసరాలకు
మరి రెండు పీటలను వేసి తెమ్మని
వర్ధనానిని వేడుకుంటుంది
అతిథి అభ్యాగత
సత్కారాలకు
ఆద్య అధిష్ఠానమైన
పీట ఉన్న ఇల్లు శోభనమౌతుంది
పరంపరల సంప్రదాయాలకు
అపూర్వ ఆకరమౌతుంది.

- డా॥ రాజేశ్వరి దివాకర్ల

సమయంలో పెద్ద మనుషుల ఒప్పంద పత్రంపై సంతకం చేసిన వారిలో ఆయన ఒకరు.

1961లో రాజాజీ స్వతంత్ర పార్టీ స్థాపించారు. ఆ పార్టీ శాఖకు లచ్చన్న అధ్యక్షుడు. 1962లో ఆయన శాసన సభకు ఎన్నికై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కొంతకాలం ప్రతిపక్ష నాయకుని పాత్ర నిర్వహించారు.

1967లో ఆయన అసెంబ్లీకి తిరిగి ఎన్నికయ్యారు. తమ గుర్తుపై ఎమ్.ఎల్.ఏ.లుగా కాంగ్రెస్‌లో తిరిగి చేరినా లచ్చన్న గారు ఆ పని చేయలేదు. చివరి వరకు ప్రతిపక్ష నేతగానే మిగిలారు.

1978లో సోంపేట నుంచి అసెంబ్లీకి ఎన్నికైన లచ్చన్నకు అధికారికంగా ప్రతిపక్ష నాయకుని హోదా లభించింది. ముఖ్యమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డితో ప్రతిపక్ష హోదా నాయకునిగా ఆయన సంబంధాలు స్నేహ పూర్వకంగా కొనసాగాయి.

1983 ఎన్నికల్లో లచ్చన్న ఓడిపోయినా ఆంధ్రప్రదేశ్ బలహీన వర్గాల సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. కొంత కాలం జనతాపార్టీలో ఉన్నారు. తరువాత ఏ పార్టీలో చేరలేదు. 2006 ఏప్రిల్ 10 న సర్దార్ లచ్చన్న మరణించారు. వెనుకబడిన వర్గాల కోసం సమాజం మరువని నేతగా సర్దార్ గౌతు లచ్చన్న మిగిలిపోయారు.

☆

అత్తమ్మా! నేనూ నీతోనే వస్తా!



డిసెంబర్ 25 - ఏసుక్రీస్తు జన్మదినం

దేవదూతలు ఏమన్నారు ?



బాలల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నవంబర్ 14న జరిగిన ఒక కార్యక్రమంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించే 'బాలామృతం' పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

బాలల హక్కుల పరిరక్షణపై ఒక పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

చిన్నారుల శారీరక ఎదుగుదల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పౌష్టికాహార ప్యాకెట్లను ముఖ్యమంత్రి వేదికపై పలువురు బాల బాలికలకు అందజేశారు.



'బాలామృతం' పథకం ప్రారంభం!

[illegible]

[illegible]

[illegible]

[illegible]





[illegible]

[illegible]

[illegible]

- రాఘవేశ్. వి

కాగితం పూలు...

అవడానికి కాగితం పూలే
సువాసన లేనివే
అయితేనేం రెమ్మల చివర్న కూర్చుని
గాలికి సయ్యాటలాడుతుంటాయి
దారింట వెళ్ళేవాళ్ళ కళ్లని కట్టిపడేస్తుంటాయి
ఓపిగ్గా కోసి దండ గుచ్చేవాళ్ళుండరు
దేవుడికి అలంకరించి
దాదాత్మ్యాన్నొందేవారుండరు
సిగలో తురుముకుని
సును సిగ్గులు ఒలకబోసేవారుండరు
అయితేనేం.. మనుషుల్లా
సువాసనలీనే పూలని చూసి కుళ్ళుకోవు
తమ జన్మ నిరర్థకమైనదని కుమిలిపోవు
ఒక్క రోజైనా చూసేవాళ్ళ కనులవిందుగా నిలిచి
గర్వంగా నేలరాలతాయి
అది చాలదా వాటి జన్మ ధన్యతకు!

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు

పేదరికాన్ని ఇలా జయిస్తున్నాం...









నిర్భయ కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు

[illegible]



[illegible]

దెబ్బతిన్న రైతులకు విత్తనాలు, రుణాలు

[illegible]

వోల్వో బస్సు దుర్ఘటనపై సమీక్ష

[illegible]

ప్రభుత్వోద్యోగులకు ఆరోగ్య భద్రతపై సమీక్ష

[illegible]

[illegible]

నిర్ణీత కాలపరిమితిలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

[illegible]

హెలెన్ తుఫానుపై సమీక్ష

[illegible]

దెబ్బతిన్న కొబ్బరి చెట్లకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.500

[illegible]

ఓ ఏసుక్రీస్తూ!



ఆవేశకావేషాలు మాలో
ఆవహించకుండా
సావధానంతో నడిపించు...
కులమత ద్వేషాలు మాలో
కలతలు పెంచకుండా
కలసి మెలిగేలా దీవించు...
హింసా ప్రవృత్తులు మాలో
హింసించకుండా
హంసలా వుండేలా ఆశీర్వదించు...
అశాంతి తత్వాలు మాలో
అలుముకోకుండా
ప్రశాంతి పొందే స్ఫూర్తినందించు...
అంతరాల అంధకారం మాలో
అంతటా వ్యాపించకుండా
సమతా తేజస్సు ప్రసాదించు...
ఓ ఏసుక్రీస్తూ!
విలువలు కోలుతున్న విశ్వంలో
నీ ప్రేమామృత భావాలు పెంచు
మానవత మరుస్తున్న జగతిలో
నీ క్షమాగుణ కాంతులు పంచు...


– [illegible]

[illegible]

☆



ఫైలిన్, వరద నష్టం కింద రూ. వెయ్యి కోట్లు తాత్కాలిక సహాయం!



తూర్పు గోదావరి జిల్లాలో సి.ఎం.



నష్టపోయిన ప్రతి రైతుకీ పరిహారం

రాష్ట్రంలో ఇటీవలు వచ్చిన వరదలతో కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న ప్రతి ఒక్క రైతుకూ పరిహారం అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

తూర్పు గోదావరి జిల్లాలో పైలిన్ తుఫాను, అనంతరం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలలో అక్టోబరు 31 న ముఖ్యమంత్రి పర్యటించారు.

[illegible]

ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం

[illegible]



[illegible]

- వి. రామాంజనేయులు, [illegible]

సద్ది బువ్వ



నేను మల్కాజిగిరిల ఉంటున్న. నేను పనిజేసే ఆఫీసు కొండాపూర్ల ఉన్నది. మన్మలు, మన్మరాండ్లతోని ఆడుకుంట ఇంట్లనే గడుపుతున్న. తిట్టేటి నోరు, తిర్గేటి కాలు ఊకోదు. గదే తీర్గ రాసేటి చెయ్యి గూడ ఊకోదు. నాది తిట్టేటి నోరు గాదు. తిర్గేటి కాలు గాదు. గని రాసేటి చెయ్యి. గా తీర్గ రాస్తనా? రాసి రాసి చెయ్యి గీని వంకర బోయ్యిందా? అని అడ్గుతరేమో? వంకర బోతె ఎట్ల రాస్త. చెయ్యి వంకర బోలేదు గని నేను రాసేటియి వంకర రాతలే.

మనం ఎవ్వరన్న గలిస్తె 'నమస్కారం' అంటం. నమస్కారంల కూడ వొక్కొ వంకరనే. వెలుపల వంకరనే. అందరు ముందుగాల్నే పూజ జేసేటి గన్పతి మూరత్ తొండం గూడ వంకరనే. సీదీ ఉంగ్లీ సే ఘీ నహీ నిక్‌ల్తా. వైన్ అయ్యని వైతానముంచి దమాక్ దింటరు. నేను కూతగాన్ని గాదు. రాతగాన్ని. ఏమన్న దమాక్ దినేదుంటె పెన్నుతోనే దింట.

గా దినం నాకు మా నదేవ్యాంకు బోయేటి పనివడ్డది.

"హీరే ఒక పాలి మా దవాఖాన్ల చొర్రి పోరా" అని మా దోస్తు పోన్ గొట్టిండు.

"నా తోని ఏం పని?" అని అడిగితి.

"దాంత పని ఉన్నది?" అని గాడు అన్నడు.

"నొప్పి ఉయ్య" అని అంటి.

"తప్పకుంట రావాలె. నీ కోసం ఎదురు జూస్తున్న" అని గాడు అన్నడు.

గాడు నా చిన్ని దోస్తు అయ్యి ఉండె –

"వొస్తరా" అని అన్న.

సరింగ గవర్నమెంటే పెంగుదిర్గింది. అవ గొట్టుకుట్ల గొట్టున్నది. పోవాల్నా? వొద్దా అని తె లేసుడు సోచాయించిన. పోకుంటెనా అంటే మాదోడు నారాజైతడు. అంగి, పైంటు దొడుక్కోని కన్ను దాటుకుంటి –

"అవ గొట్టుకుట్లున్నది. చత్రి గొంచవో" అని నా పెండ్లాం అన్నది.

"నేను గిద చత్రి గొంచ బోతె అవ గొట్టది" అని అన్న.

నేను ఎంత మొత్తుకున్నా వినకుంట గామె నా కొక చత్రి ఇచ్చింది. నాకు చత్రి గొంచబోయేటి అలవాటు లేదు. ఇంతకు ముందు నేను పని మీద చత్రి గొంచ బోతె ఒక్క పాలే అవ గొట్టింది. గని గూడ నేను దవ్వఖాన గూడుకున్నడు. ఇగ ఇదు మీద ఎవ్వరితో చత్రి ఇచ్చి యాదిమరిస్తిన. గవ్వటి సంది చత్రి గొంచబోయ్యి గడారే లేదుకున్న. గని ఏంజేస్త. పెండ్లాంకు చెప్పినంటె పెండ్లాం మాటకు ఎదురు జెప్పేటి దమ్ములేదు. ఇగ నాకు యాదికిర్ల ఉంటదన్నా చత్రి దీసిన ఎత్తిన. అటో దిగున్న. బాగా తాప్పు బోంగదే అవ మురుసింది. ఇదు నిముసాలల గొంగదే అవ బంది గొట్టబట్టింది. అటోల గూసున్నా, నా తాన చత్రి ఉన్నంత గూడ తోపు తొప్పిన. నద్దు మీద నిల్సుని దాటుకుంట ఎక్కి తేంచి మానదేవ్యాంకుల ఉన్న మాదోని దవ్వఖాన్లకోయిన. పోంగనే ముందుగాల్ల దాదీ దాగిన. దాదీ దాగనే సుకాన్నమనిపిచ్చింది. పనంత అయినంక–

"పోదాం పారా" అని మాదోడు అన్నడు.

అనేందంక తంతెలు దిగి మోటర్ దాన్క బోయిన. గాన్ని సూడంగనే దేవర్ ఉర్కొచ్చిండు. గానికి దేవర్ లేదు. గాని మోటర్‌ను గాడే నడిపిస్తుండు.

"వారి కొత్త మోటర్‌ను గొనుడే గాకుంట దేవర్‌ను గూడ తీసుకొచ్చుకున్నవా" అని గా మోటర్‌ను జూస్కుంట అడిగిన.

"గిది నా మోటర్ గాదు. గీ దేవర్ గూడ మాదోడు గాడు" అని గాడు అన్నడు.

"మల్ల గీ మోటరెవ్వరిది?"

"నా చిన్ని దోస్తుది".

"నీ మోటరేమైంది?"



– తెలిదేవర భానుమూర్తి

"ఇదొకొస్తె దవాఖాన్ల వదిలి తేను"

"నీ మోటర్ ఎప్పుడు మంచిగైతది"

"రేపొద్దుగాల్ల మంచిగైతదని మోటర్ల డాక్టర్ జెప్పిండు" అని గాడు జెప్పిండు.

మోటర్ల గూసున్నం. తిర్గంటి తిరవారం బోంగనే మోటర్ దుకాణమునింది.

"ఎందరో సుద్దు ఏ మోటరెక్కితె గా మోటర్ను తిరమొద్దుతట్ల గొట్టున్నది"

"ఏమైంది?" అని మాదోడు దేవర్‌ను అడిగిండు.

"పెట్రోలు కతమైంది సారి"

"మోటర్ తిర్పనప్పుడు గాడిల పెట్రోలు ఉన్నదా? లేదా అని ఎందుకు సూడలేదు" అని మాదోడు అడిగితే గాడు నవ్వుడు తిన్నలేదు.

మోటర్ నడక నన్నిట్ల దుకాణమునింది. భూరిక్ ఉన్నది. అట్లిట్ల జేసి గాడిని పక్కకు గొంచబోయినం.

"ఎక్కడ ఎక్కడ మోటర్ ఎక్కితె గిట్లుం. ఇప్పుడేం జేద్దాం రా" అని నేను అడిగిన.

"నడక నన్నిట్ల గొనుండేనా అంటుకొస్తె వొద్దు దవాఖాన కన్న ఇంటికన్న గొంచబోతడు" అని మాదోడు అన్నడు.

గట్లనుకుంటనే–

"రెండు లీటర్ల పెట్రోలు దీస్కరా" అని అట్ల చప్రాసికి మా వోడు జెప్పిండు.

అట్ల దవ్వల్ల దగ్గర్నే పెట్రోలు బంకు ఉంది. అక్కి పది నిముసాలల్ల మాదోని చప్రాసి ఒక దబ్బల పెట్రోలు దీస్కొని వొచ్చిండు. గని ఏం పాయిద.

ట్రాఫిక్ జామయ్యింది.

"వాడే దగ్గర ఉన్న సరాక్ దగ్గర మా ముద్దలు ఆపినీర్ కొట్టు తీస్తున్నరు. అది గేటు మన గాడిల నే వ్రాస్తు. ముందుగాల్ల గాడ్పుతోతం. నిన్న లగ్గ్ బీచిడ్ కాద ఉండదు. అటెటిట్లు నీకు మన్న ఉన్నాయ బొమ్మకుండు గదా" అని గాడు అన్నడు.

"బొమ్మకుడు".

అర్ధ గంటైనంత ట్రాఫిక్ క్లియరయ్యింది. హోటల్ ముంగిట్లో చేరాము. గాని ముద్దలను హోటల్ల ఎక్కిస్తున్నరు. గామి నాకు సామానాల ప్రసాదం ఇచ్చింది.

"ప్రసాదం పెట్టే ముంగిల తీర్థం పోస్తరు గదా" అని నేనంటే-

"మా బాధ పోస్తరు" అని గామి అన్నది.

"మీ బాధ పోవన్నీ తీర్థం దాగితే నా పెండ్లాం ఇంటికి రానియ్యదు" అని అన్న.

తీర్థ దూరం పోంగనే మొండి ఎత్తు తీర్థ హోటల్ దుకాణుంది.

"గిప్పుడేమైంది" అని మావోడు దేవర్ను అడిగిండు.

"పిల్లోలు కలపైంది సార్" అని గాడు అన్నడు.

"ఇంకెడు మందే పోవిస్తాం గదా"

"గీ బారి ఇంటన్ వాగేడు సార్. పిల్లోలు ఇద్ద

ఆకుపచ్చని కలలు

ఎక్కడా చుక్క వర్షపు నీరు
కనబడకుండా
కాలికి ఏమాత్రం బురద
అంటకుండా నేలంతా సిమ్మెంట్ చప్టా!
నడిచినంత మేరా
దారిపొడుగునా
ఎడతెంతర రోడ్లే... తార్రోడ్లే...
సిమ్మెంటు రోడ్లే!
కాలుకదపాలంటే
సైలెన్సర్‌లోంచి, నల్లటి పొగలు గ్రక్కే
టూవీలరో... త్రీ వీలరో..
ఫోర్ వీలరో... మరొకటో!



ఇంటికే 'సరుకు' కావాలన్నా
కూడా తీసుకెళ్ళే చేతిసంచికి
చెల్లు చీటి కొట్టి
పచ్చ పచ్చ ఎర్రెర్ర
క్యారీ బ్యాగులో!
కుండీల్లో తప్ప
మొక్క మొలిచే తీరికుండా
వీధివాకిళ్ళు... పెరళ్ళు!
వృక్షాలను వేరళ్ళతో సహా
కబళించే మహానగరం!
జాతీయ జెండాలో
ప్రశాంతంగా కనిపించే
'పచ్చదనాన్ని' చూస్తూనే
జాతి జనులు పరిసరాల్లోని
పచ్చదనాన్ని ధ్వంసం చేస్తున్నారు.
మండుటెండల్లో సైతం
చిగురింతలతో
తనువంతా పచ్చదనాన్ని
నింపుకొనే 'చెట్టు సాక్షిగా'
హరిత అవనికోసం
ప్రతీక్షిస్తూ ఆకుపచ్చని కలలు
కంటోంది అను క్షణం!
ఆ రోజులు రావాలి అవశ్యం!!

-ఎమ్మెస్. కనక నాగేశ్వరరావు

దాగుతున్నరు"

"వారే నాతెల్లన్న తీర్థం పోపిస్తున్రు. నా సంగతి ఎరుకుందే గని ఒక్కతీర్థ పిల్లోలు దాగుతున్నరు. హోటల్ దాగేది తీర్థం గదే గదా" అని నవ్వుకుంట అన్న.

మావోనికి ఏం తెచ్చిందో మందు గాల్ల నవ్వ్ గాడేడు. అదు ఇంకొక దోస్తుకు ఫోన్ గొట్టిండు. సంగతంత తెల్పిండు. ఆది దోస్తు హోటల్ దీస్కొని వొస్తనని చెప్పిండు.

"అదురుడు దాంక ఏం జేయాలని. పోలట్లు పోయి చాయ్ దాగొద్దాం" అని మావోనితోని అంటి. ఆదు నా వెంబడి రాలేదు. గని దేవర్ పొయ్యిండు. ఇద్దరం చాయ్ దాగినం. నేను పైసలిచ్చ. దేవర్ సిగరెట్ ముట్టిచ్చిండు. మెల్లగ మెంబడి ఎడ్డుగుండి హోటల్ కాడ్కి పోదాన. ఇంతల మావోని ముద్దులకు ఫోనొచ్చింది యాడున్నవ్రో" అని ఫోన్ల గామి మొగడు అడిగినట్లు గొడ్తున్నది.

"ఏం జేయాల్నో. అర్ధ గంటల ఇంటికి పోవచ్చుననోని గీ హోటలొచ్చెట్ల ఐదు గంటలయ్యేటట్లు గొడ్తున్నది. నా మొగనికేమో మంట చేసుడు ఎర్కలేదు. పోలట్ల దినుడు. నా బిడ్డనేమో ఆకలైతుంది" అనుకుంట గామి గల్ల బట్టింది.

మా పోడు దేవర్ తోని వంట్ను తెప్పించి గామికిచ్చిండు. ఇద్దు- "గిప్పు ఇంటికి గెంట పో" అని చెప్పిండు.

మల్ల మా పోడు గాల్ల పిల్లగానికి ఫోన్ గొట్టి పిల్లోలు చెప్పిండు.

"గీ హోటల్‌ను దీస్కపోయి మావోన్ను శిద్ద ఇంటికి పో" అని దేవరకు చెప్పిండు.

గాడు గిట్ల పోంగనే గల్ల మావోని ఇంకొక దోస్తు హోటల్ దీస్కొని వొచ్చిండు. గా హోటల్ కొత్త గున్నది. మేము ముగ్గురం గండ్ల గూసున్నం. తీర్థ దూరం పోంగనే ట్రాఫిక్ జామయ్యింది.

"గీ ట్రాఫిక్ క్లియరయ్యేటందుకు అర్ధ గంటయితది. ఇంటికి ఎప్పుడు పోతమో ఏమో" అనుకుంట గాడి నంబర్ తెచ్చి మావోడు పిల్ల సెంటర్ల ఫోన్ గొట్టిండు. పిల్లలు, రెండు సీల్ల సీసలకు ఆర్డరిచ్చిండు. వది నిమిషాల్ల గవ్వి వొచ్చినయి. నల్గురం చిన్ సీల్ల దాగినం. అప్పటి ట్రాఫిక్ మల్ల మొదలయ్యింది.

నేను ఇంటికి పోయే తల్లె రాత్రి పదకొండు గొట్టింది. "ఇంత దాంక యాడున్నోంటివి. మీ గురించి సూసి గొప్పడే గింత దిన్న ఉన్న ఉందురా" అని నా పెండ్లాం అన్నది.

సంగతంత చెప్పిన.

"ఇగో మీరు కతల్ తెచ్చి నమ్మి ఉండుకు నేను ఉందు దాన్ని గాదు. ఐదానుండిన గీ ఉన్నయి ప్రపంచం తెలుస్తున్న కేపొద్దుగాల్ల నల్లి ఉన్నయి మీకే ఉనారె" అని నా పెండ్లాం అన్నది.

నరికాలం. నల్లి ఉన్న నచ్చింది గొర్తి. ☆



పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు

"పత్రముద్రా సౌఖ్యమును సర్వశుభము
ధర్మనీతి న్యాయ తత్త్వదమగు
వ్యాసము స్వాతంత్ర్య వార్తాళి......"

అనేది పత్రికా లక్షణాలుగా 1871 లో మహా మహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నం పంతులు గారు పేర్కొన్నారు. ఈయన 'ఆంధ్రభాషా సంజీవని', 'హాస్య వర్ధని' అనే పత్రికలు నడిపారు.

పత్రికలలోని అంశాలు ఎక్కువగా పద్యాలలోనే ఉండేవి. పత్రికలను నడిపి పేరుపొందిన సాహితీ దిగ్గజాలు చాలా మంది ఉన్నారు. ఇంచుమించుగా గత శతాబ్దం నాటి సాహితీమూర్తులలో దాదాపు అందరూ సాహిత్య పత్రికలు స్థాపించినవారో, సంపాదకులుగా పనిచేసినవారో అయి ఉంటారు. అసలు సాహిత్య పత్రికలు లేకపోతే మన సాహిత్యం అభివృద్ధి లేక కోమాలోనే ఉండేది. పత్రిక ప్రజాస్వామ్య పునాది. పత్రిక ఒక సాంస్కృతిక వైద్యశాల, విజ్ఞాన ప్రదీప. అందుకే సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు 'పత్రికొక్కటున్న పది వేల సైన్యంబు' అని చాటి చెప్పారు.

తెలుగు పత్రికను నడిపిన ఆధునిక వాగనుశాసనుడు గిడుగు రామ మూర్తి పంతులుగారి మాటలు ఇవి- " పత్రికాధిపతులూ, సంపాదకులూ చాలా కష్టపడి ధనము ఖర్చు పెట్టి జనులకు అనేక విధాల ఉపకారము చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు".

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు 'ఆంధ్రపత్రిక' ను స్థాపించి తెలుగు నాట ఒక చరిత్రకు తెర తీశారు. 'ఆంధ్రపత్రిక' ఉగాది సంచికలు భాషా సాహిత్యాలకు పెన్నిధులు ! 'అమృతాంజనం' కంపెనీ వల్ల వచ్చిన లాభాన్ని 'భారతి' అనే సాహిత్య పత్రిక కోసమే వెచ్చించారు. 'భారతి' పత్రిక తెలుగుకి చేసిన సేవ అంతా ఇంతా కాదు. అటువంటి పత్రిక నేటికీ లేదంటే అతిశయోక్తి కాదు. ఈ 'భారతి' 1924 నుంచి 1990 వరకు నడిచింది.



వర్తమాన సంవత్సరాల వరుసలోనే అద్దంకి వేంకటరాయ సింహాద్రి శర్మ గారు 'సుజన ప్రమోదిని' పత్రికను 1881 లో నడిపారు. ఆ తర్వాత 1903 లో 'కల్పలత' మాస పత్రికను 30 సంచికలు వెలువరించారు. ఇందులో తొలి ఖండకావ్య ప్రచురణ జరిగింది. సంస్కృతము, ఆధునిక భాషలు గల్గిన కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి గారు 1906 లో 'ఆర్యమత బోధిని' పత్రిక నిర్వహించి సనాతన సంస్కృతిని, సాహిత్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

పత్రికలు అనగానే గుర్తుకు రావలసినవారు కందుకూరి వీరేశలింగం పంతులు గారు. పత్రికా నిర్వహణ ఒక సామాజిక బాధ్యతగా ప్రకటించిన వైతాళికుడాయన. వివేకవర్ధని, హాస్యవర్ధని, సత్యవాది, సతీహిత బోధిని, చింతామణి, జనానా..... వంటి పత్రికల్ని నడపటం, సహాయం చేసి నడిపించటం ఒక కర్తవ్యంగా, ఒక దీక్షగా చేపట్టారు కందుకూరి. 'చింతామణి' పత్రిక మొట్ట మొదటిసారి నవలల పోటీ నిర్వహించడము విశేషం.

తెలుగు భాషకి గొప్ప వ్యాకరణం అనగానే 'బాల వ్యాకరణం' గుర్తుకు వస్తుంది. ఆ తర్వాత చిన్నయ సూరి గుర్తుకు వస్తారు. ఆ వెంటనే మనమంతా చదువుకున్న మిత్రలాభం, మిత్రభేదాలు గుర్తుకు వస్తాయి. అటువంటి గొప్ప పండితులు 'సుజన రంజని' అనే సాహిత్య పత్రికను కొన్ని సంవత్సరాలు నిర్వహించారు. పూండ్ల రామకృష్ణయ్య గారు వేంకటగిరి మహారాజా శ్రీ రాజగోపాల కృష్ణయాచేంద్ర బహద్దూర్ పోషకులుగా 1885 లో 'అముద్రిత గ్రంథ చింతామణి' పత్రికను నడిపారు. ఇందులో అప్పటికి రాతప్రతి కావ్యాలను పరిష్కరించి మొదటగా ప్రచురించేవారు. శిథిలమవుతున్న వాటిని అచ్చు వేయించి వెలుగులోకి తేవటం, వ్యక్తి గమిస్థలం పద్యాలలో కూడా వేయించటం ఈ పత్రిక విశిష్టత.

గిడుగు వారి 'తెలుగు' పత్రికకు వ్యతిరేకంగా గ్రాంథిక భాష కోసం జయంతి

రామయ్య పంతులు గారు 'ఆంధ్రసాహిత్య పరిషత్ పత్రిక' నిర్వహించారు. దీనికి పిఠాపురం రాజా వారు పోషకులు. ఈ పత్రిక భాషా సాహిత్యాలకు చేసిన సేవ అమోఘమైనది. ఆంగ్ల పదాలకు తెలుగు పదాలను రూపొందించిన తొలి పత్రికగా పేర్కొనవచ్చు. శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి గారు గుడివాడ కేంద్రంగా 'వజ్రాయుధం' పత్రిక నడిపారు. కళావతి, గౌతమి అనే పత్రికల్ని కొంత కాలం నిర్వహించారు. దీనికి ప్రతికేంద్రంగా శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రి 'ప్రబుద్ధాంధ్ర' పత్రిక నడిపి ఆంధ్రత్వాన్ని ఉత్తేజపరిచారు.

సురవరం ప్రతాపరెడ్డి గారు గోల్కొండ పత్రికను 1925 నుంచి 1966 వరకు నడిపారు. చరిత్ర, భాష పరిశోధనకు ప్రాముఖ్యమిస్తూ సురవరం వారు రాసిన సంపాదకీయాలు వైశిష్ట్యం కలిగించాయి. ఈయన కొంత కాలం 'ప్రజావాణి' వార పత్రికనూ నిర్వహించారు. చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు సంపాదకత్వంలో 'మనోరమ', 'దేశమాత' పత్రికలు వెలువడ్డాయి.

దేవులపల్లి రామానుజరావు గారు 'శోభ'ను, పి.వి. రాజమన్నారు గారు 'కళ'ను, పిలకలంక మాధవశర్మ గారు 'దీప'ను, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి 'ఆంధ్రి'ని, ముట్నూరి కృష్ణారావు గారు 'కృష్ణా పత్రిక'ను, శ్రీనివాస చక్రవర్తి గారు 'రాజ్యలక్ష్మి'ని, ఆంధ్ర కేసరి రావు గారు 'ఆంధ్ర భూమి'ని, తల్లావఝ్ఝల వారు 'సాహితి'ని, వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రి 'త్రిలింగ'ను, శాలి ధర్మారావు 'కాగడా'ను, వేటూరి ప్రభాకర శాస్త్రి గారు 'ఆనంద వాణి' ని, తిరుమల రామచంద్ర గారు 'పరిశోధన'ను, వేదం వేంకట రాయ శాస్త్రి గారు 'ఆది విదేయము'ని నిర్వహించారు. ఇంతటి ఉద్దండులు పత్రికా నిర్వాహకులు కావడం ఎంతగా పాటుపడ్డారో !

శ్రీశ్రీకి ప్రియమిత్రులైన కొంపెల్ల జనార్దన రావు గారు 'ఉదయిని' అనే సాహిత్య పత్రికను అద్భుతంగా నడిపి చివరకు అప్పులపాలు అయ్యారు. ముద్దుకృష్ణ నడిపిన 'జ్వాల' పత్రిక, దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి 'ప్రగతి', విద్వత్ పత్రిక 'సుజాత', అభ్యుదయ వార పత్రిక 'అభ్యుదయం', నవ్య సాహిత్య పరిషత్ వారి 'ప్రతిభ', పందిరి మల్లికార్జున రావు గారి 'కిన్నెర', సోమ సుందర్ గారి 'కళా కేళి' వంటి పత్రికలెన్నో వెలువడటం వల్ల తెలుగు భాషా సాహిత్య సాంస్కృతిక విలువలు చాలా వరకు పరిరక్షించబడ్డాయి.

కొస మెరుపు

పత్రం నుంచి పత్రిక వచ్చింది. పత్రం అంటే ఆకు. ఇవాళ కాగితంపై రాస్తున్నాంగానీ 'పత్రిక' అంటున్నాం. 'పెండ్లి పత్రిక' లు తెలుసు. 'ఆహ్వాన పత్రికలు' తెలుసు. కానీ కుడ్య పత్రికలుండేవని తెలుసా ? గోడ పత్రికలన్న మాట ! 1932 ప్రాంతంలో నెల్లూరులో కుడ్య పత్రిక ఉండేది. తిప్పరాజు వారు గోడను స్వాధీన పరచుకొని' చక్కగా సిమెంట్ పూస్తే తామువుండారు పద్మనాభయ్య లాంతరుతో వార్తలు రాసేవారు. రోజూ వందల మంది చదివేవారు ! ఈ పత్రిక రాయడానికి రోజుకి సుమారు 15 దాకా పేజీలు రాసేవారు. ఇవి రాయడానికి 3 గంటలు పట్టేది. రాజమండ్రి గౌతమీ గ్రంథాలయం ముఖద్వారం వద్ద గల గోడ మీద నేటికీ ముఖ్యమైన వార్తలు రాస్తూ వుంటారు.

రమణ నయనం

సాహితీ విన్యాసాలలో అంతర్భాగంగా **రమణ 'నయనం'** అందిస్తున్నాం. మాతృత్వం దగ్గర్నుంచి మన దేశ చరిత్ర దాకా విస్తృత ప్రపంచం వివిధ సందర్భాలలో పద్యాలలో సాహితీవేత్త కంటికి ఎలా కనిపిస్తుందో విశ్లేషిస్తూ రిటైర్డ్ ఐపిఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణ సమర్పించిన సిద్ధాంత వ్యాసం ఆధారంగా **రమణ 'నయనం'** ఈ నెల నుంచి అందిస్తున్నాం.

-సం

రమణ 'నయనం'

నేటి విద్యా వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా వుందో పద్యాలలో హాస్యంగా, సందేశాత్మకంగా, వ్యంగ్యంగా చెప్పిన ఒకేఒక కవులున్నారు. అటువంటి నేటి, మేటి పద్యాలను వెలుగులోకి తెచ్చింది డాక్టర్ కె.వి. రమణారావు గారి సాహితీ నయనం !

'పలకా సంచిగట్టి తల్లి దండ్రుల విడి
పొద్దు పొద్దు బడికి పోవుచుండ్రి
మాస్టారేమైనా మాస్టారా గ్రేటా !
విద్యార్థులాడుకొను విధమ్మేమి ?'

అని హాస్యమే పద్యమయి తెలుస్తూనే వుంది. ఇవాళ విద్యాలయాలు ఎలా కలుషితం అవుతున్నాయో మనస్సుకి తెలిపే ఈ పద్యాన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేసిన (అనుభవంతో) ఆచార్య బేతవోలు రామబ్రహ్మం రాశారు. మంచి ఉపాధ్యాయుడుగా (అంటే కాదని భావం) పేరు పొందాలంటే విద్యార్థి ఏ ప్రశ్న అడిగినా చెప్పే "చదువు, నీకే తెలుస్తుంది" లేదా "ఇప్పుడు సమయమైపోయింది, రేపు చూద్దాం" లేదా "ముందు ముందు నీకే తెలుస్తుంది" అనాలట ! ఠాగూరు గురువులకి చెప్పలేని అంశమేదో ఇది. కళాశాలల్లో విద్యార్థుల స్థితిని డా॥ బండ్లమూడి సత్యనారాయణ ఇలా చిత్రీకరించారు :



కొత్త సినిమా, ఎలెందులు గొంతులుండి
టి.వి.లో వచ్చునా క్రికెట్టు వారం
కొంటెతనం, తరగతుల కొంతమంది
పాఠపోటీల వేసుంది వాదులత
నిత్య సమ్మెలమ్మల్ల స్నేహితుడు
నిలువనీయని సాధించేరు మావి?

ఒక్క వీరాన నమ్ము మది
మొక్క విరమ్మున 'కాలువాలు' ; నే
రొక్క వీరాన 'ఇంటి'.....
ఏ భారతీయైన పద్యం వ్రాసేస్తుంది !!

- డా॥ వ్యా.నా. శాస్త్రి



చలి బాగా ఎక్కువగా వుంది. బయట ఇంకా చీకటిగానే వుంది. దుప్పటి నిండా కప్పుకొని పెట్టగా, హాయిగా కాసేపు నిద్ర పోవాలని వుంది చిట్టికి. కానీ అమ్మ మాత్రం "చిట్టీ, చిట్టీ నిద్రలేవరా! స్కూలుకి టైం అవుతోంది...." అని అరుస్తోంది.

"ఇంకొక్క కాసేపు పడుకుంటా. నిద్రవస్తోంది" అన్నాడు చిట్టి.

అయినా... చలి కాలంలో కూడా తెల్లారకుండా ఏడు గంటలకే స్కూల్ పెడతారెందుకో అర్థంగావడంలేదు.

ఎండాకాలంలో వొంటి పూట బడి పెట్టినట్టే, చలికాలం ఉదయం పది గంటలకు బడి పెడితే బాగుండేది. ఈ పెద్దవాళ్ళు ఎప్పుడూ ఇంతే... పిల్లల బాధలు అర్థం చేసుకోరు.'

పోయిన ఏడే ముఖ్యమంత్రి గారు తెల్లారగానే ఏడుగంటలకే ఆఫీసు పెడితే... నానా అల్లరి చేశారు. ఇప్పుడీ స్కూళ్ళ వాళ్ళు తెల్లారకుండా బడి పెట్టడమే గాకుండా, పరీక్షలపేరు అన్యం అంటూ... క్లాసు బయట నిలబెడుతూ వున్నారు. ఇంత కంటే పాపం ఇంకేది వుందా?

కొత్త స్నేహితుడు

ఈ విషయంలో చిట్టి బాగా కోపంగా వున్నాడు. దీనికి తోడు ఈ మధ్య చిట్టి క్లాసుకి కొత్తగా, వచ్చిన టీచర్ పేజీలకి పేజీలు హోంవర్కు ఇస్తున్నారు. అంత హోంవర్కు ఒక్క పూటలో ఎలా అవుతుంది? పైగా హోంవర్కు చేయలేదని ఇష్టం వచ్చినట్టు కొడుతున్నారు ..... ఇలా చిట్టి ఆలోచిస్తూవుండగా, "చిట్టీ! చిట్టీ.." అంటూ అమ్మ మళ్ళీ మళ్ళీ అరుస్తోంది.

'ఛీ ఛీ! ఈ ఇంట్లో కంటి నిండా నిద్రపోయే యోగం కూడా లేదు....' అని తనలో తనే గొణుక్కుంటూ... గబగబా బాత్‌రూమ్‌లోకి దూరాడు. బక్కెట్లో వున్న వేడి నీళ్ళు చలికేసి చల్లని నీళ్ళు... తలమీద నుంచి పోసుకున్నాడు! చలికి గజగజ వణికి పోతూ, బ్రష్ చేసుకొని... స్నానం చేసేసి... గబగబా స్కూల్ డ్రెస్సు వేసుకొని... అంత స్పీడుగానే టిఫిన్ తిని... పాలుతాగేసి... భుజాన స్కూల్ బ్యాగు తగిలించుకున్నాడు. అమ్మ గబగబా వచ్చింది... 'గుడ్ బాయ్...' అని మెచ్చుకుంటూ... తడిగా వున్న తలని తువ్వాలుతో తుడిచి తల దువ్వింది!

"రోడ్డు మీద జాగ్రత్త .... ట్రాఫిక్ బాగా పెరిగిపోతోంది! సాయంత్రం నువ్వు వచ్చేసరికి నీకు ఇష్టమైన స్వీట్స్ చేస్తాను.. సరేనా...." అంటూ చిట్టిని బడికి పంపించింది చిట్టి వాళ్ళ అమ్మ.

చిట్టి స్కూల్‌కి వెళ్ళకుండా, దారిలో వున్న పార్క్ బయట కూర్చున్నాడు.

'ఇవాళ స్కూలుకి వెళ్లను. వెళ్తే... కొత్తగా వచ్చిన టీచర్ చాలా గట్టిగా కొడుతున్నారు...! నా బాధను... ఇంట్లో అమ్మ నాన్నా అర్థం చేసుకోవడం లేదు' అంటూ ఏదో ఏదో ఆలోచిస్తూ... రోడ్డు మీద పోయే వాళ్ళందరినీ చూస్తూ వున్నాడు.



అంతలో - చిత్తు కాగితాలు ఏరుకుంటూ ఓ పిల్లాడు.. చిట్టి వయసువాడే... చిట్టి దగ్గరకు వచ్చాడు.

"బస్సు కోసం ఇక్కడ కూర్చుంటే ఎలా? బస్సు ఇక్కడ ఆగదు! ... అదో ... అక్కడ ఆగుతుంది" అన్నాడు.

"నేను స్కూల్‌కి వెళ్ళను! మానేస్తున్నా" అన్నాడు చిట్టి. తన కష్టాలన్నీ చిత్తుకాగితాలు ఏరుకొనే రాంబాబుకి చెప్పాడు.

"ఇంతకీ నువ్వు స్కూల్ ఎందుకు మానేశావ్?" అని రాంబాబుని చిట్టి అడిగాడు.

"నాకు అమ్మలేదు. లారీ కింద పడి చచ్చిపోయింది. మా నాన్న నన్ను బయటకు తరిమేశాడు. నన్ను చదివించే వాళ్ళు లేరు! నీకు అమ్మ వుందిగా! హాయిగా చదువుకో. లేకపోతే... నాలాగే... చిత్తు కాగితాలు ఏరుకోవాలి! పద... నేను నీ స్కూలు వరకూ తోడువస్తా" అంటూ రాంబాబు చిట్టితో కలిసి స్కూల్ వరకూ వచ్చి.. స్కూల్లో వదిలేశాడు. స్కూల్‌లోకి వెళ్తున్న చిట్టికి... రాంబాబు టాటా చెప్పాడు! చిట్టి కూడా... రాంబాబుకి టాటా చెప్పాడు!

"ఎవర్రా వాడు" అని అడిగాడు చిట్టిని మరో పిల్లాడు.

"కొత్త స్నేహితుడు" అని చెప్పాడు చిట్టి.

- గీతా సుబ్బారావు

చెదలు

నీకు.......
పేజీలు తిప్పడానికీ
చదవడానికీ
ఓపికా -తీరికా - సమయం లేదు!......
అలమారల్లోని
'ఆ' - పుటలు
నిరంతరం - తిప్పి - తిని
'మా' కడుపులు
'నింపు' కుంటున్నాము!..............
ఆకలిని
తీర్చుకుంటున్నాము!!

- యమ్. చిట్టిబాబు

మూడు ఉత్తరాలు

- తటవర్తి రామచంద్రరావు

ఆ ఉత్తరాన్ని చదివేసరికి విశాలాక్షికి గుండె గొంతుకలోకి వచ్చినట్లనిపించింది.

'..... మీకే ఈ సంగతులు మొదట చెప్పాలని పించింది' అని రాశాడు శ్రీరామ్. ఆమె పెదవులపై చిరునవ్వు ఉదయించింది. మనస్సు గర్వంతో నిండింది. కాని, తానలా గర్వపడ్డానికి అర్హురాలేనా? నిజం చెప్పాలంటే తనకా హక్కు లేదు.

ఇది చెప్పడానికే ఆమె మనస్ఫూర్తిగా అంగీకరించే ధైర్యమైనా తనకి కలిగించడం లేదు. అయినా, ఇది తన మనస్సుకున్న అనుబంధం. ఈ విషయం తన మనస్సులోనే భద్రంగా దాచుకోవాలి. గుండె పట్టని ఆనందంతో తన పెద్దలనే పోల్చుతు తెరచి దాచిన ఆ ఉత్తరాన్ని తీసి మళ్ళీ మళ్ళీ చదువుకుంది.

అబ్బ, శ్రీరామ్‌ని చూసి ఎన్నేళ్ళయిందో! ఒకటా రెండా.... పదిహేనేళ్ళు! ఇప్పుడెంత పెద్దవాడయ్యాడో!.... కాలం ఎంత వేగంగా గడిచిపోయింది..... విశాలాక్షి మనస్సు గతంలోకి పరుగు తీసింది.....

*****

మరో స్కూల్లో తను రెండేళ్ళపాటు టీచరుగా పని చేసింది. మేనేజ్‌మెంట్, వాతావరణం, జీతం అన్నీ బాగున్నాయని తెల్సి దాని స్కూలుకి వచ్చి చేరింది. తనకు ఇంగ్లీషు, సైన్సు, మాథ్స్‌లో మంచి పట్టు వుందని తనని ఐదవ క్లాసు టీచరుగా వేశారు.

అదేమి చిత్రమైనా కాని క్లాసులో అడుగు పెట్టి అందర్నీ పలకరించిన క్షణానే శ్రీరామ్ మీద మంచి అభిప్రాయం కలిగేసింది తనకి.

'పిల్లలందర్నీ సమానంగా చూడాలి. ఎవరి విషయంలోనూ ఎక్కువ తక్కువలు ప్రదర్శించ కూడదు....' అని టీచరు ట్రైనింగులో తమకి చెప్పారు. కాని, టీచర్లు మనుషులే! వాళ్ళకీ వ్యక్తిగతమైన అభిరుచులు, ఇష్టాయిష్టాలు ఉంటాయి. అయితే, మనస్సులో ఎలా వున్నా దానిని బయట పెట్టకూడదన్న ఇంగిత జ్ఞానం కొద్దో గొప్పో అందర్నీ ఉంటుంది. అందుకే, శ్రీరామ్ మీద ఎంత ఇష్టం కలిగినా దాన్ని తను పైకి చూపించలేదు!

ప్రతి టీచరుకీ ఎంత కాదనుకున్నా ఒకరిద్దరు పిల్లలు 'పెట్స్'గా మారిపోతారు. చక్కగా ఉంటారనో, తెలివైన వాళ్ళనో, మార్కులు బాగా తెచ్చుకుంటారనో.... ఏదో కారణంతో వాళ్ళపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడం జరుగుతుంది.

తాను మాత్రం అందరి విషయంలోనూ సమానంగా ఉండగలుగుతాననుకుంది..... శ్రీరామ్‌ని చూసేవరకు. క్లాసులో తనకంటూ ఎవరూ 'పెట్స్' స్ఫురించకుండా లేకపోయినా అతని మీద అకారణంగా ఒక ఆరాధన భావం ఏర్పడిపోయింది. దానికితోడు సరిగ్గా ఉన్నట్లు, గుండ్రటి కళ్ళు, చక్కటి చిరుకి ఏదో అందమైన రూపు.... వీటితో పాటు మంచితెలివిగా ఉన్నట్లు అనిపించేవాడు. ఓ వారం పోయేసరికి క్లాసులో అందరికన్నా తెలివైనవాడు అతనేనని తనకర్థమైంది... దాంతో క్లాసు టీచరుగా తీసుకోవాల్సిన శ్రద్ధని కూడా తను తీసుకోవడం మానేసింది.

అదేమిటో, చాలామంది టీచర్ల స్వభావం అలాగే ఉంటుంది. అందర్నీ బాగా తెలివైన విద్యార్థులకే చదువు చెప్పాలని వుంటుంది. తెలివితక్కువగా ఉన్న వాళ్ళ పట్ల విసుగు. 'పేరెంట్స్' చూసుకుంటే తక్కువ మార్కులు వచ్చిన వాళ్ళని ఇంట్లో చాలా చూసుకునే టీచర్లు ఏదో పిల్లల విషయంలో నిజంగా తామెక్కువ శ్రద్ధ తీసుకోవాలన్న ధర్మాన్ని గుర్తించరు. అందర్నీ ఒకే గాటి కావాలి. మొదట్లో తనూ అలాగే ఉండేది.... ఇప్పుడదెన్ని తలుచుకుంటే చాలా సిగ్గుగా ఉంటుంది.

తెలివైన పిల్లలమీద తాను ఎక్కువ శ్రద్ధ చూపించడం వల్ల నైతేనేమి, అతని మీద ఆసక్తి చూపించక పోవడం వల్ల నైతేనేమి శ్రీరామ్ క్లాసులో



ఇంకా వెనక పడిపోయాడు. దానికి తోడు అతన్ని తన మనస్సులో ఏర్పడిన విశ్వాసం వల్ల అతని నోట్సుల మీద, టెస్టు పేపర్ల మీద ఎర్ర సిరాతో ఫోకంగా 'జీరో', 'పూర్' అని తను రిమార్కులు రాసేది. అది చూసుకుని అతను బుద్ధి తెచ్చుకోవాలని తానెంతో మూర్ఖంగా ఆలోచించేది.... తనకి అనుభవ రాహిత్యమేనన్న స్పృహ తనలో అప్పుడు లేకపోయింది!

అతని కళ్ళల్లో దీనత్వం కొట్టి వచ్చినట్టుండేది. తనని టీచరు ఇష్ట పడటం లేదని తెల్సినట్టే ఉండేవాడు. కానీ, ఎందుకలా ఉంటుందో మాత్రం అతనికర్థమయ్యేది కాదు. వాస్తవంగా తనకే తెలియదు.... అతను ఒంటరి వాడు. అతనంటే ఇష్టపడే వాళ్ళెవరూ క్లాసులో లేరు. దురదృష్టవశాత్తూ వాళ్ళంతా ఎందుకలా విడిపోతున్నట్టు వేస్తున్నారో అదీ తెలుసుకోవాలని తనకనిపించలేదు.

స్కూలు తెరచి అప్పుడే నాల్గు నెలలయింది. శ్రీరామ్ ఎంత వెనక పడి పోయాడంటే.... ఆ యేడు పాసవటం అసంభవం. తాను మంచి ఓ అభిప్రాయానికి వచ్చేసి మరింత అలక్ష్యం చూపించసాగింది !

తన అభిప్రాయాన్ని సమర్ధించుకోవటానికా అన్నట్లు ఓసారి అతని పాత రిపోర్టు కార్డుల ఫైలు తెరచి చూసింది. చిత్రంగా అతను ఏ సంవత్సరమూ ఫెయిల్ కాలేదు !

మొదటి తరగతి రిపోర్టు కార్డు చివర్న 'శ్రీరామ్ తెలివైనవాడు. క్లాసులో ఖుషీగా ఉంటాడు. కానీ అతని ఇంటి పరిస్థితి అనుకూలంగా లేదు' అని క్లాసు టీచరు రాసింది.

రెండవ తరగతి రిపోర్టు కార్డు చివర్న 'శ్రీరామ్ ఇంకా బాగా చేయగలడు. కానీ, అతని తల్లి ప్రాణాంతకమైన జబ్బుతో బాధపడుతోంది. అతనికి ఇంట్లో సాయపడేవాళ్ళెవరూ లేరు' అని టీచరు రాసింది.

మూడవ తరగతి రిపోర్టు కార్డు చివర్న 'శ్రీరామ్ మృదు స్వభావి. చెప్పినట్టు చేస్తాడు. కానీ, ఎప్పుడూ సీరియస్‌గా ఉంటాడు. పాఠం మాత్రం తెచ్చుకుంటాడు. అమ్మైన పెద్ద అభివృద్ధి కనిపించటం లేదు. అతని దురదృష్టం కొద్దీ పరీక్షలకి ముందు తల్లి చనిపోయింది' అని టీచరు రాసింది.

నాల్గవ తరగతి రిపోర్టు కార్డు చివర్న 'శ్రీరామ్ చదువులో ఇంకా వెనకబడిపోయాడు. కానీ, ధ్యాసమాత్రం ఏ లోపమూ లేదు. తండ్రి అతని చదువు గురించి శ్రద్ధ తీసుకోవటం లేదు' అని టీచరు రాసింది.

పీటిని బట్టి నాల్గేళ్ళ నుంచి అతని మీద వాటితో టీచర్లు అన్ని పాసు చేయాలని తనకనిపించింది.... తానా పొరపాటు చేయకూడదు. ఏకష్టో అక్కడ గట్టి పునాది పడాలి. ఐదులోనే అన్నీ ఇంకిపోతే మంచిది. తానేకోక ఓ నిశ్చయానికి వచ్చేసింది!

ఇంతలో టీచర్స్ డే వచ్చింది. ఆ రోజున పిల్లలంతా స్కూలుని చక్కగా అలంకరించారు. ఎవరి టీచర్లకి వాళ్ళు అత్యల్పమైన కానుకలు తెచ్చిఇచ్చారు. తన టేబిలు మీద గుట్టగా ఉన్న గిఫ్ట్ పేకెట్టు చూసేసరికి నిశాలాక్షికి మనస్సు ఉప్పొంగింది.... వాటి ఖరీదుకి కాదు.... పిల్లల అభిమానానికి!

వాటన్నింటినీ విప్పి తెరచి పేర్లు చదువుతూంటే వాళ్ళ ఆప్యాయతకి పొంగుతుంటే వాళ్ళ ముఖాలు వెలిగి పోయాయి. అంతా ఆనందంగా చప్పట్లు కొట్టసాగారు.

టేబిలు సగం ఖాళీ అవగానే మెల్లిగా శ్రీరామ్ తెచ్చిన గిఫ్ట్ ఆ గుట్ట మధ్యలో కనిపించింది. అతని మీద అంత పరిహాసం ఎంత ఉదాసీన భావం ఉన్నా దాన్ని తెరచి చూడాలన్న కుతూహలాన్ని తానాపుకోలేక పోయింది. పైన చుట్టిన పాత పేపర్ని నెమ్మదిగా తెరుస్తూ తాను శ్రీరామ్ వైపు చూసింది. ఆ కుర్రాడి కళ్ళలో ఎన్నడూ చూడని వెలుగు !

'డియర్ టీచర్.... గొరవంతో శ్రీరామ్ !' అన్న కాగితం మడతని విప్పి చదువుకునే సరికి తన మనస్సులో ఏదో ఏదురైన స్పందన!

ఆ పొట్లంలో తాను విప్పుతుండగా పిల్లలంతా నిశ్శబ్దమైపోయి సరికి తనకేమిటోలాగా అనిపించింది. ఆ లేపటంలోంచి అక్కడక్కడా పూసలు పూడిపోయిన బ్రేస్‌లెట్ ఒకటి, సగం వాడిన సెంటుబుడ్డీ ఆ బాటిల్ ఒకటి టేబిలు మీద పడ్డాయి.

పిల్లల గుసగుసలు తన చెవుల దాకా వినపడ్తున్నాయి. ఆ క్షణంలో ఒకరు వాడేసిన వస్తువుల్ని శ్రీరామ్ తెచ్చినందుకు తనకెలాంటి కోపమూ రాలేదు.... తన నిర్లక్ష్యానికీ బదులుగా ఒక ప్రేమ కిరణం తొంగి చూస్తున్నట్టనిపించింది. తనకు శ్రీరామ్ కళ్ళలోకి చూసే ధైర్యం లేకపోయింది.... తానిన్నాళ్ళుగా ఎంత అన్యాయంగా ప్రవర్తించానో, తన చదువు విషయంలో ఏ శ్రద్ధా చూపించలేకపోయిందో.... తనకిప్పుడిచ్చిన గౌరవంలో ఏ మాత్రం తక్కువ చేయని ఆ చిన్నారి హృదయం ఆ క్షణంలోనే తన మనస్సుని జయించుకుంది !

తనలో పొంగుతున్న ఉద్వేగాన్ని అణచుకుంటూ "శ్రీరామ్ ! దీన్ని నా చేతికి పెడతావా ?" అని మనస్ఫూర్తిగానే తానడిగింది.

అతను క్షణం పాటు ఆశ్చర్యపోయాడు. అంతలోనే ఆనందంగా తన దగ్గరికి వచ్చి తన చేతికి బ్రేస్‌లెట్ పెట్టేశాడు.

"ఎంతో బాగుంది !" అంది. తను సెంటుబుడ్డి అందర్నీ చూపిస్తే ఎవరూ చప్పట్లు కొట్టలేదు. తాను కొంచెంతో అనుకోవాల్సిందే లేదు. వాళ్ళ దృష్టిలో శ్రీరామ్‌కి విలువలేదు. ఎప్పుడూ లేనిది తానిలా శ్రీరామ్‌ని పొగడటం వాళ్ళకెవరికీ ఇష్టం లేదని తెలుస్తున్నట్టే ఉంది. అయినా, తను ఆవేవీ పట్టించుకోలేదు. అతను మరింత ఆనందపడాల

నే ఆ బాటిలోని అత్తరు కొద్దిగా తన చేతిమీద ట్రే చేసుకుని "మంచి సువాసన" అంది.

ఆ తర్వాత మిగిలిన గిఫ్టులన్నీ తెరచి అందర్నీ ఒకే విధంగా అభినందించింది.

క్లాసు అయిపోయాక.... అంతా వెళ్ళిపోయాక నెమ్మదిగా శ్రీరామ్ తన దగ్గరికి వచ్చాడు. "అచ్చు మా అమ్మ దగ్గర్నుంచి అలాంటి సువాసనే వచ్చేది టీచర్ !" అన్నాడు.

తన గుండె ఝల్లుమంది. ఒళ్ళు రుల్లుమంది.

"మీరు బ్రేస్‌లెట్ పెట్టుకుంటే చాలా బావుంది టీచర్! మీరిచ్చినప్పుడు. నాకు సంతోషంగా ఉంది" అని తన సిగ్గుని దాచుకుంటూ ఆ గదిలోంచి వెంటనే వెళ్ళిపోయాడు శ్రీరామ్.

"నువ్వు నిన్నటిదాకా ఏమైపోయావో అనుకున్నావో? ఇంత కాలంగా గుర్తుంచలేదమ్మా !" అని ఆ చిన్నారి ఆర్తితో అన్నట్లనిపించింది.

తన ఉద్వేగాన్ని అదుపుకోలేక పోయింది. టేబుల్ మీద గది తలుపుల దగ్గరగా వేసి వచ్చి బల్లమీద తలవాల్చి భోరున ఏడ్చేసింది.

తల్లి లేని పిల్లవాడు. తండ్రి పట్టించుకోని చదువు పడుతున్న. క్లాసు టీచర్ల ఆదరణతో సరిపోతున్న ఈ చిన్నవాణ్ణి తానింత కాలంగా ఎంత నిర్దయగా అవమానపర్చింది !.... ఎంత కటువుగా పోవా !.... ఆమ్మో ! ఎంత పొరపాటైపోయింది !....

తన తప్పుని వెంటనే సవరించుకోవాలని ఆ క్షణాన్నే దృఢ మనస్కురాలైంది.

అంతే ! ఆ తర్వాత శ్రీరామ్ విషయంలో తన తీరే మారిపోయింది. క్లాసు అయిపోయాక అతన్ని దగ్గర కూర్చోపెట్టుకుని తనకి ఏ ఏ సబ్జెక్టు సరిగా అర్థం కావటం లేదో అడిగి తెలుసుకుంది. ప్రతి రోజూ తను అతనితో ఎక్కువ టైము కూర్చోవటం తోటి విద్యార్థులకే, టీచర్లకే కూడా ఆశ్చర్యంగా ఉండేది. తానేవీ వంకర చూపుల్ని పట్టించుకోలేదు. తనొక నిర్ణయానికి వచ్చేసింది. ఆ కార్యదూరంలో పెట్టింది. దాని పరిణామం అద్భుత ఫలితాల నిచ్చింది. తర్వాత వీకలులలో పెట్టిన టెస్టుల్లో శ్రీరామ్ అన్ని సబ్జెక్టులోను క్లాసు ఫస్ట్, సెకండ్ వచ్చే సరికి అంతా తెల్ల మొహాలు వేశారు.

అతనికి సక్రమ బట్టలు లేవని తానేరోజున బజారుకి వెడదామంది. "ఇక నుంచి బట్టలు బాగా ఉతుక్కుని వేసుకు వస్తాను టీచర్ !" అని తన సాయాన్ని మృదువుగా తిరస్కరించాడేకాని.... తనని కొంచెమన్నలేదు.

ఎంత అభిమానవంతుడు ! తనాడని చేస్తే పౌసటుతో వెక్కిరించే వాళ్ళుంటారని చెప్పకనే చెప్పాడు. కొంచెం శ్రద్ధ చూపించే సరికి కొన్ని రోజుల్లో ఎంతగా ఎదిగిపోయాడు ! అతని అంతరాన్ని గౌరవిస్తూ అతనికి చదువు చెప్పటంలోనే తానెక్కువ శ్రద్ధ చూపించసాగింది !

ఉద్యమం

బొంగరమంటే తెలియని నా బుజ్జిగాడికి
బొంగరాలాట నేర్పాలని
గోళీలంటే తెలియని నా చిన్నోడికి
గోళీలాట చెప్పాలనే ఉంటుంది
తాటికాయలను చక్రాలబండిని చేసి
నా పిల్లల్ని ఊరంతా తిప్పాలని
గాలిపటాల్ని చేసి పక్షిలా
మైదానంలో ఎగురవేయాలని ఉంటుంది
జామతోటలో పక్షిలా దొంగిలించాలో
ఏటి ఒడ్డున ఇసుక గూళ్ళు కట్టడమెలాగో
శిక్షణ ఇవ్వాలనే ఉంటుంది
చెలమలు తీసి మంచి నీటిని తాగడం
చెరువుల్లో చేపల్లా ఈదడం
నేర్పాలనే ఉంటుంది
వర్షంలో వాళ్ళను తడిపేయాలని
ఏక మొత్తంగా బాల్యం రుచులన్నీ
తినిపించాలనే ఉంటుంది!
కాని......
కాన్వెంటు క్రేజుకి
పుస్తకాల బస్తాలను మోసుకుంటూ
చదువుల సంకెళ్ళతో
ఒళ్ళంతా బందీల్ని చేసిన
ఈ పోటీ ప్రపంచంలో
వారి బాల్యాన్ని
అయిష్టంగానే ఆవిరి చేయడం
అనివార్యపు చర్య అయిపోయింది!
విద్యల తల్లికి
పిల్లల బాల్యాన్ని నైవేద్యం చేస్తే
వారి భవిష్యత్తు బంగారమౌతుందనే
అసలు పల్లెకి ఎండమావియై ఊరిస్తుంటే
అయిష్టంగానే
అందరితో పరిగెత్తడం అలవాటైపోతుంది.
ఉరివేస్తున్న బాల్యానికి
తల్లిదండ్రులే తలారులౌతున్నందుకు
అణగిపోతున్న బాల్యానికి
ప్రత్యక్ష సాక్షులు అమ్మా నాన్నలౌతున్నందుకు
ఎవరికి వాళ్ళం
ఆత్మావలోకనం చేసుకోవలసిందే!
శాపంగా మారిన పోటీతత్వం
సమిధల్ని చేస్తున్న అత్యాధునికతల నుండి
పిల్లల్ని విముక్తుల్ని చేసి
బాల్యాన్ని పునరుద్ధరించే
ఉద్యమం చేపట్టాల్సిందే !

- వి. లక్ష్మణ్ రావ్

ఆ సంవత్సరం పరీక్షలయిపోయాక శ్రీరామ్ గురించి ఇంక భయం పడవల్సిన అవసరం లేదని విశాలాక్షికి తెలిసి వచ్చింది.

చక్కని మార్కులతో రిపోర్టు కార్డు తీసుకొని అతడు వెళ్ళిపోతుంటే అతని భుజాన్ని ఆప్యాయంగా తట్టి అభినందించింది.

ఆ తర్వాత అతని తండ్రి మరో ఉద్యోగం మీద ఇంకో ఊరికి వెళ్ళిపోయారు. శ్రీరామ్ తండ్రితో వెళ్ళక తప్పలేదు. కాని, తను మధ్యనున్న అనుబంధం ఎంత పటిష్టమైపోయిందో..... అతను తరచూ గుర్తుకు వచ్చేవాడు. మళ్ళీ జీవితంలో అతన్ని ఏదో నాడు చూడగలుగుతానని ఓ చిన్న ఆశ మనస్సులో అలాగే మెదులుతూ ఉండేది.

*****

ఏళ్ళు తర్వాత ఊహించని విచిత్రం జరిగింది. శ్రీరామ్ తనకో ఉత్తరం రాశాడు. తన ఆశ్చర్యానందాలకి అంతు లేకపోయింది.

'డియర్ టీచర్ !..... మీకే మొదట చెప్పాలనిపించి ఈ ఉత్తరం రాస్తున్నా. మీరు పెట్టిన భిక్షే !.... నేనిప్పుడు కాలేజిలోకి అడుగు పెడుతున్నా. స్కాలర్ షిప్పు కూడా వచ్చింది.... ఎప్పటికీ మర్చిపోలేని మీ ప్రియ శిష్యుడు శ్రీరామ్ !'

పొంగివచ్చిన కన్నీళ్ళని రుమాలుతో ఒత్తుకుంటూ ఆ ఉత్తరాన్ని అలాగే తన పర్సనల్ ఫైల్లో పెట్టుకుంది విశాలాక్షి!

ఆ మర్నాడే ఒక పెన్‌సెట్టు, అభినందనల కార్డుని కొరియర్‌లో అతడికి పంపించింది తను !

*****

తర్వాత ఐదేళ్ళు ఇట్టే గడిచిపోయాయి.

శ్రీరామ్ నుంచి హఠాత్తుగా రెండవ ఉత్తరం వచ్చి తనను సంభ్రమాశ్చర్యాలకి గురి చేసింది.

'డియర్ టీచర్ ! మళ్ళీ మీకే మొదట చెప్పాలని ఈ ఉత్తరం రాస్తున్నా. ఎల్లప్పుడూ నా వెంట ఉండే మీ ఆశీర్వచనాల బలంతో నేను యూనివర్సిటీ చదువు పూర్తి చేశాను. నాకు గోల్డ్ మెడల్ వచ్చిందని మీకు కాక ఇంకెవరికి చెప్పగలను ? దాన్ని మీకే డెడికేట్ చేస్తున్నా !.... ఇప్పటికీ మిమ్మల్ని మర్చిపోని మీ ప్రియ శిష్యుడు శ్రీరామ్ !'

తన ఆనంద బాష్పాలని తన చీరకొంగుతో ఒత్తుకుంటూ ఆ ఉత్తరాన్ని తన పెర్సనల్ ఫైల్లో మొదటి ఉత్తరం పక్కనే పెట్టుకుంది ఇప్పటి వైస్ ప్రిన్సిపాల్ విశాలాక్షి !

తన ప్రియ శిష్యుడు ఇప్పుడు బాగా ఎదిగి ఉంటాడు. ప్రతిభా శాలిగా గుర్తింపు పొందాడేమో ? ఇప్పుడెలా ఉంటాడో ! ఎంత ఎదిగిపోయాడో మరి అని తలపునే అపురూపమైన 'సంభ్రమాశ్చర్యాల కార్డు' తప్ప మరేమీ పంపలేక పోయింది.

*****

ఇన్నాళ్ళ తర్వాత శ్రీరామ్ నుంచి మూడవ ఉత్తరం !

'డియర్ టీచర్.... మీకే ఈ సంగతులు మొదట చెప్పాలనిపించింది. ఇప్పుడు చెప్తేను... అసలైన ఒక్కరొక్కటే కాదు.... ఒక్క సారిగా రెండు !

మొదటిది.... మీ శిష్యుడు ఇప్పుడు హౌస్ సర్జన్ పూర్తి చేసి మంచి హాస్పిటల్లో పని చేస్తున్న ఎమ్.డి. ! ఒక్క అదే నెల పాటు ఒక డెడికేటెడ్ డాక్టర్ ఒక మొద్దుని ఎమ్.డి. స్థాయికి చేరేలా ముందుగానిగారంటే ఈ ప్రపంచం నమ్మదు. కాని, దానికి ఉదాహరణగా ఇక్కడ నేనున్నాను. నన్ను నన్నుగా ప్రేమించి మీరు చూపించిన శ్రద్ధ, పడిన శ్రమ సన్నిహితత్వం చేర్చాయి. ప్రతి ఫలంగా మీకేమిచ్చి నా రుణం తీర్చుకో గలను అమ్మా !

దానికి దేవుడు నాకొక అవకాశం ఇచ్చాడు.... అదే నేను చెప్పబోయే రెండవ సంగతి. ఈ హాస్పిటల్లోనే పని చేస్తున్న డాక్టర్ సునందతో వచ్చే ఆదివారం నా పెళ్ళి.

ఆమె తరపున రావడానికి ఆమె వాళ్ళంతా ఉన్నారు !

నాన్న గారు క్రిందటేడు పోయారు. నా తరపున నా పక్కన ఉండే ఆత్మబంధువులెవరూ లేరన్న అసంతృప్తి మిగిలిపోకుండా.... మా అమ్మ స్థానంలో మీరు వచ్చి ఆశీర్వదించగలరామ్మా !.... ఎప్పుడూ మర్చిపోని మీ ప్రియ శిష్యుడు శ్రీరామ్ !'

పదవ సారి ఆ ఉత్తరాన్ని చదువుతున్న విశాలాక్షి ఆనందంతో పిచ్చి పిచ్చిగా తన కళ్ళని తుడుచుకుంది.

'ఇంకా డియర్ టీచర్.... అని సంబోధిస్తే వేసుకోరా నా పిచ్చి తండ్రీ ! స్వయం కృషితో జ్యోతిలా వెలుగుతున్న నీకు తల్లిని కాగలిగే అదృష్టాన్ని అనుకోగానే ఆ దేవుడు ప్రసాదించాడురా !.... మొదట్లో చేసిన తప్పుకి ప్రాయశ్చిత్తం చేసుకోవాలనుకుంటా నీ పెళ్ళి ఉదయాన నీ పక్కనే ఉంటాను నాన్నా !.... మీ అమ్మ !'

ఆ ఉత్తరాన్ని కవర్లో పెట్టి పోస్టుకిచ్చి స్పీడ్ పోస్టు చేసి తృప్తిగా వెనక్కి తిరిగింది ప్రిన్సిపాల్ విశాలాక్షి !

☆

చిత్తూరు జిల్లాలో 'రచ్చబండ'



3వ విడత 'రచ్చబండ' లో చిత్తూరు జిల్లాలో దాదాపు 1.25 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతోందని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. నవంబరు 24 న పలమనేరు నియోజకవర్గం వి.కోట మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన 'రచ్చబండ' కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు.

అప్పుడు 61 లక్షల మంది, ఇప్పుడు 50 లక్షల మంది

[illegible]



[illegible]

వి.కోటకు వరాల జల్లు

[illegible]

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

[illegible]



ప.గో. జిల్లాలో 'రచ్చబండ'



పేదల చెంతకు సంక్షేమ పథకాలు

ఏరోస్పేస్ పార్కుకు సి.ఎం. చే భూమి పూజ

[illegible]

ముఖ్యమంత్రితో దక్షిణ కొరియా బృందం భేటీ

[illegible]

అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు

[illegible]



[illegible]

– ఆర్.వి.ఎస్. రామచంద్రరావు,

రాజమండ్రిలో 'రచ్చబండ'






ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా, మండలం, వార్డు స్థాయిలలో 'రచ్చబండ' కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ళు మంజూరు పెద్ద ఎత్తున చేపట్టాము ముఖ్య మంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

మూడవ విడత 'రచ్చబండ' కార్యక్రమంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని ... మైదానంలో నవంబరు 16న నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

ఆదాయం గణనీయంగా పెంచాం: సి.ఎం.



కృష్ణా జిల్లాలో 'రచ్చబండ'

ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రయోజనం కల్పించడం 'రచ్చబండ' ముఖ్య ఉద్దేశ్యమని, అర్హత ఉన్న ప్రతి పేదవానికి రేషన్ కార్డు, పెన్షను, పక్కాగృహం అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ముఖ్యమంత్రి శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో నవంబరు 16 న నిర్వహించిన 3వ విడత 'రచ్చబండ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహ మంజూరు పత్రాలను, మహిళా గ్రూపులకు వడ్డీలేని రుణాలను, 'బంగారు తల్లి' సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు.



[illegible]

– [illegible]

క్రీస్తు బాట

[illegible]



– [illegible]



'మంగళ్‌యాన్' విజయవంతం!

ఐదు పరిశోధన పరికరాలు



దేశ గౌరవం ఇనుమడించింది : ప్రధాని

సోనియా ప్రశంసలు

- రాజ్యలక్ష్మి.వి



అర్హులందరికీ లబ్ధి

[illegible]



[illegible]

ఉద్యోగులకు హెల్త్‌కార్డులు

చిరకాల స్వప్నం సాకారం చేసిన ముఖ్యమంత్రి కిరణ్

[illegible]

WWW.ehf.gov.in

పారిశ్రామిక జోన్లుగా మరిన్ని గ్రామాల గుర్తింపు

GOVERNMENT OF ANDHRA PRADESH

INDUSTRIES & COMMERCE (IP) DEPARTMENT

G.O.Ms.No. 120 **Dated: 22nd October 2013**

O R D E R :

1. In the reference 1st & 2nd read above, the President, Model Industrial Association, Hyderabad and President, Bulk Drug Manufacturers Association (BDMA) have submitted representations for declaration of Gaddapotharam (Kazipally), Boothapally & Gundlamachnoor industrial areas as the notified industrial areas, informing that the members of their associations have set-up Chemical and Pharma industries in five industrial pockets in the area viz. Khazipally-Gaddapotharam, Boothapally, Boothapally-Domadugu, Borapatla and Gundlamachnoor, way back in 1990s after getting all the required permissions and approvals including Consent for Operations (CFO). He has requested the Government for notifying the said locations as industrial areas so as to facilitate the industries to avail various benefits being announced by the Central Government under the Industrial Infrastructure Up-

పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా గడ్డపోతారం (ఖాజీపల్లి), బొంతపల్లి, గుండ్లమాచ్నూర్ గ్రామాలను నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియాలుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ నుంచి అక్టోబర్ 22న ఉత్తర్వులు (జీ.వో.ఎం.ఎస్. నం.120) వెలువడ్డాయి. ఈ గ్రామాలు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్.ఎం.డి.ఎ.) పరిధిలో ఉన్న గ్రామాలని పేర్కొంది.

ఖాజీపల్లిలోని 99.41 హెక్టార్ల భూమిని, గడ్డపోతారంలో 138.3 హెక్టార్లను, అదేవిధంగా చెందిన 97.71 హెక్టార్ల భూమిని నోటిఫై చేయగా, బొంతపల్లిలోని 97.32 హెక్టార్ల భూమిని నోటిఫై చేసినట్లు జీవోలో పట్టిక రూపంలో వివరించింది. అదేవిధంగా దోమడుగులో 38.40 హెక్టార్ల భూమిని, దోమడుగుకు చెందిన 32.904 హెక్టార్ల భూమిని పారిశ్రామిక ప్రాంతం పరిధిలోనికి నోటిఫై చేసినట్లు జీవోలో పట్టిక రూపంలో పేర్కొంది.

ఈ గ్రామాల్లోని నోటిఫై చేసిన భూముల్లో కెమికల్, ఫార్మా పరిశ్రమలు స్థాపించదలచుకునేవారు విధిగా ఏ.పి. కాలుష్య నియంత్రణ మండలి నుంచి సమ్మతి పత్రం పొంది ఉండాలని జీవోలో పారిశ్రామికవేత్తలకు సూచించింది.

(సమగ్ర సమాచారం **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

రూ. 95 కోట్లతో కొత్తగా 13 పాలిటెక్నిక్‌లు

GOVERNMENT OF ANDHRA PRADESH

HIGHER EDUCATION (TE.I) DEPARTMENT

G.O.Rt.No.838 **Dated: 24th October 2013**

O R D E R :

In the reference 1st read above, Government have issued Administrative Sanction for an amount of Rs.1730.00 Lakhs (with NABARD share Rs. 1470.50 Lakhs and State Share of Rs. 259.50 Lakhs) for construction of permanent buildings under Phase-II for (8) New Government Polytechnics in the State under NABARD — RIDF — XVIII.

2. In the letter third read above, the Commissioner of Technical Education, Hyderabad has furnished the proposal based on the sanctioned letter of NABARD vide reference second read above, a loan of Rs. 9500.00 Lakhs (with NABARD share Rs. 8072.79 Lakhs and State Share of Rs. 1427.21 Lakhs) for (13) New Government Polytechnics in the State under NABARD — RIDF — XIX-2013 and requested the

రాష్ట్రంలో కొత్తగా 13 ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల నిర్మాణానికి రూ. 95 కోట్లు మంజూరు చేసేందుకు పాలనా పరమైన అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక ఉన్నత విద్యాశాఖ ద్వారా అక్టోబర్ 24న ఉత్తర్వులు (జీ.వో. ఆర్.టి. నం. 838) జారీ చేస్తూ ఈ నిధులను శాశ్వత కాలేజీ భవనాల నిర్మాణానికి ఖర్చుచేసి, ఇతర పనులకు కాకుండా చెల్లించాలని సూచించింది.

మంజూరైన భారీ మొత్తంలో నాబార్డు రుణం కింద రూ. 80 కోట్ల 72 లక్షల 79 వేలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ. 14 కోట్ల 27 లక్షలు ఉన్నాయని జీ.వో.లో పేర్కొంది. విజయనగరం జిల్లా పార్వతీపురంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ నిర్మాణానికి రూ. 74 కోట్ల 4 లక్షల 70 వేలు, చిన మేరంగిలో పాలిటెక్నిక్ కోసం 74 కోట్ల ఒక లక్షా 9 లక్షల 70 వేలు, ప్రకాశం జిల్లా అద్దంకిలో పాలిటెక్నిక్ నిర్మాణానికి రూ.75 కోట్ల ఒక లక్ష 70 వేలు, అనంతపురం జిల్లా కదిరిలో పాలిటెక్నిక్ కోసం రూ. 73 కోట్ల 8 లక్షల 70 వేలు, అదే జిల్లా నర్పలలో పాలిటెక్నిక్ కోసం రూ. 71 కోట్ల ఒక లక్షా 70 వేలు మంజూరు చేయాలని పాలనా పరమైన అనుమతి ఇచ్చినట్లు జీవోలో వివరించింది.

అలాగే నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ పాలిటెక్నిక్ కోసం రూ. 71 కోట్ల 5 లక్షలు, కరీంనగర్ జిల్లా కాటారంలో పాలిటెక్నిక్ నిర్మాణానికి రూ. 72 కోట్ల 2 లక్షల 70 వేలు, వరంగల్ జిల్లా పరకాలలో పాలిటెక్నిక్ నిర్మాణానికి రూ. 72 కోట్ల లక్షా 70 వేలు, చిట్యాలలో పాలిటెక్నిక్‌కు రూ. 73 కోట్ల 8 లక్షలు, మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్‌లో పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి రూ. 72 కోట్లు, మెదక్ జిల్లాలో చేగుంట పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి రూ. 72 కోట్ల 3 లక్షల 70 వేలు, జోగిపేటలో మాత్రం మహిళా పాలిటెక్నిక్ నిర్మాణానికి రూ. 72 కోట్ల 3 లక్షలు మంజూరు చేసినట్లు జీ.వో.లో పేర్కొంది.

(సమగ్ర సమాచారం **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

GOVERNMENT OF ANDHRA PRADESH

ENVIRONMENT, FORESTS, SCIENCE & TECHNOLOGY (ENV) DEPARTMENT

G.O.Rt.No. 494 **Dated: 24th October 2013**

విగ్రహాల నిమజ్జనానికి కొత్త మార్గదర్శకాలు

[illegible]

[illegible]

ORDER:

In the G.O. read above, the Government framed the guidelines for immersion of Ganesh Idols in tanks and Lakes as recommended by Cabinet Sub-Committee constituted by Government in the Tanks other than Hussain Sagar Lake. Subsequently, in the reference 2nd read above, the Central Pollution Control Board, the nodal / Premier Agency of the prevention of pollution, framed guidelines for Idol Immersion in water bodies, which include Lakes, rivers and Sea and stipulated the measures to prevent pollution due to immersion of Idols.

2. After careful consideration, Government decided to follow the Guidelines framed by Central Pollution Control Board during June, 2010 for immersion of [illegible]

[illegible]

([illegible] **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

GOVERNMENT OF ANDHRA PRADESH

SCHOOL EDUCATION (PE_OROG.I) DEPARTMENT

G.O.Rt.No. 1275 **Dated: 25th October 2013**

19 జిల్లాల్లో మహిళా అక్షరాస్యతాభివృద్ధికి జీవో

[illegible]

[illegible]

ORDER:

The Director of Adult Education, A.P., Hyderabad submitted a proposal for a special project to improve female literacy in low female literacy Mandals. The project aims at substantial increase in female literacy rate which is critical for improvement of social and demographic indicators in the State. The Special Focus Literacy Project will be implemented in 470 Mandals in (19) districts where Saakshara Bharat Programme is being implemented. Under this project, two Instructors will be appointed per Gram Panchayat in 9505 GPs located in 470 low female literacy Mandals in the State. Each Instructor will enroll 30 non literates and conduct literacy classes for a period of (6) months and will be paid @ Rs. 1000/- per month as honorarium. The Director of Adult Education, A.P. Hyderabad also requested the [illegible]

[illegible]

[illegible]

([illegible] **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

వైద్య ఆరోగ్య శాఖలో నేరుగా 1878 పోస్టుల భర్తీ

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో వివిధ కేటగిరీల్లో 1878 పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ ద్వారా ఉత్తర్వులు (జి.వో. ఎం.ఎస్. నం.297) అక్టోబర్ 28న జారీ చేస్తూ, వాటిలో 1843 పోస్టులు శాఖా పరంగా అంటే డి.ఎస్.సి. ద్వారాను, 35 పోస్టులు ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా భర్తీ అవుతాయని పేర్కొంది.

ఎ.పి. వైద్య విధాన పరిషత్తు (ఎ.పి.వి.వి.పి.) పరిధిలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 43, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు పోస్టులు 532, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 34 కలిపి మొత్తం 609 నియామకాలు డి.ఎస్.సి. ద్వారా జరుగుతాయని జీవోలో వివరించింది.

GOVERNMENT OF ANDHRA PRADESH

FINANCE (SMPC-I) DEPARTMENT

G.O.Ms.No. 297 **Dated: 28th October 2013**

O R D E R :

In the G.O. first read above the General Administration (Services-A) Department issued orders adopting an annual calendar for recruitment to the public service and prescribed a schedule for estimation and notification of vacancies for recruitment. It was ordered that all departments should follow this schedule. In the G.O. second read above orders were issued according permission to fill certain vacancies in different categories in various departments including five hundred and seventy five (575) Civil Assistant Surgeon under the

వీటితో పాటు సిద్ధిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించిన మొత్తం 528 పోస్టులు, నిజామాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించిన 294 పోస్టులు, ఇతర బోధనాస్పత్రుల్లోని 312 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, 100 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు మొత్తం 412 పోస్టులు డి.ఎస్.సి. ద్వారా నేరుగా భర్తీ అవుతాయని జీవోలో పేర్కొంది.

అంతేకాక, సిద్ధిపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 16 పోస్టులను ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా భర్తీ చేయనున్నట్లు జీవోలో తెలిపింది. వీటిలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు 2, జూనియర్ అసిస్టెంట్ / టైపిస్టు, డి.ఇ.ఓ. పోస్టులు 12, స్టెనోటైపిస్టు, సర్వీస్ / సెలెక్షన్ అడ్మినిస్ట్రేటర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున భర్తీ చేయనున్నట్లు జీవోలో తెలిపింది. ఇక నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 2 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు, 16 జూనియర్ అసిస్టెంట్ / టైపిస్టు డి.ఇ.ఓ. పోస్టులు, ఒక స్టెనో టైపిస్టు పోస్టును ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా భర్తీ చేయనున్నట్లు జీవోలో వివరించింది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో వైద్య విద్య సంచాలకుల్ని, ఎ.పి.వి.వి.పి. కమిషనర్‌ను ఆదేశించింది. ☆

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి)

రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పత్తి కొనుగోళ్లకై కమిటీలు

రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లలో ప్రస్తుత (2013-14) సంవత్సరానికి పత్తిని కనీస మద్దతు ధరకు కొనేలా పర్యవేక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలు నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా అక్టోబర్ 29న రెండు ఉత్తర్వులు (జి.వో. ఆర్.టి. నం. 1291, 1292) జారీ చేసింది.

పత్తి పండించే జిల్లాల్లో ఉన్న మార్కెట్ యార్డులకు వచ్చే పత్తికి సరైన మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేసి రైతులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఏర్పాటైన ఈ కమిటీలకు.... తొలి జీవో (నం. 1291) ప్రకారం రాష్ట్ర స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి / ముఖ్య కార్యదర్శి ఉంటారు. వ్యవసాయ శాఖ కమిషనర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీలో మరోపది మంది ఉన్నతాధికారులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ)

GOVERNMENT OF ANDHRA PRADESH

AGRICULTURE AND CO-OPERATION (AM-IV) DEPARTMENT

G.O.Rt.No. 1291, 1292 **Dated: 29th October 2013**

O R D E R :

During the meeting held on 28-09-2013 on MSP operations of cotton for the year 2013-2014, it was decided to constitute State Level Committee to monitor and implement Price Support Operations for cotton in the cotton growing districts.

2. Accordingly, Government hereby constitute the State Level Committee with the following members to oversee the MSP Operations of cotton for the cotton season 2013-14.

1. Spl.CS/Principal Secretary to Government, (AM&C) Agriculture & Cooperation Department - Chairman
2. Spl.CS/Principal Secretary to Government, - Member

కి చెందిన డిప్యూటీ జి.ఎం.లు సభ్యులుగా ఉంటారని జీవోలో పేర్కొంది. ఈ కమిటీ పక్షం రోజులకు ఒకసారి విధిగా సమావేశమవ్వాలని జీవోలో సూచించింది.

ఇక రెండవ జీవో (నం. 1292) ప్రకారం జిల్లా స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, కన్వీనర్‌గా మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవహరిస్తారు. కమిటీలో సభ్యులుగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, సి.సి.ఐ. తరఫున ప్రతినిధి ఒకరు, పత్తి వ్యాపారి ఒకరు ఉంటారని జీవోలో వివరించింది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో వ్యవసాయ శాఖ కమిషనర్‌ను ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

లండన్‌లోని విక్టోరియా మ్యూజియం. అక్కడ ఓ అద్భుత కలంకారీ కళాఖండం సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది.

1956లో భారత హస్తకళల విభాగానికి ఛైర్‌పర్సన్‌గా ఉన్న శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ లండన్ వెళ్ళి మ్యూజియంలోని ఆ కళాఖండాన్ని చూసి ముగ్ధులయ్యారు.

అంతేకాదు. ఆ కళాఖండం రూపుదిద్దుకున్నది మన రాష్ట్రంలోని మచిలీపట్నంలో అని తెలుసుకున్న ఆమె ఆశ్చర్యపోయారు.

శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ లండన్ నుంచి తిరిగివచ్చిన వెంటనే మచిలీపట్నం ప్రాంతం లోని కలంకారీ కళావైభవాన్ని పునరుజ్జీవింపచేసేందుకు అవసరమైన లక్ష రూపాయల గ్రాంటును మంజూరు చేశారు. నాటినుంచి నేటివరకూ ఆ ప్రాంతంలోని కలంకారీ కళాకారులు తమ కళా నైపుణ్యంతో మరెన్నో అద్భుతాలను ఆవిష్కరించారు. ప్రపంచఖ్యాతి పొందారు.





శతాబ్దాల చరిత్ర గల బందరు కలంకారీ పరిశ్రమ

కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నం కలంకారీ అద్దకపు వస్త్ర పరిశ్రమకు పేరెన్నిక గన్నది. 2007 సంవత్సరంలో అంతర్జాతీయంగా ఈ పరిశ్రమకు భౌగోళిక గుర్తింపు (జాగ్రఫికల్ ఐడెంటిఫికేషన్) లభించింది.

మచిలీపట్నం ఒకప్పుడు చారిత్రకంగా ప్రసిద్ధి పొందిన గొప్ప ఓడరేవు. బందరు పోర్టు. ప్రస్తుతం ఈ కలంకారీ పరిశ్రమ మచిలీపట్నానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెడన పట్టణం కేంద్రంగా పరిసర గ్రామాల్లో పని చేస్తున్నది. దాదాపు అయిదువేల కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారమైన పరిశ్రమ ఇది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమైన హస్తకళల పరిశ్రమగా విరాజిల్లుతున్నది. పర్యావరణానికి స్నేహ పూర్వకమైన (ఎకోఫ్రెండ్లీ) పరిశ్రమగా వర్ధిల్లడానికి భవిష్యత్‌లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

కలంతో చేసే పని (కారీ) గనుక 'కలంకారీ' అనే పేరు వచ్చింది. ప్రకృతి సహజసిద్ధమైన వస్త్రం పై, ప్రకృతి సహజసిద్ధమైన రంగులతో, హస్తకళా నైపుణ్యంతో (చేతులతో) అద్భుత దృశ్యకావ్యాలను రచించే కళాకారులే కారు, శతాబ్దాలుగా వినియోగదారుల్ని ఆకట్టుకోవడం ఈ పరిశ్రమ విశిష్టతగా చెప్పుకోవచ్చు. అయితే బందరు కలంకారీ పరిశ్రమ ప్రధానంగా ముద్ర (బ్లాక్)లతో కూడినది.

తయారీదారు కోయంబత్తూరు నుంచి మంచి నూలు సహజవస్త్రం (కోరా)ను ఉత్పత్తిదారులు ముందుగా దిగుమతి చేసుకుంటారు. 20–80 సెంటీమీటర్లు గల ఈ వస్త్రాన్ని మందానికి అనుగుణంగా ఆవు లేదా గేదె పేడ కలిపిన నీళ్ళతో శుభ్రపరుస్తారు. ఇదో ఆరోగ్య సూత్రం. తర్వాత కరక్కాయ రసం, బెల్లం, ఇనుపముక్కలు, అలంపటిక, జాజి ఆకు, దానిమ్మ బెరడు, దాలరీకోడి చెట్ల వేళ్ళు, అతి ఇండిగో, నీలిమందు మొదలైన మూలికలను వనాల నుంచి సేకరించుకుని రకరకాల నిష్పత్తుల్లో మంచినీటిలో కలిపి, రాగి, మట్టిపాత్రల్లో రకరకాల ఉష్ణోగ్రతల్లో వేడి చేసి ఆరబెట్టి, నల్లబెట్టి ఎరుపు, పసుపు, నలుపు, నీలం, పచ్చవంటి ప్రాథమికాలు, సహజ వర్ణాలను తయారు చేసుకుంటారు.

వస్త్రంపై ఒక ముద్రతో ఒక రంగును అద్దిన తర్వాత ఆరబెట్టాలి. ఎండబెట్టాలి. పారే నీటిలో మరల వదలకుండా జాడించాలి. మరల ఆర బెట్టాలి. ఎండబెట్టాలి. ఆ తర్వాత పొడి వస్త్రంపైన మరో ముద్రతో మరో రంగును అద్దాలి. ఇలా ఎన్ని రంగులు ఆ వస్త్రంపై అద్దితే అన్ని దఫాలు ఇదే పద్ధతి కొనసాగించాలి.

అందుకే తుదిరూపం రావడానికి ఇంత దీర్ఘ సమయం పడుతుంది.

ప్రకృతిలోని జంతువులు, పుష్పాలు, లతలు, వృక్షాలు, ఫలాలు, పక్షులు, జంతువులు, నదీనదాలు, నరసమూహాలు, జలచరాలు, నీలాకాశంలో నక్షత్రాలు, సూర్యచంద్రులు. ఓహ్... ఒకటేమిటి మానవుడికి గోచరించే మనోహరమైన దృశ్యాలన్నీ ఈ కలంకారీ ముద్రల్లో ఇమిడిపోతాయి. చలనం గల బొమ్మలై పోతాయి. ముద్రల్లో ముద్రలు, రంగుల్లో రంగులతో కలిసి శోభాయమానంగా మారి మనస్సు ఆకర్షిస్తూ ఉంటాయి.

నిండైన ఇంతటి రమణీయత వెనుక దాగివున్న శారీరక శ్రమ, మేధోపరమైన శ్రమ దాగి ఉంది. ఒక వస్త్రం. అది చిన్న చేతి రుమాలా కావచ్చు లేదా అతి పెద్ద వాల్ హ్యాంగర్ కావచ్చు. రకరకాల బొమ్మలతో తుది రూపం రావడానికి కనీసం ఒక నెలరోజులు సమయం పడుతుంది – అదీ ప్రకృతి సహకరిస్తేనే. కాకుంటే మరింత ఆలస్యం అవుతుంది.


ఒక భ్రమ పద్ధతిలో సహజవర్ణాల తయారీ, అద్దకం సాగటం వలన కలంకారీ వస్త్రాలకు దేశాలకి వస్త్రం కడుగుతూ పనిచేయడమే గాక వస్త్ర సౌందర్యానికి తోడ్పడుతుందని ఆయుర్వేద నిపుణులు తెలియజేస్తున్నారు. ఎండాకాలం చల్లగాను, శీతాకాలం వెచ్చగాను ఉంటూ ఎయిర్ కండిషన్ వస్త్రాలుగా ఉపయోగపడతాయి. రంగుల బలంతో సాధారణ వస్త్రం కంటే ఈ వస్త్రం మరింత ఎక్కువకాలం మన్నుతుంది.

చీరలకే ఉపయోగించకుండా, డ్రెస్ మెటీరియల్, వస్త్ర బ్యాగ్స్, చీరలు, లుంగీలు, ఓణీలు, రకరకాల గృహోపకరణ వస్త్రాలు, టేబుల్ మ్యాట్లు, వింటర్ డోర్ కర్టెన్లు, బెడ్‌షీట్స్, పిల్లో కవర్స్ ఇంటీరియర్ డెకరేషన్ కోసం వాల్‌హ్యాంగింగ్స్ కూడా ఉత్పత్తి చేస్తారు. ఇవి ఎంతో సౌందర్యంతో పాటు, ఎంతో సూక్ష్మదృష్టితో కాంతులీనుతూ చక్కటి మెరుగును, గాలిని అందిస్తాయి.

కృత్రిమ రసాయనాల పెయింట్స్, సింథటిక్ రంగు డిజైన్ వస్త్రాలు మనిషి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీస్తే, ఇవి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడతాయి. వృద్ధి చేస్తాయి.

ఇంతటి ఘనమైన వారసత్వం గల కలంకారీ పరిశ్రమ పునర్వైభవం పొందడం వెనుక ఆసక్తికరమైన వాస్తవం ఉన్నది.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా గల కేంద్ర ప్రభుత్వంలో భారత హస్తకళల విభాగానికి డైరెక్టర్‌గా శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ పనిచేశారు. ఆ సమయంలో 1956లో ఆమె లండన్ విక్టోరియా మ్యూజియం సందర్శించినప్పుడు అక్కడ ఆమె 17వ శతాబ్దంలో మచిలీపట్నంలో రూపొందిన అద్భుత కలంకారీ కళా ఖండాన్ని దర్శించింది. అదో అపురూప దృశ్యకావ్యం.



'మచిలీపట్నంలో ఇంతటి ఘనమైన కళావైభవం విరాజిల్లిందా?' అని విస్మయంతో స్వదేశానికి తిరిగి వచ్చిన వెంటనే ఆమె మచిలీపట్నం వచ్చి, అప్పటికి గత వైభవపు ఆనవాళ్లు చరిత్రగా మిగిలి ఉన్న చిన్న కోట వెంకటస్వామినాయుడు సహకారం తీసుకుని ఆనాడు లక్ష రూపాయల గ్రాంటుతో ఈ అద్దకం పరిశ్రమ పునరుజ్జీవింప చేయడానికి తోడ్పడ్డారు.

17వ శతాబ్దపు మచిలీపట్నం కలంకారీ అద్దకపు వస్త్రాలు ఇప్పటికీ సౌత్‌కెన్సింగ్టన్ మ్యూజియంలో ఉన్నాయి. ఇవి ప్రధానంగా పర్షియా డిజైన్‌తో ఉంటాయి. తీగ, మొగ్గ, ఆకు, పువ్వుల సమాంతర కలయిక గల సిమెట్రిక్ డిజైన్ ఇది. మొఘలు చక్రవర్తుల సంప్రదాయ చిహ్నాల ప్రభావం కూడా ఉంటుంది. దీని ఆధారంగా పునరుద్ధరణ జరిగింది.

ఆ తర్వాత 1980 దశకంలో ప్రభుత్వ చేనేత సేవా కేంద్రం ఆధ్వర్యాన పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలు ఈ పరిశ్రమలో చురుకుగా సాగడంతో కొత్త పుంతలు తొక్కడం ప్రారంభమయింది. క్రమేణా రంగులలో పరిశ్రమ విస్తరించింది.

కలంకారీ అద్దకం ఎన్నో రూపకల్పనలో ఎవరి ప్రత్యేకత వారిది. ఈ మధ్యలు రూపొందించే వారు శిల్పులు, స్వర్ణకారులు, తీసుకునేంత శ్రద్ధ చూపిస్తారు. సూక్ష్మదృష్టితో, ఏకాగ్రతతో చాలా ఓర్పుగా నేర్పుగా పనిచేయవలసిన కళ ఇది. ఇంతటి ప్రత్యేకత ఉన్నది గనుకనే సౌందర్యారాధకుల్ని ఇట్టే ఆకర్షిస్తాయి. సామాన్యులలో సౌందర్య స్పృహను కలిగిస్తాయి. దేశ దేశాలకు ఎగుమతి అవుతాయి ఈ వస్త్రాలు. ఆయా దేశాల భౌగోళిక సంప్రదాయ చిహ్నాలన్నీ ఈ వస్త్రాల్లో కనువిందు చేస్తాయి. మత భక్తుల మధ్య సామరస్యాన్ని చాటుతూ విశ్వమానవ మాధ్యమాలవుతాయి.

సహజత్వం, సృజనశీలత, వైవిధ్యం, ప్రకృతి సంగమంలా కలగలసి ఉండటం వలన కాల్పనిక వస్త్ర ప్రపంచ మార్కెట్‌లో పోటీని దీటుగా ఎదుర్కొంటున్నది. ఎక్కువశాతం వివిధ ప్రదేశాల్లో చిన్న చిన్న యూనిట్లతో కుటీర పరిశ్రమగా సాగే సౌలభ్యం ఉన్నది.

కానీ, అంతర్జాతీయ విపణి వీధుల్లో ఈ పరిశ్రమకు సముచిత స్థానం లభించాలంటే కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం తప్పనిసరి అని ఉత్పత్తిదారులు భావిస్తున్నారు. పరిశ్రమాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పెడనలోని కలంకారీ ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ భట్ట వెంకటేశ్వరరావు, శ్రీ పిల్లా నాగేశ్వరరావు తెలుపుతున్నారు. కలంకారీ అద్దకపు పరిశ్రమ ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు అంతర్జాతీయ వస్త్ర, హస్త కళల ప్రదర్శనల్లో తమ కళా వైవిధ్యాలను ప్రదర్శించేందుకు ప్రభుత్వం తగు సహకారంతో అవకాశాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



- కె. శాంతారావు

సమాచార శాఖకు 23 కొత్త పోస్టులు మంజూరు

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు కొత్తగా 12 డిప్యూటీ డైరెక్టర్ పోస్టులను, 11 అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది.

ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి నవంబర్ 5న వెలువడిన ఉత్తర్వు (జి.వో.ఎం.ఎస్. నం. 305) జారీ చేస్తూ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల (ఆర్.జె.డి.)లతో ఒక కొత్త ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

ఇక నుంచి జిల్లా పౌర సంబంధాల అధికారి (డి.పి.ఆర్.ఓ.)లను పౌరసంబంధాల అధికారి (పి.ఆర్.వో)లుగా.. డివిజనల్ పి.ఆర్.వోలను అడిషనల్ పి.ఆర్.వోలుగా వ్యవహరించాలని జీవోలో వివరించింది. రాష్ట్రంలోని 12 జిల్లాల ప్రస్తుతం ఉన్న జిల్లా పౌర సంబంధాల అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ హోదాను, 11 జిల్లాలకు ఉన్న డి.పి.ఆర్.వోలకు అసిస్టెంట్ డైరెక్టర్ హోదా కల్పించినట్లు జీవోలో సూచించింది.

ఈ ప్రత్యేక సెల్ పరిధిలోకి వచ్చే ప్రాంతీయ సంయుక్త సంచాలకులంతా ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కార్యాలయంలో తమ విధులు నిర్వర్తించాలని జీవోలో ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

GOVERNMENT OF ANDHRA PRADESH

FINANCE (SMPC-I) DEPARTMENT

G.O.Ms.No. 305 **Dated: 5th November 2013**

O R D E R :

In the references first to third read above, the Commissioner, Information & Public Relations, A.P., Hyderabad has requested the Government to create certain additional posts to strengthen the Department.

2. In the reference fourth read above, the General Administration (I&PR) Department has requested for sanction of posts proposed by the Commissioner, Information & Public Relations, A.P., Hyderabad.

3. Government after careful examination of the matter, hereby sanction twelve (12) posts of Deputy Directors and eleven (11) posts of Assistant Directors in I&PR Department.

4. The existing District Offices of the I&PR Department shall be re-structured and the posts sanctioned in para three above shall be deployed as the Heads of the District Offices.

5. Consequent to the restructuring of the District Offices, Government hereby order that the posts of "District Public Relations Officer" and the

ఖాజీపేటలో రైలు వ్యాగన్ల ఫ్యాక్టరీకి రూ. 18 కోట్లతో స్థలసేకరణ

వరంగల్ జిల్లా ఖాజీపేటలో రైలు వ్యాగన్ల తయారీ యూనిట్ ఏర్పాటుకు స్థలాన్ని సేకరించేందుకు రూ.18 కోట్లు మంజూరుకు గాను రాష్ట్ర ప్రభుత్వం పాలనా పరమైన అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ ద్వారా నవంబర్ 7న వెలువడిన ఉత్తర్వులు (జి.వో. ఆర్.టి. నం. 1107) జారీ చేస్తూ ఇప్పటికే వ్యాగన్ల తయారీ ఫ్యాక్టరీ కోసం 54 ఎకరాల 15 గుంటల భూమిని కేటాయించినట్లు స్పష్టం చేసింది.

దక్షిణ మధ్యరైల్వేకు కేటాయించిన ఆ భూమి హనుమకొండ మండలంలోని మడికొండ గ్రామం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి చెందినదని జీవోలో పేర్కొంది. వెంటనే ప్రతిపాదిత స్థల సేకరణకు నిధులు విడుదల చేసి, వ్యాగన్ల తయారీ ఫ్యాక్టరీ నిర్మాణానికి సహకరించాలని జీవోలో జిల్లా కలెక్టర్‌ను, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

GOVERNMENT OF ANDHRA PRADESH

TRANSPORT, ROADS & BUILDINGS (SER.IV) DEPARTMENT

G.O.RT.No.1107 **Dated: 7th November 2013**

O R D E R :

In the reference 1st read above, the Government of Andhra Pradesh has agreed to provide Ac. 54-38 Guntas belonging to Sri Seetha Ramachandra Swamy Devasthanam, Madikonda Village, Hanamakonda Mandal, Warangal District, by depositing the required amount and handing over to the South Central Railways for establishment of Railway Wagon Manufacturing Unit as per the orders of the Hon'ble High Court, Andhra Pradesh, Hyderabad in W.P.M.P.No.10018 of 2013 in W.P.No.10547 of 2006 on 28.02.2013.

2. In the reference 2nd read above, the District Collector, Warangal has requested to release the funds to a tune of Rs.18.00 Cr in favour of the LAO/RDO, Warangal for initiation of Land Acquisition proceedings to acquire the land Ac 54.15 guntas for Establishment of Railway Wagon Manufacturing Unit.

ఇకపై ఏటా విధిగా నాలుగు గ్రామ సభలు పెట్టాలి

GOVERNMENT OF ANDHRA PRADESH

GENERAL ADMINISTRATION (GENERAL / LEGISLATURE COORDINATION) DEPARTMENT

G.O.Ms.No.791 **Dated: 7th November 2013**

O R D E R :

Article 243(A) of the Constitution of India has enabled the State Legislatures to empower Gram Sabha by endowing them with certain statutory powers. Sections [illegible] of the APPR Act 1994 have entrusted certain specific func-

పంచాయతీ స్థాయిలో ఇక నుంచి ప్రతి ఏటా నాలుగు గ్రామ సభలు విధిగా నిర్వహించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా విభాగం (జి.ఏ.డి.) ద్వారా నవంబర్ 7వ తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం.791) జారీ చేస్తూ రాజ్యాంగంలోని (సవరించిన 73వ) పంచాయతీరాజ్ సంస్థల చట్టం ప్రకారం ఈ గ్రామసభల్లో చర్చించాల్సిన 29 అంశాలను కూడా నిర్దేశించింది.

ఏటా మొదటి గ్రామ సభను ఏప్రిల్ 14వ తేదీన నిర్వహించాలి. ఈ సభలో గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన కార్యక్రమాల గురించి, సామాజిక తనిఖీల నివేదికలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వివరాలు, కార్యాచరణ గురించి చర్చించాలని జీవోలో సూచించారు.

రెండవ గ్రామసభను జూలై ఒకటో తేదీన నిర్వహించాలి. ఈ సభలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల కింద గుర్తించిన లబ్ధిదారుల గురించి, చేపట్టిన పనులు, చేపట్టనున్న పనుల గురించి, ఆర్థిక ప్రగతి గురించి సమీక్షలు జరపాలని జీవోలో వివరించింది.

మూడవ గ్రామసభను ఏటా అక్టోబర్ మూడవ తేదీన నిర్వహించాలి. ఇందులో లబ్ధిదారుల కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల పైన, ప్రజా పనులు, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం కలిగించే కార్యక్రమాల పైన సమీక్షలు నిర్వహించాలని జీవోలో పేర్కొంది.

ఇక నాలుగో గ్రామ సభను ఏటా జనవరి 2వ తేదీన నిర్వహించాలి. ఇందులో గ్రామంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాల పనితీరుతో పాటు, వివిధ శాఖల నిర్వహణ సామర్థ్యంపై సమీక్షలు జరగాలని జీవోలో నిర్దేశించింది.

గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించేందుకు, గ్రామీణుల్లో అవగాహన, చైతన్యం కలిగించేందుకు సమన్వయ కర్తలను నియమించనున్నట్లు జీవోలో తెలిపింది. స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి పదవీ విరమణ పొందిన వారి నుంచి, ఆసక్తి గల యువకుల నుంచి దరఖాస్తులు వస్తే పరిశీలించి నియమించాలని జీవోలో అధికారులను ఆదేశించింది. ఉద్యోగులు తమ పరిధిలోని అంశాల వివరాలను, గ్రామీణులు కోరిన సమాచారాన్ని గ్రామ సభకు అందించాల్సి ఉంటుందని జీవోలో సూచించింది. ప్రతి గ్రామ సభను విధిగా వీడియో / ఫొటోలు తీయించి ప్రభుత్వానికి పంపాలని, ఆ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో కూడా పెట్టాలని జీవోలో అధికారులను ఆదేశించింది.

(సమగ్ర పాఠాన్ని **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

రూ.244 కోట్లతో పశువైద్య సేవల పెంపు

GOVERNMENT OF ANDHRA PRADESH

ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES (A.H.III) DEPARTMENT

G.O.Rt.No. 460 **Dated: 8th November 2013**

O R D E R :

In the G.O. 1st read above orders have been issued according Administrative approval for an amount of Rs. 24451.75 lakhs (Rs.23229.16 lakhs as loan from NABARD and Rs. 1222.59 lakhs to be contributed by the State Government) for 1154 projects under RIDF-XIX, as detailed therein.

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పశువైద్య సేవలను మరింత పెంచేందుకు 1154 ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.244 కోట్ల 51 లక్షల 75 వేలు మంజూరు చేసేలా పాలనా పరమైన అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 8న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్థక శాఖ ద్వారా ఉత్తర్వులు (జీ.వో. ఆర్.టి. నం. 460) వెలువరించింది.

సుమారు వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు సేవా శిక్షణా కేంద్రాల నిర్మాణానికి రూ.65 కోట్లు, 861 గోపాల మిత్ర సేవా కేంద్రాలకు రూ.68 కోట్ల 88 లక్షలు, నూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలల నిర్మాణానికి రూ.23 కోట్ల 10 లక్షలు, పంచాయతీల్లో కొత్తగా వెటర్నరీ డిస్పెన్సరీ భవనాల నిర్మాణానికి రూ.12 కోట్ల 6 లక్షలు, కోళ్ల కోసం రూ.40 కోట్లు, ఇతర పెద్దవి కోసం మిగిలిన నిధులు ఖర్చుచేయాలని జీవోలో వివరించింది.

భవనాల నిర్మాణానికి, మరమ్మతులు, వాహనాల కొనుగోళ్లకు ఎంతెంత నిధులు ఖర్చుచేయాలో స్పష్టంగా పట్టిక రూపంలో జీవోలో పొందుపరిచింది. మంజూరైన ఈ మొత్తంలో నాబార్డు రుణంగా రూ.232 కోట్ల 29 లక్షల 16 వేలు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 12 కోట్ల 22 లక్షల 59 వేలు ఉన్నట్లు జీవోలో వివరించింది. నిర్ణీత కాలంలో ఆయా ప్రాజెక్టులు పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో పశుసంవర్థక శాఖ డైరెక్టర్‌ను, పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ ఇంజినీర్‌ను ఆదేశించింది.

(సమగ్ర పాఠాన్ని **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

సీనరేజీ ఫీజు రద్దు

వ్యవసాయ క్షేత్రాలు, ఇళ్ల స్థలాల్లో ఉన్న కొండరాళ్లు, మట్టి దిబ్బలను తవ్వి చదును చేసుకొని అదే స్థలాల్లోనే వాడుకునే వారికి సీనరేజీ ఫీజు రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర వాణిజ్య పరిశ్రమ శాఖ నవంబర్ 12వ తేదీ ఉత్తర్వులు (జీ.వో.ఎం.ఎస్. నం.139) జారీ చేస్తూ వివిధ వర్గాలకు చెందిన ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని సీనరేజీ ఫీజును మినహాయించినట్లు వివరించింది.

అయితే ఇతర పొలాలు, నివాస స్థలాల్లోని

GOVERNMENT OF ANDHRA PRADESH

INDUSRIES AND COMMERCE (MINES-I) DEPARTMENT

G.O.Ms.No. 139 **Dated: 12th November 2013**

ORDER:

In the circumstances reported by the DM&G vide ref. 1st to 3rd read above, and in exercising of the powers conferred under Section 11(1) (C) of AP Minor Mineral Concession Rules, 1966, Government hereby exempt the Seignorage fee for leveling of land for Agriculture/civil purpose which is other than mining purpose.

2. The above exemption is not applicable where the material is brought from outside the premises for levelling purpose or extracted material is transported

మట్టి, రేగా రాళ్ళ దిబ్బలను తొలగించి వేరొక స్థలాలు, ప్రాంగణాలలోకి తరలించి, ఉపయోగించుకునే పక్షంలో సీనరేజీ మినహాయింపు ఉండదని జీవోలో స్పష్టం చేసింది. వెంటనే ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో భూగర్భ గనుల శాఖ డైరెక్టర్ ను ఆదేశించింది. ఎ.పి. మైనర్ గనుల నిర్వహణ చట్టం (1966) లోని సెక్షన్ 11(1)(సి) ప్రకారం సీనరేజీ ఫీజు వసూలు రద్దు చేసినట్లు జీవోలో తెలిపింది.

(సమగ్ర సమాచారం **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

మరో 13 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

గతంలో జరిగిన మూడు 'రచ్చబండ' కార్యక్రమాల్లో వచ్చిన దరఖాస్తులన్నిటినీ ఆమోదించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ద్వారా నవంబర్ 13న ఉత్తర్వులు (జీవో.ఎంఎస్.నం.23) జారీ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల 65 వేల 336 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు స్పష్టం చేశారు.

2011-12లో తొలిసారి నిర్వహించిన రచ్చబండలో ఆరు లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవగా ఆ తర్వాత జరిగిన ఇదే కార్యక్రమంలో ఏడు లక్షలకు పైగా లబ్ధిదారుల నుంచి ఇళ్ల కోసం దరఖాస్తులు వచ్చాయి. పెండింగులో ఉన్న ఆయా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు జీవోలో వివరించింది.

ఈ ఇళ్ల నిర్మాణానికి సుమారు రూ. 1,420 కోట్లు అవసరమని గృహ నిర్మాణ సంస్థ (ఎ.పి. ఎస్‌హెచ్.సి.ఎల్) తాత్కాలికంగా అంచనాలు

GOVERNMENT OF ANDHRA PRADESH

HOUSING (RH.A1) DEPARTMENT

G.O.Ms.No. 23 **Dated: 13th November 2013**

ORDER:

Government in Circular Memo 1st read above, issued instructions t the District Collectors in the State except Hyderabad to constitute mult disciplinary teams consisting of Tahsildar, MPDO and Assistant Enginee (Housing) at Mandal level for verification of the applications receive during Rachabanda programme to make necessary enquiry and confirr the eligibility of the applicants as per the eligibility criteria and procedure mentioned in the Annexures I and II of the said circular.

2. Accordingly, Government sanctioned 6.00 lakhs houses unde Rachabanda for the year 2011-12 vide G.O. 2nd read above. Further, i

రూపొందించినట్లు జీవోలో పేర్కొంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామాల్లో యూనిట్ ధర రూ. 70 వేలు కాగా, ఇందులో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రూ. 20 వేల 500 ఉంటుంది. మిగిలిన రూ. 47 వేల 500లను లబ్ధిదారుడు రుణం రూపేణా చెల్లించాలి. తక్కిన రూ. 20 వేలను లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని జీవోలో వివరించింది.

పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి యూనిట్ ధర రూ. 80 వేలు కాగా, ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ. 9 వేలు ఉంటుంది. లబ్ధిదారుడు రుణం రూపేణా రూ. 66 వేలు, వాటా మొత్తంగా రూ. 5 వేలు కట్టాల్సి ఉంటుందని జీవోలో తెలిపారు.

ఇక పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలకు ఇళ్ల నిర్మాణానికి యూనిట్ధరను రూ.లక్షగాను, ఎస్టీలకు యూనిట్ ధరను రూ. లక్షా యాభై వేలుగాను నిర్ణయించినట్లు జీవోలో వివరించింది. గత అక్టోబర్ 31వ తేదీ వరకూ వచ్చిన దరఖాస్తులనే పరిశీలనార్హంగా తీసుకోనున్నట్లు జీవోలో తెలిపింది. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి, తహసీల్దారుల నుంచి అందిన నివేదిక ఆధారంగానే లబ్ధిదారులను గుర్తించాలని జీవోలో అధికారులకు సూచించింది. ☆

(సమగ్ర సమాచారం **http://goir.ap.gov.in** లో చూడండి)

2030 నాటికి ప్రమాదం పొంచి వుంది . . .

[illegible]



[illegible]

ప్రపంచ వ్యవసాయ సదస్సులో కేంద్రమంత్రి

[illegible]

ఆందోళనలెన్ని జరుగుతున్నా అభివృద్ధి సాధనలో మిన్న!

అక్టోబర్ 22 : [illegible]

అక్టోబర్ 23 : [illegible]

అక్టోబర్ 24 : [illegible]

అక్టోబర్ 25 : [illegible]

అక్టోబర్ 26 : [illegible]

అక్టోబర్ 27 : [illegible]

అక్టోబర్ 28 : [illegible]



[illegible]

అక్టోబర్ 29 : [illegible]

అక్టోబర్ 30 : [illegible]

[illegible]

అక్టోబర్ 31 : [illegible]

నవంబరు 1 : [illegible]

135 ఎకరాల్లో స్పిన్‌టెక్స్ పార్కు

[illegible]



[illegible]

నవంబరు 17 : [illegible]

నవంబరు 18 : [illegible]

నవంబరు 19 : [illegible]

నవంబరు 20 : [illegible]

నవంబరు 21 : [illegible]

– ఎ.మధుసూదనరెడ్డి

రాయితీపై దాణా, ఉచితంగా బీమా : దూడల కోసం 'సునందిని'





వైషమ్యాలను ముందుగా పసిగట్టే నైపుణ్యం

ఐ.పి.ఎస్. ప్రొబేషనర్లకు రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ సూచన



3 ఏళ్ళలో 73 లక్షల హెక్టార్ల పంట నాశనం

కేంద్ర బృందానికి సి.ఎం. విజ్ఞప్తి

"మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలకు గురవుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణం రూ. 2145 కోట్లు ఆర్థిక సహాయంగా విడుదల చేయాలి. ఈ మొత్తంలో రూ. వెయ్యి కోట్లు తాత్కాలిక సహాయంగా మంజూరు చేసినది కాగా మిగిలిన మొత్తం-గతంలో వచ్చిన తుఫాన్లు, వరదలకు సంబంధించిన నష్టం తాలూకు పాతబకాయిలు రూ. 14,145 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అదేవిధంగా, పంటలు నష్టపోయిన రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీని రూ. 6 వేల నుంచి రూ. 10 వేలకు పెంచాలి" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.

తుఫాన్లతో వాటిల్లిన నష్టం వివరాలివి....

కథ

ప్రేరణ

— ఆచార్య పి.కె. జయలక్ష్మి

ఆ రోజు ఆదివారం కావడంతో ఆఫీసులో పెండింగ్‌లో ఉండిపోయిన ఫైలు చూద్దామని తీరిగ్గా ఓపెన్ చేశాను. ఎంతసేపు ఆలోచించినా క్లారిటీ రాకపోవడంతో ఇక లాభం లేదు.

ఆదిత్యని ఇల్లుంది పిల్చాలనుకుంటే అనుకొని

"ఒక ఫైల్‌కి సంబంధించి కొన్ని డౌట్లున్నాయి కాస్తంత మీ ఇంటికి వస్తే ప్రాబ్లం లేదుగా?" అంటూ ఫోన్ చేశా.

అటునుంచి "నేను ఖాళీగానే, వచ్చేయ్" అన్నాడు ఆదిత్య.

ఆదిత్య నా కంటే రెండేళ్ళు సీనియర్, చాలా కష్టపడి పైకొచ్చాడు. బద్ధకం, సోమరితనం, కష్టపడకుండా ప్రతి పని నా అన్న భావంతో చేస్తాడు. జూనియర్లకి అలాగే సాయపడతాడు. ఆఫీస్‌లో అందరికీ చేదోడు వాదోడుగా ఉంటాడు. మానవ సంబంధాల్లో లెక్కలు వేయకూడదని ప్రగాఢంగా నమ్మే వ్యక్తి. నాకు తెలియనిదేమైనా ఉంటే నామోషీ పడకుండా తనని అడిగి నేర్చుకుంటాను. ఏమీ అనుకోని మనిషి కాకపోవడం వల్ల సెలవు రోజున కూడా వాళ్ళింటికి ఆఫీస్ పని కోసం వెళ్లగల్గుతున్నాను.



లోపలికి వెళ్ళేసరికి ఆదిత్య కంప్యూటర్ ముందు కూర్చుని ఏదో చదువుతున్నాడు. నన్ను చూడగానే "రా రా వదినా ఏంటి ప్రాబ్లమ్?" అంటూ నవ్వుతూ ఆహ్వానించాడు.

నేను ఫైల్ చూపించి సందేహాలు వ్యక్తం చేయగానే తను సైట్‌లో సమాచారం కోసం వెతికి నాకు వివరించాడు. తర్వాత కాసేపు పిచ్చాపాటి మాటల్లో పడ్డాం.

ఇంతలో లోపలినుంచి "పప్పుకి తాళింపు పెడుతుంటాను. 'కాసేపాగి కోడలిపెట్టనివ్వ' అని చెప్పమన్నారు గాని, నేను గొప్ప అంటాలని, పరాత్పరమంతుత్తి, అంతటివాడిని, ఇంతటివాడిని అని గొప్పలు చెప్పుకోలేదు" అంటూ ఆదిత్య భార్య ఉమాదేవి గొంతు వినిపించింది.

ఆదిత్య చిరునవ్వుతో "మా పిల్లలకి రోజూ పాఠాలతో పాటు ఇలా పురాణకథలు కూడా చెప్తూ ఉంటుంది వదిన మా ఆవిడ! కొంతైనా మన సంస్కృతి వంటబట్టాలని నా చిన్నప్పుడు మా అమ్మ కూడా ఇలాగే పంచతంత్ర కథలు, గాంధీ, నెహ్రూ లాంటి దేశనాయకుల కథలు చెప్తూ ఉండేది. అలాంటి నీతి కథలు వింటుంటే నాలో దేశభక్తితో పాటు ఏదో తెలియని ఉత్సాహం, ఉత్సాహం ఆవహించేది. మా అమ్మ నాకు మంచి ప్రేరణ ఇచ్చేటందుకు ఇలా చిన్నప్పుడే నాకు గోరుముద్దలతో నైతిక విలువలని తినిపించడం వల్లే నేను ప్రశాంతంగా జీవించగల్గుతున్నాను. ఇపుడు ఇంట్లో పనులన్నీ చక్కదిద్దుకొని మాట్లాడే తీరిగ్గా పనిచేస్తుంది! పిల్లలు ఎదుగుతున్నారు కదా, వాళ్ళ అవసరాలు కూడా పెరుగుతాయి అనే ముందు చూపుతో ఇప్పటినుంచే జాగ్రత్త పడితే మంచిదని కొంత మంది పిల్లలకి సాయంత్రాలు ట్యూషన్ కూడా చెప్తుంది. మా పిల్లలకి ట్యూషన్ ఖర్చు తప్పింది. పైగా మిగిలిన పిల్లలతో వీళ్ళు కూడా అందరితో కూడి చదువుకుంటున్నారు. ఎప్పుడూ చిరాకు పడదు. ఎంత పనైనా సహనంగా నవ్వుతూ చేసుకుపోతుంది. మా అమ్మ గుర్తొస్తుంది తనని చూస్తే. ఒక విధంగా తను నాకు మార్గదర్శి కూడా" అన్నాడు ఫైలు నా చేతిలో ఉంచుతూ.

ఆదిత్య మాటలు నాలో ఆలోచనని రేకెత్తించాయి. ఇవాల్టినుంచి నేను కూడా కాసేపు మా అమ్మాయి చదువు సంగతి చూసుకోవాలి. సంస్కారాన్ని నేర్పాలి. ముందు మా ఆవిడకి ఇవన్నీ చెప్పాలి. భార్యా భర్తలిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, మనసెరిగి మసలుకుంటే కాపురం సజావుగా సాగుతుంది, అనుకొని సెలవు తీసుకొని ఇంటికొచ్చేశాను.

ఆ రోజు రెండో తారీఖు. సాయంత్రం ఆఫీస్ నుంచి నేను ఆదిత్య సెంటర్ నగలు కొనడానికి ఎప్పటిలాగే సూపర్ మార్కెట్‌కి వచ్చాము. అన్నీ కొనుక్కొని బిల్ కట్టడానికి వెళ్తుంటే "ఇదే ఇది చూడు, ఏదో ఆఫర్ పెట్టాడు" అంటూ చక్కెర తీసుకు వెళ్ళాను.

మూడు వేలు పైగా నగలు కొంటే ఒకటి ఫ్రీ అట. బిల్లు చూస్తే రెండు వేల నాలుగువందలకి ఉంది.

"ఇంకో ఆరువందలకి ఏమైనా కొంటావా ఆదిత్యా" అన్నా

"ఏం కొంటావ్? కావాల్సినవన్నీ తీసుకున్నావు కదా?" ఆశ్చర్యంగా అడిగాడు అదిత్య.

"ఏదో ఒకటి! ఎప్పుడిక్కడా వచ్చి వస్తాంటో" అంటూ డ్రింక్ సీసాలు, జామ్, పచ్చళ్లు, పళ్ళు, ఏవేవో ట్రాలీలో వేసేసుకొంది. ఆదిత్యకి చిరాకొచ్చింది.

"నూటయాభై రూపాయల టికెట్ కోసం ఇన్ని కొనడం అవసరమా?" అన్నాడు.

"కాదు ఆదీ. ఇంట్లో పడుంటాయి. అవసరమొస్తే వాడుకుంటాం. ఫ్రీ ఆఫర్ ఉంది కదా?" అంటూ చెప్పుకోసాగింది.

"చూడు, నిత్యావసరాలు, ఇంట్లో పెట్టే ఈ సామానుల తప్ప ప్రైజ తయారైన ప్రింటులు, పచ్చళ్లు ఇవేవీ మన ఇళ్ళల్లో వాడరు... కొన్నాళ్ళకి డైల పారేయడమే తప్ప. ఎందుకు అనవసరమైన ఖర్చు? వస్తువు అవసరమైతే పాడికి రావాలి తప్ప, వస్తువు చూసి అవసరం గుర్తు చేసుకోకూడదు. ఫ్రీగా వస్తే, దబ్బు వేస్ట్ పెడ, పదా" అంటూ అవన్నీ వెనక్కి పెట్టించేశాడు.

నాకొంచెం కోపమొచ్చినా 'సర్లే' అని సరి పెట్టుకొని ఇంటికొచ్చేను మాట్లాడకపోయాను... కానీ ముర్నాడే అనుకోకుండా వచ్చిన అవసరమైన ఖర్చుకి ఆ ఆదుపుచేయడం అడుకోవడంతో అదిత్య పట్ల గౌరవం రెట్టింపయ్యింది నాకు.

రెండ్రోజులు పోయాక ఆదిత్యని లంచ్ బ్రేక్‌లో కలిసి "థాంక్స్ ఆదిత్యా నువ్వు చెప్పింది చాలా కరెక్ట్. మొన్న ఆదీ పండలు మిగలడం వల్ల ఇవాళ నాన్న ఖర్చులకి సరిపోయింది" అన్నాను కృతజ్ఞతగా చెప్పు.

"చూశావా, ఆ టికెట్ కోసం కక్కుర్తి పడకపోవడం ఎంత మంచిదయిందో? ఫ్రీ ఆఫర్ మాస్టారం గారి ఎంత దబ్బు వదిలిస్తే అది చేతికి వస్తుందో గమనించు. నాన్న గారు చెప్తూ ఉండేవారు... 'దబ్బు సంపాదించడం కంటే, సంపాదించినదాన్ని వివేకంగా ఖర్చు పెట్టడం గొప్ప కళ అని.అవసరమైన చోట ఆలోచించకూడదు. అనవసరంగా పైసా కూడా వృధా చేయకూడదు' అని చెప్పు. దబ్బు, నీళ్ళు, మాట ఈ మూడు పొదుపుగా వాడుకోవాలిరా... ఖర్చు పెట్టాక వెనక్కి తీసుకోలేం వీటిని - అనేవారు. నిజంగా నాన్న గారు నాకు మంచి ఫ్రెండ్ వైజర్... ఐన్ఫినేషనల్ ఫ్రెండ్" ఆర్ద్రత నిండిన స్వరంతో అన్నాడు అదిత్య. ప్రతిసారీ నేను తన దగ్గర నుంచి ఏంతో కొంత నేర్చుకుంటూనే ఉన్నాను.

మా టీమ్ తన కొడుకు పదిహేనో పుట్టినరోజు సందర్భంగా పెద్ద హోటల్లో మా అందరికీ డిన్నర్కి ఆహ్వానించారు. మేమిద్దరం ఆదిత్య బైక్ మీద బైల దేరాం. దార్లో వినాయకుడి గుడి దగ్గర ఆగి, దర్శనం చేసుకొని దూరంగా కన్పిస్తున్న సముద్రాన్ని చూస్తూ కాసేపు గుడి ఆవరణలో కూచున్నాం. సడన్గా ఏదో గుర్తొచ్చినట్టు అదిత్య, "రేపో విషయం తెల్సా పవన్? ఇవాళ మా మాస్టారు మోహన్ రావు గారి పుట్టినరోజు. ఆయన నా మార్గదర్శి. ఇవాళ బాగా గుర్తొస్తున్నారు నాకు" అన్నాడు ఆకాశంలో నిండు చందమామని తదేకంగా చూస్తూ.

"ఎందుకని?" నేను అడిగాను.

"నేను ఏడవతో తరగతిలో ఉన్నప్పుడు, నా స్నేహితుడు కుమార్ అని ఉండేవాడు. చాలా పేద. తల్లి, నాలుగిళ్ళల్లో పని చేసి వాళ్ళ వదినచేసే. పూట గడవడమే కష్టం. అలాంటిది వాడు ఒకసారి పుట్టినరోజు చేసుకుంటా (ఫ్రెండ్స్‌కి పార్టీ ఇవ్వాలంటూ డబ్బుల కోసం తల్లిని వేధించడంతో ఆవిడ మాస్టారికి మొర పెట్టుకుంది. మాస్టారు ఆరోజు వాడికే కాకుండా క్లాస్లో మా అందరికీ చేసిన హితబోధ ఎప్పటికీ మర్చిపోలేను తెల్సా? పుట్టినరోజు జీవితంలో అతి ముఖ్యమైనదే. కాదనను. చిన్నప్పుడు తల్లిదండ్రులు చేయడం కనా చేయడం, కొంచెం పెద్దయ్యాక స్నేహితులతో పార్టీలు చేసుకోవడం జరుగుతూనే ఉంటాయి. ఇవాళ మీ పుట్టినరోజు పెద్దల ఘనంగా చేస్తున్నారు. కానీ భవిష్యత్తులో ఇంత గొప్పగా చేసుకోగలిగే స్థితిలో మీరుంటారనేది నమ్మకం ఉందా? తల్లిదండ్రుల కష్టార్జితంతో బోల్డు ఖర్చు పెట్టి పుట్టినరోజు చేసుకోవడం గొప్ప కాదు. ఆతడుల మీ పుట్టినరోజు గుర్తుపెట్టుకొని చేయగా జరిపే స్థాయికి ఎదగాలి. అంతేకాదు, ఎంత డబ్బున్న తల్లిదండ్రులున్న వాళ్లైనా మీ పుట్టినరోజు పార్టీల కి పెట్టే ఖర్చుతో అనాథలకి కడుపు నిండా అన్నం పెట్టండి. ఎంత సంతృప్తిగా ఉంటుందో!'... ఆయన మాటలు అక్షర సత్యాలు పవన్? అంతే కాదు సహాయం అన్నది మనిషి ఎంత ఉన్నతుల్ని చేస్తుందో. ఎంత మనశ్శాంతినిస్తుందో కూడా మాస్టారెంత బాగా వివరించారో. నిజంగా నా జీవితంలో మేలి మలుపు, ఆదర్శం మోహన్ రావు మాస్టారే. అందుకే మా పిల్లల పుట్టినరోజులప్పుడు అనాథాశ్రమంలో పళ్ళు, బిస్కెట్లు పంచి కాసేపు అక్కడ గడుపుతాం. దీని వల్ల పిల్లల్లో అనాథల పట్ల జాలి, స్నేహభావం కలగడమే కాకుండా తాము ఎంత అదృష్టవంతులో కూడా తెలియవస్తుంది. అందరం కొంత్కైనా ఖర్చులకి సహాయం చేయగలిగితే సొంత లాభం కొంత మానుకొని పొరుగువాడికి తోడ్పడవోయ్ అన్న మహనీయుడి మాటలు... నిజం కాదా?" ఆ చల్లని వెన్నెల్లో అదిత్య ఒత్తిచెప్పిన ఆ మాటలు అమృత గుళికల్లా తోచాయి. నేను కూడా ఇలా చేయగలిగే అవకాశాన్ని భగవంతుడు నాకు ప్రసాదించమని మనసారా కోరుకున్నాను.

ఆఫీస్‌లోకి రాగానే అంతా సందడి.. సందడి. జూనియర్ అసిస్టెంట్ అప్పారావ్ హడావిడిగా నా దగ్గరకొచ్చి అన్నాడు. "సార్! గుడ్ న్యూస్! మన అదిత్య సార్ కి ప్రమోషన్‌తో పాటు 'ఉద్యోగ రత్న' అవార్డ్ కూడా వచ్చింది."

"నిజమా? ఎప్పుడు?" ఆశ్చర్యంగా అడిగా.

"హెడ్డాఫీస్ హెడ్ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చింది సార్".

నాకు చాలా సంతోషమేసింది. అదిత్య అప్పుడే డైరెక్టర్ గారి రూం నుంచి బైటికి వచ్చాడు. వెంటనే ఆలింగనం చేసుకొని అభినందించాను. స్టాఫ్ అందరూ చుట్టుముట్టి అదిత్యకి కంగ్రాట్స్ చెప్తూ "పార్టీ ఏది?" అని హడావిడి చేశారు. మేనేజర్ గారు లంచ్ బ్రేక్ లో శనివారం సాయంత్రం ఆఫీస్ ప్రాంగణంలో సన్మాన సభ ఉంటుందని, అదిత్యకి సిఈవో ద్వారా అవార్డ్ తో సన్మానం జరుగుతుందని అనౌన్స్ చేశారు.

శనివారం ఆఫీస్ ఆవరణలో ఘనంగా ఏర్పాటయిన ఫంక్షన్‌కి స్టాఫ్ తో పాటు నగరంలో ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఎం.డి గారు మాట్లాడిన తర్వాత అదిత్యని సభకి పరిచయం చేసి కంపెనీకి అతనందిస్తున్న సేవలకి గుర్తింపుగా 'ఉద్యోగ రత్న' అవార్డ్ ఇస్తున్నట్లు కంపెనీ సెక్రెటరీ ప్రకటించారు. సీఈవో అదిత్యని పుష్పగుచ్ఛం, శాలువా, అవార్డ్ తో సన్మానించి, అభినందించారు. అతను సాధించిన ఈ విజయానికి ప్రేరణెవరో చెప్పమని కోరడంతో ఆదిత్య మైక్ ముందుకొచ్చాడు. తను చెప్పింది విని అశ్చర్యంలో మునిగిపోయా.

"ఇవాళ నా విజయానికి, ప్రమోషన్ కి నా పిల్లల భవిష్యత్తే ప్రేరణ. మీకు ఆశ్చర్యం అన్పించవచ్చు గానీ ఇది నిజం. పిల్లలిద్దరూ పెద్దవాళ్లవుతున్నారు. వాళ్ళ అవసరాలు పెరుగుతున్నాయి. రేపటి పిల్లలతో పోల్చుకొని చిన్నబోకూడదు నాకు బాధ కలుగుతుంది. వాళ్ళకి పెద్ద చదువులు చెప్పించి సమాజంలో ఉన్నతమైన హోదాలో చూడాలన్నదే నా ఆశయం.. అది నెరవేరాలంటే నాకు ప్రస్తుతం వస్తున్న జీతం సరిపోదు. ప్రమోషన్ వస్తేనే జీతం పెరిగేది. నేను మరింత కష్టపడి పని చేస్తేనే కదా ప్రమోషన్ వచ్చేది. అంతే! మేధస్సుకి పదును పెట్టుకొని పూర్తి అంకితభావంతో కష్టపడ్డాను. నా పిల్లల కి మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న కోరికే నన్ను విజయసాధనకి ప్రేరేపించింది" అంటూ అందరి అభినందనలు మధ్య ముగించాడు.

నేను అదిత్యని కౌగిలించుకొని, "ఎంత బాగా చెప్పావు ఆదీ నేనింకా నీ ప్రేరణ తల్లిదండ్రులనో, భార్య అనో, మాస్టారేనో చెబుతావ్ అనుకున్నా ఈ అందరిలో చెప్పటానికున్నా..."

నా మాట పూర్తవకుండానే, "నిజమే ఆవాళ్లే నా స్ఫూర్తి, నా వ్యక్తిత్వానికి వాళ్ళే కారణం. కానీ నా పిల్లలు నేటి తరం ప్రతినిధులు... కారణాలు ఏమైతేనేం వారెప్పుడూ దిశానిర్దేశం చేసి నన్ను విజయపథంలో నిలబెట్టారు. నేను సాధించిన విజయం కేవలం వాళ్ళవల్లే, వాళ్ళ కోసమే! నిజం" ఆనందబాష్పాలతో చెప్పాడు ఆదిత్య.

☆



పెరిగిన జల విద్యుత్ !

రాష్ట్రంలో ఈ ఏడాది అధిక వర్షాలవల్ల వ్యవసాయ రంగంలో తలెత్తిన ఇబ్బందుల వల్ల రైతాంగానికి పంటలు దెబ్బతిని నష్టం కలిగి నప్పటికీ శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, పోచంపాడు వంటి భారీ రిజర్వాయర్లలో నీటిమట్టం గణనీయంగా పెరిగిన ఫలితంగా జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్న జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చెప్పుకోదగిన రీతిలో పెరిగింది.

గత ఏడాది మే, జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఉత్పత్తి అయిన జల విద్యుత్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్ వరకూ అధిక వర్షాల వల్ల సాధ్యమైన జల విద్యుత్ ఉత్పత్తి మూడు రెట్లు ఎక్కువ. గత ఏడాది అక్టోబర్ వరకూ 1767.4 మిలియన్‌యూనిట్లు ఉత్పత్తి అయితే, ఈ ఏడాది అక్టోబర్ 25 వరకూ ఉత్పత్తి అయిన జల విద్యుత్ 4720.4 4 మిలియన్‌యూనిట్లు ఉంది. ఇది రికార్డుస్థాయి ఉత్పత్తి !

రాష్ట్రంలో జెన్‌కో ఆధ్వర్యంలో హైడల్ పవర్ ప్లాంట్లు కృష్ణ, గోదావరి నదుల నీటి ఆధారంగా పని చేస్తున్నాయి. పశ్చిమ కనుమల గుండా ప్రవహిస్తూ మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల గుండా ప్రవహిస్తూ బంగాళాఖాతంలో కలుస్తున్న కృష్ణ, గోదావరి నదుల పై జెన్‌కో హైడల్ విద్యుత్ ప్లాంట్లను నిర్వహిస్తోంది.

శ్రీశైలం కాంప్లెక్స్ వద్ద 1670 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్, నాగార్జునసాగర్ కాంప్లెక్స్ వద్ద 965.6 మెగావాట్ల సామర్థ్యంగల విద్యుత్ ప్లాంట్‌లు నడుస్తున్నాయి. శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు (పోచంపాడు) వద్ద 36 మెగావాట్లు, నిజాంసాగర్ వద్ద 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కల హైడల్ పవర్ ప్లాంట్లు నడుస్తున్నాయి.

ఇటీవల కాలంలో ఒడిషా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో వరుసగా తుఫానుల వల్ల కురిసిన వర్షాలు, పైలిన్, ఈశాన్య రుతు పవనాల ప్రభావం వల్ల కురిసిన భారీవర్షాలకు రిజర్వాయర్లలో నీటి మట్టం గణనీయంగా పెరిగినందువల్ల హైడల్ పవర్ ఉత్పత్తి అంచనాలకంటే ఎక్కువగా ఉత్పత్తి అవుతోంది. సీలేరు బేసిన్‌లో 725 మెగావాట్లు, మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం (ఒడిషా సామ్యంతో) 120 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పని చేస్తున్నాయి. తుంగభద్రా డ్యామ్ వద్ద కూడా 72 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల విద్యుత్ కేంద్రం నడుస్తోంది.

జూరాల ప్రాజెక్టు వద్ద ఆంధ్రప్రదేశ్ జెన్‌కో అప్పర్ జూరాల, లోయర్‌జూరాల పేరిట రెండు హైడల్ విద్యుత్ స్టేషన్లు నిర్వహిస్తోంది. ఇప్పటి వరకూ జెన్‌కో నిర్వహిస్తున్న జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాత్మక సామర్థ్యం 3829.36 మెగావాట్లు. సంప్రదాయ వనరులను వినియోగించుకుని జెన్‌కో తక్కువ వ్యయంతో జల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. వర్షాకాలంలో వచ్చిన వర్షపు నీరును, వరదల వల్ల వచ్చిన నీటిని జెన్‌కో ఉపయోగించుకుని జల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తికి అంతరాయం కలిగినప్పుడు, అకస్మాత్తుగా ఇబ్బందులు తలెత్తినప్పుడు రాష్ట్రంలో జెన్‌కో ఉత్పత్తి చేసిన జల విద్యుత్ పైనే ఆధార పడాల్సి వస్తోంది.

అంతేకాకుండా జెన్‌కో కాకతీయ కాల్వవద్ద ఒకటి, పోచేరు వద్ద, ఏలేరు కాల్వపై చిట్టివలస వద్ద రెండ్ ఒకటి చొప్పున మినీ హైడల్ స్టేషన్లను నిర్మించింది. వీటి ద్వారా ఉత్పత్తి అవుతున్న జల విద్యుత్‌ను స్థానికంగా ఉన్న డిస్కాంలకు సరఫరా చేస్తోంది. దీనికి తోడు జెన్‌కో ఒక మెగావాట్ సోలార్ పవర్‌ను, 2 మెగావాట్ల పవన విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. సీలేరు జల విద్యుత్ కేంద్రం వద్ద ఏడాది పొడవునా నీటి వనరుల లభ్యత కారణంగా ఏడాది పొడవునా జెన్‌కో జల విద్యుత్ ను ఉత్పత్తి చేయగలుగుతోంది. గత ఏడాది కంటే ఈ ఏడాది జల విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. గత ఏడాది 1767.4 మిలియన్‌యూనిట్లు జల విద్యుత్ ఉత్పత్తి అయితే, ప్రస్తుత సంవత్సరంలో వర్షాల వల్ల నీటి లభ్యత వల్ల పెరిగిన జల విద్యుత్ ఇప్పటి (అక్టోబర్ 25) వరకూ 4720.4 మిలియన్‌యూనిట్లు ఉత్పత్తి అయ్యింది. ఫలితంగా వచ్చే ఏడాది విద్యుత్ కొరత తగ్గుతుందని అంచనా.

- గోపాల ప్రసాద్

వివిధ హైడల్ స్టేషన్లలో జల విద్యుత్ ఉత్పత్తి వివరాలు

	పవర్ హౌస్ పేరు	వ్యవస్థాపిత సామర్థ్యం (మెగావాట్లు)	ప్రస్తుత సం॥లో ఉత్పత్తి (మిలియన్‌యూనిట్లు)
1.	మాచ్‌ఖండ్	84 మెగావాట్లు	193.0
2.	తుంగభద్రాడామ్	57.6	84.6
3.	అప్పర్ సీలేరు	240	197.6
4.	డొంకరాయి	25	57.0
5.	లోయర్ సీలేరు	460	695.0
6.	శ్రీశైలం రైట్ బ్యాంక్	900	1073.3
7.	పులిచింతల	234	244.8
8.	శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్	770	985.7
9.	నాగార్జున సాగర్	815.6	952.8
10.	నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్	90	111.6
11.	నాగార్జున సాగర్ రైట్ కెనాల్	60	67.7
12.	పోచంపాడు	36	45.4
13.	నిజాంసాగర్	10	2.5
14.	పి.ఎ.బి.ఆర్.	20	3.8
15.	సింగూర్	15	0.5
16.	సింగూర్ మినీ హై డల్	12.16	4.5
	మొత్తం	3829.36	4720.4

చిత్తూరు జిల్లాలో సి.ఎం.

18 మాసాలలో త్రాగునీరు

చిత్తూరు జిల్లాను పీడిస్తున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా తొలగించేందుకు రూ.7,200 కోట్లతో సమగ్ర త్రాగునీటి పథకాన్ని రూపొందించాము. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లా కండలేరు జలాశయం నుండి పైపులైన్ల ద్వారా తాగునీటిని జిల్లాకు తెచ్చే ప్రాజెక్టును 18 మాసాలలో పూర్తి చేసి జిల్లావాసులకు త్రాగునీటిని అందిస్తామని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



నవంబరు 20,21 తేదీలలో చిత్తూరు జిల్లాలో సి.ఎం. పర్యటించారు. ఈ సందర్భంగా నవంబరు 20న తిరుపతిలోని బర్డ్ వైద్యశాల వెనుక తాగునీటి పథకానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కడప జిల్లాలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో రూ.5,800 కోట్లతో 8,468 గ్రామాలకు, అలాగే పట్టణాలకు, అలాగే రెండో దశలో రూ.1,400 కోట్లతో 2,449 గ్రామాలకు తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి అటవీ శాఖ నుండి కూడా అవసరమైన అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి మొదట నక్కదేవరలో శ్రీసిటీ చేరుకున్నారు. అక్కడ సెజ్‌లో పలు కంపెనీలకు చెందిన వివిధ యూనిట్లను ప్రారంభించారు. అనంతరం తిరుపతి తారకరామా స్టేడియం వద్దకు విచ్చేసి రూ.30 కోట్లతో నిర్మించే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి శంకుస్థాపన చేశారు.

అక్కడి నుండి స్విమ్స్‌కు చేరుకొని రూ.182 కోట్లతో నిర్మించనున్న మహిళా వైద్యశాలకు, రూ.3 కోట్లతో నిర్మించే మహిళా విశ్వవిద్యాలయ సైన్స్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశారు. రూ.1.55 కోట్లతో నిర్మించిన వేద్యమా ఎంపోరియం భవనాన్ని, రూ.75 లక్షలతో నిర్మించిన వేద్యమా అతిథి గృహాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి పార్థసారథి, జిల్లా మంత్రి గల్లా అరుణకుమారి, జిల్లా కలెక్టరు కె.రాంగోపాల్, జాయింట్ కలెక్టరు పి.బసంత్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

– టి. జయలక్ష్మి, చిత్తూరు

జిల్లాల నుంచి...

3 టిఫిన్లు, 6 బజ్జీలు !

అది ఓ చిన్న హోటల్.

ఉదయం వేడి వేడి టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం నోరూరించే బజ్జీలు... సిద్ధంగా ఉంటాయి. ఈ హోటల్ వ్యాపారం అటు వినియోగదారులు ఆకలి తీర్చడంతో పాటు, హోటల్ నిర్వాహకులకు కూడా లాభసాటిగా ఉంది.

ఎస్. లక్ష్మీదేవి (బి.సి.) మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉంటూ 'పసుపు మహిళా పొదుపు సంఘం' లో చేరింది. గత ఆరు సంవత్సరాలుగా ఈ సంఘానికి లీడర్‌గా వ్యవహరిస్తోంది. సంఘంలో తీసుకొన్న రుణం కేవలం కుటుంబ



అవసరాలకే సరిపోయేది. కానీ, ఏదో ఒక స్థిరమైన ఆదాయ వనరు ఏర్పాటు చేసుకోవాలని భావించి లక్ష్మీదేవి 'మెప్మా' అధికారులను సంప్రదించింది.

అంతే... ఆమె జీవనశైలే మారిపోయింది.

పట్టణ స్వయం ఉపాధి పథకం క్రింద యూనియన్ బ్యాంకు ద్వారా 50 వేల రూపాయల రుణం లభించింది. ఈ మొత్తంతో మదనపల్లిలోని దేవేంద్రనగర్‌లో ఓ చిన్నగది అద్దెకు తీసుకొని హోటల్ వ్యాపారం ప్రారంభించింది.

"గతంలో మగ్గాలలో కూలి పనికి వెళ్లేదానిని, ఆ సంపాదనతో కుటుంబం గడిచేది కాదు. ఇప్పుడు హోటల్ వ్యాపారం బాగానే సాగుతోంది. నా భర్త కూడా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ప్రస్తుతం అప్పు వాయిదా పోను నెలకి 5 వేల రూపాయల వరకూ లాభం వస్తోంది" అని శ్రీమతి లక్ష్మీదేవి తెలిపింది.

"మా పెద్దమ్మాయిని బి.కాం చదివిస్తున్నాం. బాబు 10వ తరగతి చదువుతున్నాడు. ప్రభుత్వ సహకారంతో మాకు ఒక స్థిరమైన ఆదాయం లభిస్తోంది" అని లక్ష్మీదేవి ఆనందం వ్యక్తం చేస్తోంది.

పట్టణ ప్రాంతంలోని పేద మహిళలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో 'పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ' (మెప్మా) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోంది. ఈ పథకాలు లక్ష్మీదేవి వంటి ఎందరో మహిళల కుటుంబాలలో ఆనందం వెలుగులు నింపుతున్నాయి.

చిత్తూరు జిల్లాలో 'మెప్మా' ఆధ్వర్యంలో అక్టోబరు మాసాంతం వరకూ 1,10,422 మంది సభ్యులుగల 12,461 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. ఒకప్పుడు ఎలాంటి జీవనాధారం లేక దుర్భర జీవనం గడిపిన తాము 'మెప్మా' వల్ల స్థిరమైన ఆదాయం పొందుతూ, ఆనందంగా జీవించగలుగుతున్నామని ఈ సంఘాల సభ్యులు తెలిపారు.

– బి. పద్మజ, మదనపల్లి

తెలుగు పలుకుబడులు-17

తరచుగా కనబడే అపభ్రంశాలు

★ *ఐపోయిన ప్రధానం కాదు ఐపోయిన ప్రదానం:*
ప్రధానం అంటే ముఖ్యం అని అర్థం. ప్రదానం చేశారంటే ఇచ్చారని భావం. ప్రధానపు పుంగవం కాదది ప్రదానపు పుంగవం.

★ *జాగ్రత్తో భయం నాస్తి :*
జాగ్రత్తగా వుంటే భయం వుండదు. అని అర్థంతో సహా తప్పు. 'జాగ్రతో భయం నాస్తి' సరైనది. జాగ్రతం అంటే మెలకువ. జాగ్రత దశయం మంటే మేలొల్లటం. సదా అప్రమత్తంగా వుంటే భయం వుండదని భావం.



★ *గర్భాదానం కాదు గర్భాధానం:*
చాలామంది ఆ పదం వినగానే గర్భాన్ని దానం చేయడమని భావిస్తారు. గర్భ -ఆధానం గాని దానం కాదు. అంటే గర్భములో వుంచుట అని అర్థం. హిందీలో ఇప్పు పుష్పకోదాన్ని 'ఆధాన్ ప్రదాన్' అంటారు.

★ *సరస్వతి విద్యా నికేతన్ :*
'ఉత్తమ విద్యకి' అని బయట బోర్డు వుంటుంది. సరస్వతి కాదు కదా ఆమె సరస్వతి. ఇటీవల 'విద్యార్థుల' అని తరచు వినిపిస్తోంది. 'విద్యా బోధన' కూడా. 'విద్యకి వత్తుందిపు తెలుగులో తప్పు. ☆

చక్కెర కేళి

శ్రీకృష్ణలో మన ఇంగ్లీషు మొదలవుతుంది. పంచారం అంటే రుచి తగ్గుతుందా ? నూని పోయి అంటారే వచ్చింది. "చమురు వల్ల తగలక వారూ ఎందిపోయారు" - ఇది అమ్మలక్కల భాష. దేశి చమురు బాగోతం - ఒక సామెత. పూర్వం వీధి భాగవతం అందరికీ అంటే వినోదం. గ్రామాల్లో ఆలయ ప్రాంగణంలో, వీధి కూడలిలో వీటిని ప్రదర్శించేవారు.

రాత్రి వేళ ప్రదర్శించే భాగవతానికి దివిటీలే వెలుగు. కాగడాలు కూడా. వీటికి ఇద్దిబ్బ తిరిగి నూనెని సేకరించే వారు. అలా కాకుండా వారే నూనె కూడా వదిలించుకుంటే మొత్తానికి నష్టం. అలాంటి సందర్భాలకు ఒక సామెతలా "దేశి చమురు బాగోతం" వచ్చింది. ఇప్పుడు మనం 'హెలిన్ని బ్యాగ్ చేశారు, కంపోజ్ చేశారు' అంటున్నాం. కొన్నాళ్ళ క్రితం బాకీలు కట్టారు, ఫలితి కూర్చారు. పెట్టి లేదా పదుగ కట్టారు అంటుండేవారు.

ఇప్పుడు ఇది పొట్లా పెంచుకీలో లేదు. స్వరపరిచారు అనడం స్వరకల్పనడం పరిపాటి. కొందరు ఆంధ్ర ప్రధానం నుంచి బయట పడలేక మాతృభాషని వదులుకోలేక తంటాలు పడుతుంటారు. పొలర్ హిట్, పేపర్ కాగితం, ఇంకనిరా బాలిటీ మద్య్ల తినకట.

బుక్ అనే ఇంగ్లీష్ మాట తెలుగు నోట బొక్కు అయింది. బొక్కు, బొక్కుల భ్రాంతాల్లో నేటికీ వినిపిస్తుంది.

ఒకప్పుడు సభ, సదస్సు, సమావేశం. కాని యిప్పుడు మీటింగ్ మాత్రమే వాడుకలో వుంది. ఇతర భాషా పదాలు వాడచ్చు కాని అన్ని వేళలా అవసరం లేదు. ఇక యింట్లోకి వస్తే డైస్, చట్నీ, కర్రీ, వాటర్, ప్లేట్, స్పూన్, డైనింగ్ టేబుల్, పికిల్ వగైరా వినిపిస్తాయి. అన్నం, పెరుగు, చెంబు పచ్చడి కనిపిస్తాయి గాని వినిపించవు. వడ్డించడం, మారు వడ్డించడం ఒకప్పటి తెలుగు మాటలు. వడ్డన కలపడం లేదు. వడ్డన కలపండి. ఒకనాడు బంతి భోజనాల వేళ వినిపించేవి. ఇప్పుడు బంతి భోజనాలు ఇంగ్లీషులోకి తర్జుమా అయి బఫేలైనాయి. సెల్ఫ్ సర్వీస్! గొప్ప సంస్కృతి అనుకుని టాటా, బై బై లు నేర్పాం. కాని వెళ్లొస్తా, మళ్లీ వస్తా, అయితే ఇయలు చేరుతా లాంటి మాటలు శుభప్రదంగా వుంటాయి. 'వెళ్తా, వెళ్తున్నా' మాటలు నిషేధం. పెద్ద వాళ్ళు అలా అనకూడదని సవరించేవారు. ఇప్పుడు 'సీయూ' అంటున్నారు. ప్రతి సంస్కృతి మంచిదే. అన్ని భాషలూ గొప్పవే. కాని మన భాష మనకి ఎక్కువ గొప్ప. మన భాషలో మాట్లాడడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడం.

-సంపాదకులు

ఇతర భాషల్ని కల్తీ చేశాం. మన తెలుగుని కూడా కల్తీ చేశాం. పదేలో వేరే వంగడం కల్తీ అయితే దాన్ని 'కేళి' అంటారు.

"కేళి వుంది. పళ్ళే నీరు చిత్తరానికి యా ధాన్యం పనికి రాదు" అంటారు. అంటే కల్తీ వుందని అర్థం. కేళి అంటే ఆట అని కూడా అర్థం. కుంభమేళా (మనం చదివిన), కేళీ విలాసం మనకు తెలిసినదే. చక్కెర కేళి పుత్తమ జాతి అరటి పండు. దీనికి మూలం శర్కర కదళి. కదళి అంటే అరటి. శంధ శర్కర అంటే పటిక బెల్లం. బ్రహ్మ ఇది చక్కెర కేళి అయి మన కోసమే ప్రత్యేకంగా పోటేందిస్తుంది. ☆

పొడుపు

పిల్ల తాగే పెట్ట, సగానికి పిల్ల ఏమిటది ?

విడుపు

గాజు బుడ్డి

తెలుగు పలుకుబడులు-17

నామధేయాలు

ఒకప్పుడు మన పేర్లకు ఒక ప్రత్యేకత వుండేది. దేవుళ్ల పేర్లు, పెద్దల పేర్లు, మొక్కుబడి పేర్లు పెట్టుకునే వారు. శివయ్య, కృష్ణయ్య, ఐనవయ్య, వెంకయ్య లాంటివి వినిపించేవి. తలుపులయ్య, ఐనవయ్య - ఇవే తర్వాత తరానికి వెళ్లేవి. కింద తరాల క్రితం ఇలా హొదయికి మారింది. ఆకాష్, ఆనవ్ లాంటి కొత్త పేర్లు వచ్చాయి.



కొత్తదనం బాగానే వుంటుంది కాని ఇంత తెలిసి తెలియక పెట్టి తంటా తెచ్చే ప్రమాదముంది. అందంగా అర్థవంతంగా వుంటే మంచిదే. ప్రపంచ సాహిత్యంలో గరిక, పదాళ్ళు లాంటి కొత్త పేర్లు వినిపిస్తాయి. ఆ మధ్య ఒక చిన్న పిల్లని పేరడిగితే - "ఆర్జిక" అని చెప్పింది. అర్జితం అంటే తర్పణం అని అర్థం. ఇలాంటివి కొంచెం ఇబ్బందికరంగా వుంటాయి.

మహాకవుల పేర్లు, మహానీయుల పేర్లు తమ పిల్లలకు పెట్టి ధన్యులైన వారున్నారు. చిన్నయ సూరి, వేమన, నన్నయ పేర్లు తమ పిల్లలకు పెట్టుకుని నిత్యం ఆ పేర్లని స్మరిస్తున్న వారున్నారు. అమెరికాలో వుంటూ తెలుగుని అమితంగా ఇష్టపడే డాక్టర్ ఆంపాల రాదన ఇద్దరు పిల్లలు - నన్నయ మరియు వేమన. వారి ఆశయానికి తమ జీవితమంతా వందించుకున్న ఆ తల్లిదండ్రులు నిజంగా ధన్యులు. ☆

మనవి

భాష, సంస్కృతి, సంప్రదాయం ముప్పేటగా అల్లుకున్న పూలజడ. భాషని సంపన్నం చేయడానికి సంస్కృతీ సంప్రదాయాలు దోహదం చేస్తాయి. పండుగలు, పబ్బాలు, వేడుకలు, అన్నీ కలిస్తే సంప్రదాయం. వేష భాషలు సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. అలనాటి ఎంకి పాటల్లో సరికొత్త తెలుగు పదాలే కాదు తెలుగు సంస్కృతి గుబాళిస్తుంది. "ఎలుతురంతా మేను ఏటు సెయుదోంది" అనే ఒక్క వాక్యం చాలు - నిలువెత్తు సాక్ష్యం.

మన తెలుగు కోసం మనం నడుపుకుంటున్న యీ శీర్షికను తలొక మాటతో సంపన్నం చేయండి.

ఎడిటర్, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక, సమాచార భవన్, ఏ.సి. గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ - 500 028

వసంతం!



మనసుంటాలో గారి వ్యాకరణంలోంచి కూడా చక్కని హాస్యాన్ని సృష్టించ వచ్చని మన పూర్వులు నిరూపించారు.

రాధాకృష్ణ (పాటు గుడి వారి) నాటకంలో ఒక సందర్భం వుంది. అప్పుడు శ్రీ కృష్ణుని చెలికాడు వసంతకుడు అంటాడు :

"స్వామీ ! ఉంగరము నాకు ధరించి, ముద్దు ఆమె కొసంగి, ఆ గాగరము మాత్రము నాకు దయ చేసితిరి"

ముద్దు - ఉంగరము కలిస్తే ముద్దుటుంగరము కదా అవుతుంది. అది రెండూ ఇచ్చి కాగా మిగిలేది ఉంగాగము మాత్రమే. వసంతకుని నిష్ఠూరం ఎంతో గమ్యం. ఇదే తెలుగు భాష సౌందర్యం.

- శ్రీ

రెక్క వాలిందిరోయ్!

ఆంగ్లేయులు పాలనా కాలంలోనే భారతదేశానికి రైలు మార్గాలూ, రైళ్ళు వచ్చాయి. అంతకు పూర్వం లేవు కదా ! స్టేషన్‌కు రైలు వచ్చేటప్పుడు, స్టేషన్ నుంచి రైలు బయలుదేరేటప్పుడు, ప్రయాణీకులకు సూచనగా సిగ్నలు పడుతూ ఉండేవి. 'రైలు'- 'సిగ్నలు' అవి ఇంగ్లీషు పదాలు. వాటికి వాడుకలో తెలుగు పదాలు వున్నాయి.

రైలును అప్పు తెలుగులో 'పొగబండి' అనేవారు. మరి సిగ్నల్ నో ? 'భూమతికెట ఆగమన నిర్గమన సూచికామంత్రం' అని కొందరు సంస్కృత పండితులు అన్నారు గానీ, అది ఎవ్వరికీ తొందరగా అర్థం కాదు. దానికంటే 'సిగ్నలు పడింది' అని వాడుకుంటేనే మంచిది.

కానీ, పూర్వం ఆంధ్రప్రదేశ్‌లో పల్లెల్లో చదువురాని పామరులు ఒకరితో ఒకరు "ఒరేయ్ ! రెక్కవాలిందిరోయ్ !" అనే వారు- రైలు వస్తోంది అనడానికి గుర్తుగా. సిగ్నలు పక్షి రెక్కలాగ ఉంటుంది. 'రెక్క వాలింది' అన్న దేశీయమైన తెలుగు పదాన్ని 'సిగ్నలు పడింది' అనడానికి బదులుగా నేడు ప్రజలు ఎందుకు వాడరు ? అలా వాడేలా చేసేటందుకు ఆ పదాన్ని ఎందుకు వ్యాప్తి చేయము? ఈ పదం 'ప్రజల భాష' కాదా ?

- డా. రామడుగు వెంకటేశ్వరశర్మ, గుంటూరు

నడుస్తున్న చరిత్ర



అవార్డులు - రివార్డులు

* భారత్‌లో పర్యావరణ మార్పు సమస్య నివారణకు కృషి చేస్తున్నందుకుగాను భారత మహిళ ప్రీతి రాజగోపాలన్‌కు ఈ ఏడాది కామన్‌వెల్త్ యూత్ అవార్డు ప్రకటించారు.
* అస్థిర ధరలపై అవగాహన కలిగించే విధానాన్ని రూపొందించినందుకు అమెరికా ఆర్థికవేత్తలు యుజీన్ ఫామా, లార్స్‌పీటర్ హాన్సన్, రాబర్ట్ షిల్లర్‌లకు అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటించారు.
* న్యూజిలాండ్‌కు చెందిన ఎలనార్ కాటన్ (28)కు 2013 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్ ప్రకటించారు. ఆమె రాసిన 'ద ల్యూమినరీస్' అనే నవలకు ఈ బహుమతి లభించింది.
* హర్యానాలోని ఫరీదాబాద్‌కు చెందిన శ్రీష్టిరాణా (21) ఆసియా పసిఫిక్ వరల్డ్ -2013గా ఎంపికైంది. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన మెరియం జార్జ్ రెండో స్థానం, కజకిస్థాన్‌కు చెందిన ఎవజెనియా క్లిమన మూడో స్థానంలో నిలిచారు.
* ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ 2012 సంవత్సరపు ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత అవార్డును స్వీకరించారు.
* ఢిల్లీ మెట్రో మాజీ సంచాలకుడు, మాజీ ఎం.డి.ఇ. శ్రీధరన్‌కు ప్రతిష్ఠాత్మక 'ఆర్డర్ ఆఫ్ ద రైజింగ్ సన్, గోల్డ్ అండ్ సిల్వర్ స్టార్' పురస్కారాన్ని జపాన్ ప్రదానం చేసింది.

నియామకాలు

✔ రైల్వేబోర్డు ఛైర్మన్‌గా అరుణేంద్ర కుమార్ నియమితులయ్యారు. పదవీవిరమణ చేసిన వినయ్ మిట్టల్ స్థానంలో ఆయనను ప్రభుత్వం నియమించింది.

✔ ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ డైరెక్టర్ జనరల్‌గా అస్సాం - మేఘాలయ క్యాడర్ ఐపీఎస్ అధికారి సుభాష్ గోస్వామి నియమితులయ్యారు. ఆయన 1977 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి.

✔ భారత వైమానిక దళం కొత్త అధిపతిగా ఎయిర్ మార్షల్ అరూప్ రాహా అక్టోబర్ 29న నియమితులయ్యారు. ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ ఎన్ఏకే బ్రౌన్ డిసెంబర్ 31న పదవీవిరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన అరూప్‌రాహా మూడేళ్లపాటు ఆ పదవిలో కొనసాగుతారు.

✔ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ వేగ సూరి అప్పారావు ప్రమాణం చేశారు.

రాష్ట్రీయం

☞ రాష్ట్రంలో మరో 10 లేదా 11 చిన్నస్థాయి విమానాశ్రయాలు రానున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే వీటిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కరీంనగర్ జిల్లాలో హుజూరాబాద్ లేదా బసంత్‌నగర్, ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం లేదా సత్తుపల్లి, కడప జిల్లాలో బద్వేల్ లేదా పులివెందుల, గుంటూరు జిల్లాలో బాపట్ల, ప్రకాశం జిల్లాలో అద్దంకి లేదా మార్కాపురం, కృష్ణాజిల్లాలో నందిగామ, నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, అనంతపురం జిల్లాలో తాడిపత్రి లేదా గుంతకల్, మెదక్ జిల్లాలో జహీరాబాద్ ఏర్పాటు చేయనున్నారు.

☞ పంచాయతీ స్థాయిలో ఏటా నాలుగు పర్యాయాలు గ్రామసభల్ని తప్పనిసరిగా నిర్వహించాలని తీర్మానించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

☞ రాష్ట్రంలో ఈ - మార్కెట్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు మార్గం సుగమం అయింది. ఈమేరకు ఐదు చోట్ల ఈ - మార్కెట్ల ఏర్పాటుకు జాతీయ కమోడిటీ, డెరివేటివ్, స్పాట్ ఎక్స్ఛేంజికి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

జాతీయం

❖ నౌకాదళానికి చెందిన రెండో సముద్రతీర గస్తీనౌక ఐఎన్ఎస్ సునయనను కోచిలో ప్రారంభించారు. నౌకాదళ పెట్రోలింగ్, నిఘా అవసరాలకు దీనిని వినియోగిస్తారు. ఇది 25 నాట్ల వేగంతో ప్రయాణిస్తుంది.

❖ 2013-14 ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధి రేటు 4.7 శాతమని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.

❖ రాజకీయ జోక్యం నుంచి అధికారులను కాపాడాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 31న ప్రభుత్వాలను ఆదేశించింది.

❖ రిజర్వ్‌బ్యాంకు వడ్డీ రేట్లను 0.25 శాతం పాయింట్లు పెంచింది. దీనితో బ్యాంకులు రిజర్వ్‌బ్యాంకు నుంచి తీసుకునే స్వల్పకాలిక రుణాలపై చెల్లించే రేటు (రెపోరేటు) 7.50 శాతం నుంచి 7.75 శాతానికి పెరిగింది.

❖ పన్నెండో పంచవర్ష ప్రణాళికలో మౌలానా ఆజాద్ విద్యానిధి కార్పస్ ఫండ్‌ను రూ. 750 కోట్ల నుంచి రూ. 1250 కోట్లకు పెంచడానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

డిసెంబర్ నెలలో ముఖ్యమైన రోజులు

1	ప్రపంచ ఎయిడ్స్ దినం
2	భోపాల్ గ్యాస్ దుర్ఘటన దినం
4	భారత నౌకాదళ దినోత్సవం
5	రాజ్యాంగ దినం
10	మానవ హక్కుల దినోత్సవం
11	యూనిసెఫ్ దినోత్సవం
14	'శక్తి' సంరక్షణ దినోత్సవం
23	కిసాన్ దివస్ (రైతుల దినోత్సవం)

అంతర్జాతీయం

○ ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వానికి భారత్‌కు మద్దతిస్తున్నట్లు 'హంగేరీ' దేశ ప్రభుత్వం ప్రకటించింది. అలాగే జల సంబంధ, రసాయన ఆయుధ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, సంప్రదాయ వైద్యం, కళలు, సాంస్కృతిక రక్షణ భద్రతా రంగాల్లో సహకారానికి ఇరు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

○ ఇంటర్నెట్‌ను అనుసంధానం చేసే కొత్త విధానం లై - ఫైని చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది వైఫైకి ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. ఈ కొత్త విధానంలో కాంతికోసం ఉపయోగించే బల్బు ద్వారా ఇంటర్నెట్ సంకేతాలను పంపుతారు.

○ భద్రతా మండలికి ఐదు తాత్కాలిక సభ్య దేశాలను ఐక్యరాజ్య సమితి ఎంపిక చేసింది. వీటిలో 'చాడ్', 'చిలీ', 'లిథువేనియా', 'నైజీరియా', 'సౌదీ అరేబియా' దేశాలున్నాయి.

○ భారత్ - రష్యా దేశాల బ్రాడ్ కాస్టింగ్ రంగంలో సహకరించుకునే ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి.

- ప్రపంచంలో తొలిసారి రెండు ఖండాలను కలుపుతూ నిర్మించిన సముద్ర గర్భ సొరంగ రైలు మార్గాన్ని 'టర్కీ' అక్టోబర్ 29న ప్రారంభించింది. యూరప్ ఆసియాలను కలిపే 13.6 కి.మీ మార్గాన్ని బాస్పరస్ జల సంధికి 60 మీటర్ల లోతులో నిర్మించారు. ఇది సముద్ర మట్టానికి 1.4 కి.మీ. దిగువన ఉంటుంది. ఇది నల్ల సముద్రాన్ని మర్మరా సముద్రంతో కలుపుతోంది. ఈ మార్గానికి 'మర్మరే'గా పేరు పెట్టారు.
- పాకిస్తాన్ తాలిబన్ అధినేత హకీముల్లా మెహసూద్ అమెరికా డ్రోన్ విమానదాడిలో మరణించారు.
- పాకిస్తాన్ జానపదగాయని రేష్మా (66) లాహోర్‌లో నవంబర్3న మరణించారు. ఆమె పాక్, భారత్ సినిమాల్లో అనేక పాటలు పాడారు. సుభాష్ ఘాయ్ నిర్మించిన 'హీరో' చిత్రంలో పాడిన 'లంబీ జుదాయీ' అనేది బాగా ప్రాచుర్యం తెచ్చి పెట్టింది.
- పాక్ తాలిబన్ కొత్త అధ్యక్షుడిగా ముల్లా ఫజలుల్లా ఎంపికయ్యారు.
- గృహ నిర్బంధంలో గడుపుతున్న పాక్ మాజీ అధ్యక్షుడు ముషారఫ్ విడుదలయ్యారు.

వార్తలు - విశేషాలు

- సుప్రసిద్ధ రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ (89) హైదరాబాద్‌లో అక్టోబర్ 18న కన్నుమూశారు. కృష్ణాజిల్లా నందిగామ తాలూకా మొగులూరులో 1927 జూలై 5న జన్మించిన ఆయన దాదాపు 43 పిల్లల కథలు, 17 నవలలు, 11 సాహిత్య గ్రంథాలు, 33 [illegible] కథలను రాశారు. 1968,1983 సంవత్సరాల్లో రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డులు, 1987లో సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు, భారతీయ భాషా పరిషత్ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వంటి అనేక పురస్కారాలు ఆయనను వరించాయి. 2012 సంవత్సరానికి ఆయన రాసిన పాకుడు రాళ్ళకు జ్ఞానపీఠ్ అవార్డు దక్కింది.
- శిక్షకు గురైన రాజ్యసభ సభ్యుడు రషీద్ మసూద్ తన సభ్యత్వాన్ని కోల్పోయారు. శిక్ష వల్ల పదవి కోల్పోయిన తొలి ప్రజా ప్రతినిధి ఆయన. మసూద్‌కు ఎంబీబీఎస్ సీటు కేసులో ఢిల్లీ కోర్టు నాలుగేళ్ళ జైలు శిక్ష విధించింది.
- ఫార్చ్యూన్ మ్యాగజైన్ రూపొందించిన అంతర్జాతీయ అగ్రశ్రేణి 50 మహిళా వ్యాపార వేత్తల జాబితాలో మనదేశానికి చెందిన నలుగురు మహిళలు స్థానం సంపాదించారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన వ్యాపార మహిళల జాబితాలో ఐసిఐసిఐ బ్యాంక్ సీఈవో చందాకొచర్ నాలుగోస్థానంలో నిలిచారు.
- గుజరాత్‌లోని నర్మదాడ్యామ్ సమీపంలో భారత్ మొదటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ విగ్రహ నిర్మాణానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. ఇది ప్రపంచంలో అత్యంత ఎత్తైన స్మృతి చిహ్నం కానుంది. స్టాట్యూ ఆఫ్ యూనిటీగా పేరుపెట్టిన ఈ విగ్రహం ఎత్తు 182 మీటర్లు (597 అడుగులు) 40 నెలల్లో పూర్తి చేసే ఈ విగ్రహాన్ని సర్దార్ సరోవర్ డ్యామ్‌కు 3.32 కి.మీ. దిగువ ప్రాంతంలో సాధుబేట వద్ద ఏర్పాటు చేస్తున్నారు.
- సుప్రసిద్ధ హాస్యనటుడు ఏవీఎస్ కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా అస్వస్థతతో ఉన్నారు. వందలాది సినిమాల్లో ఆయన నటించారు.
- శరీర హెచ్చరిక వ్యవస్థ ప్రమేయం కాకుండా హెచ్ఐవి కణాల లోపల దాక్కోవడానికి తోడ్పడుతున్న పొరను శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది హెచ్ఐవి / ఎయిడ్స్‌కు కొత్త చికిత్సలను రూపొందించడానికి, ప్రస్తుత చికిత్సలను మరింత మెరుగు పరచడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.
- మన దేశ తొలి సెలబ్రిటీ కుక్ తర్లా దలాల్ (77) నవంబర్ 6న గుండెపోటుతో మరణించారు. శాఖాహారంలో వేల కొలది వంటకాలను ఆమె పరిచయం చేశారు. 100కు పైగా పుస్తకాలు రాశారు.

ప్రార్థన

ఆటబొమ్మలకు స్నానాలు చేయించి
కొత్త బట్టలు తొడిగి ముస్తాబు చేసి
అద్దాల అలమరాల్లో భద్రపరచి
మురిసిపోతూ... మీరు !

అన్నదిన్నన వాళ్ళను
ఈసడింపుగా చూస్తూ...
ఊరవతల ఓల్డేజ్‌హోంల్లో చేర్పించి
చేతులు దులుపుకుని
సంబరపడుతూ... మీరు !

అమ్మను మరచి
బొమ్మను ప్రేమించే
మీ విషసంస్కృతి నాశనమైపోవాలని
మిమ్మల్ని శపించడానికి
ఆ బ్రహ్మకు మించిన శక్తి నాకివ్వాలని
మా అమ్మను ప్రార్థిస్తున్నా...
మీరంతా మారి ప్రేమికులవ్వాలని !

- మోహనకృష్ణ రాజా

క్రీడలు

- టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌ల నుండి భారత్ బ్యాట్స్‌మన్ సచిన్ టెండూల్కర్ విరమించుకున్నారు. అక్టోబర్ 30న హర్యానాతో ముగిసిన రంజీ మ్యాచ్ సందర్భంగా ఆయన ఈ విషయం ప్రకటించారు. మొత్తం తన కెరీర్‌లో 200 టెస్ట్ మ్యాచ్‌లు సచిన్ ఆడారు.
- డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో చైనాకు చెందిన చెన్‌లాంగ్ విజేతగా నిలిచారు.
- పారిస్ మాస్టర్స్ టెన్నిస్ టైటిల్‌ను నొవాక్ జకోవిచ్ (సెర్బియా) గెలుచుకున్నారు. పారిస్‌లో నవంబర్ 3న జరిగిన ఫైనల్స్‌లో ఆయన స్పెయిన్‌కు చెందిన డేవిడ్ ఫెర్రర్‌ను ఓడించారు.
- భారత హాకీ జట్టు కోచ్‌గా ఆస్ట్రేలియాకు చెందిన టెర్రీ వాల్ష్ నియమితులయ్యారు. 1990లో కోచింగ్ కెరీర్ ప్రారంభించిన ఆయన మలేషియా, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ జట్ల ప్రధాన కోచ్‌గా పనిచేశారు.
- ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 3-2 తేడాతో గెలుచుకుంది. మొత్తం ఏడు మ్యాచ్‌ల్లో రెండు మ్యాచ్‌లు వర్షం వల్ల రద్దయ్యాయి. చివరిదైన బెంగళూరు మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచి సిరీస్‌ను దక్కించుకుంది.
- స్టాక్‌హోమ్ ఓపెన్ టెన్నిస్ టైటిల్‌ను బల్గేరియాకు చెందిన గ్రిగోర్ డిమిత్రోవ్ గెలుచుకున్నారు.
- దులీప్ ట్రోఫీ విజేతలుగా నార్త్, సౌత్ జోన్లను సంయుక్తంగా ప్రకటించారు. 'కోచి'లో జరిగిన ఐదు రోజుల మ్యాచ్ అక్టోబర్ 21న వర్షం వల్ల ఆగిపోవడంతో ఫైనల్‌కు చేరిన ఇరుజట్లు విజేతలుగా నిలిచాయి.
- 18వ ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఐదు పతకాలు సాధించి రెండో స్థానంలో నిలిచింది. రికర్వ్ విభాగంలో అతను దాస్, దీపికా కుమారితో కూడిన మిక్స్‌డ్ టీం దక్షిణకొరియాను ఓడించి స్వర్ణం సాధించింది. కాంపౌండ్ ఆర్చరీలో భారత పురుషుల జట్టు దక్షిణకొరియాను ఓడించి స్వర్ణం సాధించింది.
- రుమేనియాకు చెందిన సిమోనా హాలెప్ క్రెమ్లిన్ కప్ టెన్నిస్ టైటిల్ గెలుచుకుంది.
- భారత్ స్క్వాష్ క్రీడాకారిణి దీపికా పల్లికల్ మకావ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుంది.
- ఇండియన్ ఓపెన్ గోల్ఫ్ టోర్నమెంట్ టైటిల్‌ను చైనాకు చెందిన లింగ్ జాన్ వాంగ్ గెలుచుకున్నారు.
- వన్డేల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా విరాట్‌కోహ్లి రికార్డు సాధించారు. జైపూర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో మ్యాచ్‌లో 52 బంతుల్లో 100 పరుగులు చేసి రికార్డు నెలకొల్పారు.

- వాసరి మల్లప్రసాద్



పిల్లల్లో ఆనందం పరవళ్ళు త్రొక్కిన వేళ ...

అది ఒక కేరింతల జలపాతం!

తేనె తేనె ఐన్నే పిల్లల నవ్వులతో .....

పరిమళభరితం

రంగు రంగుల దుస్తులు!

చెంగు చెంగున గంతులు

అందరి పెదవులపైనా చిరునవ్వులు

హృదయోల్లాస ఆనంద లహరులు!!

కవిత్వం కాదు. అంతమంది పిల్లల్ని ఒకచోట కలుసుకుంటే ఎవరి మనస్సైనా పులకించిపోతుంది.

అది ఒక అద్భుతమైన పండగ. 18వ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవ వేదిక.

7 రోజులు

13 థియేటర్లు

48 దేశాలు

200 సినిమాలు

1,50,000 మంది వీక్షకులు - ప్రధానోద్దేశ్యంగా అంగరంగ వైభోగంగా 18వ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నవంబరు 14 న ప్రారంభమైంది.

[illegible]

[illegible]



ఈ 'బంగారు పిచుగు' విజేతతో మంత్రి శ్రీమతి డి.కె. అరుణ, గవర్నర్ సతీమణి శ్రీమతి విమల, గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్, సినీనటుడు పవన్‌కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె. మహంతి [illegible] (MD, APFTTDC) శ్రీ ఎం. [illegible]

[illegible]

బంగారు ఏనుగు అవార్డుల చిత్రాలు

అంతర్జాతీయ లైవ్ యాక్షన్ కథా చిత్రాల విభాగం జ్యూరీ ఎంపిక చేసిన ఉత్తమ చిత్రాలు

ఉత్తమ కథా చిత్రం	'[illegible]' (నెదర్లాండ్స్) నిర్మాత: [illegible] దర్శకుడు: [illegible] బంగారు ఏనుగు జ్ఞాపిక. రెండు లక్షల రూపాయలు, ప్రశంసా పత్రం.
ద్వితీయ ఉత్తమ కథా చిత్రం	'ద [illegible] ఆఫ్ ద [illegible]' నిర్మాత: [illegible] దర్శకుడు: [illegible] బంగారు ఏనుగు పతకం. లక్ష రూపాయలు, ప్రశంసా పత్రం.
ఉత్తమ కథా చిత్రం దర్శకుడు	'[illegible]' ([illegible]) బంగారు ఏనుగు జ్ఞాపిక, లక్షన్నర రూపాయలు, ప్రశంసా పత్రం
ఉత్తమ కథా చిత్రం స్క్రిప్టు	'ద [illegible]' ([illegible]) బంగారు ఏనుగు జ్ఞాపిక. లక్ష [illegible] రూపాయలు, ప్రశంసాపత్రం.
ఉత్తమ కథాచిత్రం బాలలజ్యూరీ	'ద [illegible] ఆఫ్ ద [illegible]' ([illegible]) నిర్మాత: [illegible] దర్శకుడు: [illegible] బంగారు ఏనుగు జ్ఞాపిక. [illegible] రూపాయలు
బాలల జ్యూరీ ప్రత్యేక గుర్తింపు [illegible]	'[illegible]' ([illegible]) [illegible]
బాలల జ్యూరీ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన చిత్రం	'[illegible]' దర్శకుడు: [illegible] నిర్మాత: [illegible] [illegible] బంగారు ఏనుగు, ప్రశంసా పత్రం.

అంతర్జాతీయ బాలల లఘు చిత్రాల విభాగం జ్యూరీ ఎంపిక చేసిన చిత్రాలు

ఉత్తమ లఘు చిత్రం	'[illegible]' ([illegible]) దర్శకుడు: [illegible] నిర్మాత: [illegible] బంగారు ఏనుగు జ్ఞాపిక, లక్ష రూపాయలు ప్రశంసా పత్రం
ద్వితీయ ఉత్తమ లఘు చిత్రం	'[illegible]' ([illegible]) నిర్మాత, దర్శకుడు: [illegible]
ఉత్తమ లఘు చిత్రం బాలల జ్యూరీ	'[illegible]' ([illegible]) దర్శకనిర్మాతలు: [illegible]
ప్రత్యేక గుర్తింపుపొందిన లఘుచిత్రం	'[illegible]' ([illegible]) దర్శకుడు: [illegible] నిర్మాత: [illegible]

అంతర్జాతీయ యానిమేషన్ విభాగం జ్యూరీ ఎంపిక చేసిన చిత్రాలు

ఉత్తమ కథా చిత్రం	'[illegible]' ([illegible]) నిర్మాత: [illegible] దర్శకులు: [illegible] [illegible] బంగారు ఏనుగు జ్ఞాపిక. రెండు లక్షల రూపాయలు, ప్రశంసా పత్రం.
ద్వితీయ ఉత్తమ కథా చిత్రం	'[illegible]' ([illegible]) నిర్మాత: [illegible] దర్శకుడు: [illegible] బంగారు ఏనుగు పతకం. లక్ష రూపాయలు. ప్రశంసా పత్రం.
ఉత్తమ [illegible] జ్యూరీ అవార్డు	'ద [illegible]' (ఇండియా / [illegible]) [illegible] దర్శకత్వం: [illegible]
జ్యూరీ ప్రత్యేక గుర్తింపు	'[illegible]' ([illegible]) దర్శకత్వం: [illegible]
ఉత్తమ కథా చిత్రం బాలల జ్యూరీ	'[illegible]' (ఇండియా / [illegible]) దర్శకుడు: [illegible] బంగారు ఏనుగు జ్ఞాపిక [illegible] రూపాయలు, ప్రశంసా పత్రం

బాల్య దర్శకుల విభాగం జ్యూరీ ఎంపిక చేసిన ఉత్తమ చిత్రాలు

ఉత్తమ దర్శకుడి ఉత్తమ చిత్రం	1. '[illegible]' (ఇండియా) దర్శకుడు, నిర్మాత: [illegible] 2. '[illegible]' (ఇండియా) దర్శకులు: [illegible] [illegible] బంగారు ఏనుగు, ప్రశంసా పత్రం
ద్వితీయ ఉత్తమ బాల్య దర్శకుడి చిత్రం	1. '[illegible]' (ఇండియా) దర్శకులు: [illegible] 2. '[illegible]' (ఇండియా) దర్శకుడు: [illegible] బంగారు ఏనుగు, ప్రశంసా పత్రం
బాల్య దర్శకుడి ఉత్తమ చిత్రం బాలల జ్యూరీ ప్రత్యేక గుర్తింపు	1. '[illegible]' (ఇండియా) దర్శకులు: [illegible] 2. '[illegible]' (ఇండియా) [illegible] దర్శకుడు: [illegible] 3. 'ద [illegible]' (ఇండియా) దర్శకుడు: [illegible] బంగారు ఏనుగు, ప్రశంసా పత్రం.

[illegible]

Global Film Fraternity

[illegible]



[illegible]

జిల్లాల నుంచి...





[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కేంద్ర సమాచార కమిషనర్‌గా మాడభూషి



[illegible]

[illegible]



తమిళ విశ్వవిద్యాలయంలో...

తెలుగు, తమిళ భాషల మూలాల పరిరక్షణకు శాశ్వత నిధి

అసంపూర్ణంగా ఉన్న తెలుగు ప్రాచీన సాహిత్య గ్రంథాలను పుస్తక రూపంలో తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షుడు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు.

[illegible]



సరస్వతీ మహల్‌లో...

[illegible]

– [illegible]



పసివాళ్ల లెక్కల పరిజ్ఞానం



ఒకేలా ఆలోచించాలంటే...

4 వేల ఏళ్ల క్రితమే...

వాళ్లకే అన్నీ తెలుసు



ఊబకాయం రుచుల్ని మార్చేస్తుంది



క్యాన్సర్ అప్పుడే ఉంది...

– హేమంత్

సినిమా(యం)

చివరి రోజుల్లో...

[illegible]



[illegible]


హీరోగానే రిటైర్మెంట్!

[illegible]



[illegible]

- రావి కొండలరావు


వనభోజనాల
సందడి ...

'దీపావళి హాస్యకథల పోటీ-2013'లో సాధారణ బహుమతి పొందిన కథ


"అమ్మాయి కడుపున ఓ కాయకాస్తే చిత్తశాంతిగా కన్ను మూస్తాను అల్లుడూ..." అంటున్న అత్తగారి మాటలు వినిపించుకోనట్లుగానే అక్కడి నుండి తలగుదలోకి వచ్చేశాడు భాగ్యరాం. లలిత అక్కడే కళ్లలు మదుకుదుచుకొంది.

"నీ కడుపున ఓ కాయకాస్తే చిత్తశాంతిగా కన్ను మూస్తానంటోంది మీ అమ్మగారు. అదు నెల నిండిన దానా. నీ కడుపులో ఏదో కాయ ఉందని ఆపరేషన్ చేసి తొలగించారు! మళ్ళీ కాయంటోందేమిటి ఆవిడ?" అంటూ లలిత వంక నవ్వుతూ చూశాడు.

"చాల్లెండి మీ వేళాకోళం! మన పెళ్ళయి ఐదేళ్ళు దాటిపోయింది. ఆవిడకి మనవడితో ఆడుకోవాలని ఉండదా?" అంది కాస్త బిగుసుగా.

సంతాన బల్లి

- పంతుల శ్రీదేవి



"లలితా! అలా దిగులు పడకు! తప్పకుండా పిల్లలు పుడతారు మనకి. కాకపోతే కాలం కలిసి రావాలి. అంతే! నువ్వు సంతానం కోసం మొక్కని దేవుడు లేడు. చెయ్యని వ్రతం లేదు. తిరగని తీర్థం లేదు. అవునా? ఇంకా సంతాన గోపాల స్వామికి అభిషేకాలు చేయించావు. మినుములు, పెసలు దానాలిచ్చాం. సింహాచలంలో కప్పస్తంభం కౌగలించుకోమంటే నగం అరిగి పోయే దాక దాన్ని అంటి పెట్టుకుని వుండిపోయావు. కంచిలో బంగారు బల్లిని ముట్టుకోమంటే ముద్దెట్టుకున్నావు. అయినా అలా వుంది. నీదా నాదా ఏ లోపమూ లేదని డాక్టర్లు సర్టిఫై చేశారు. అందువలన దిగులు పడకు" అన్నాడు భాగ్యరం.

"ఏమండీ నేను ఒకటి అడుగుతాను కాదనకండి" అంది.

"ఏమిటది?"

"పల్లెటూళ్ళ పొదిగిన బంగారు బల్లిని చేయండి, నిత్యమూ తల మీద ధరిస్తే తప్పక సంతానయోగం కలుగుతుందని అమ్మన్న సిద్ధాంతిగారు అమ్మతో చెప్పారట! 'యోగమణి' అనే తాళపత్ర గ్రంథంలో 'శేషరాజార్చ్యముం ఓ...' అనే విభాగంలో అనేక యోగ రహస్యాలు ఉన్నాయట. మనం బంగారు బల్లిని ఇచ్చి అయిదు వందల రూపాయలు ఫీజుగా చెల్లిస్తే, అమ్మన్న సిద్ధాంతి గారు దానికి పూజ చేసి మంత్ర బలం ఆపాదించి ఇస్తారని మా అమ్మకి చెప్పారట... అందుకని..." అంటూ ఆగింది లలిత.

"ఓ! అందుకని ఏం చేద్దాం?..." అంటూ కాస్సేపాగి మళ్ళీ అన్నాడు భాగ్యరం - "లలితా.. ఎవరో సిద్ధాంతి చెప్పారని తప్పనిసరైన మేకులు, జనప మొక్కలూ తలకింద పెట్టుకుని పడుకున్నట్లు చేశావు. తలగడ గలీబులకి కుట్టి ఉంచుకుంటావు, ఇంతవరకూ వచ్చేడు. కానీ, నీ కడుపు పండలేదు! ఇంకెవరో శాస్త్రజ్ఞుడు చెప్పాడని 'కడుపుకి రక్షరేకులు' అంటూ మీ అమ్మ నీ కడుపుకి దాటి రేకులు కట్టింది. వీటి వల్లనుకి, నీ పొట్ట చుట్టూ గాయాలు అయి రెండు నెలలు 'ఆయింట్‌మెంట్' రాయవలసి వచ్చింది గానీ, నీ కోరిక తీరలేదు.. నెత్తిమీద బంగారు బల్లిని పెట్టుకోవడం కేవలం మూఢనమ్మకం! నన్ను నెత్తిమీద పెట్టుకుని, ప్రేమగా చూసుకుంటే ఫలితం ఉంటుంది కానీ బల్లిని పెట్టుకుంటానంటావేమిటి?" అంటూ కేరిగా నవ్వేశాడు.

"మిమ్మల్ని నెత్తిమీద పెట్టుకుని చూసుకోవడం లేదా? నిజం చెప్పండి!" అంది లలిత.

"చూస్తున్నావు! కానీ నన్ను బల్లిని ఒకే రాటకు కట్టడం నాకు బాధగా ఉంది" అన్నాడు నవ్వుతూ.

"ఏమండీ! ఈ ఒక్కసారికి కాదనకండి" బ్రతిమాలుతున్న ధోరణిలో అంది. లలిత అమాయకత్వానికీ, మూర్ఖత్వానికీ భాగ్యరాంకి నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.

"లలితా! రాళ్ళు పొదిగిన బంగారు బల్లి అంటే కనీసం పది, పన్నెండు వేల రూపాయలు ఉంటుందేమో! అంత డబ్బు ఇప్పుడు ఒక్కసారి ఎక్కడ నుండి తెస్తాం?" అన్నాడు భాగ్యరం చిరాకు ప్రదర్శిస్తూ.

"మా అమ్మది పాత బంగారు గొలుసు ఒకటి ఉంది. దాన్ని పొడిలో ఇచ్చేసి బల్లిని చేయిస్తుందట. ఇప్పుడు రేటేమిటో బంగారం పెడుతున్నందుకు మాత్రం అలాంటిది బోలెడు కొనుక్కున్నారని అది అమ్మన్న సిద్ధాంతి గారు చెప్పారట!"

ఇహ ఎంత వారించినా లాభం లేదని అర్థమయిపోయింది భాగ్యరాంకి.

"సరే నీ ఇష్టం! ఈ సారికి ఒప్పుకుంటున్నా! ఇక మీదట ఇలాంటి మూఢత్వపు పనులకు నేను ఒప్పుకోను కాక ఒప్పుకోను. అయినా పిల్లలు లేకపోతే ఇప్పుడు మనకేం తక్కువయింది? ఇంకో రెండు మూడేళ్ళు చూసి, అప్పటికీ పుట్టకపోతే ఓ అనాథని తెచ్చి పెంచుకుందాం!" అన్నాడు.

"అనాథ పిల్లలు మన పిల్లలవుతారా?" అంది లలిత అదోలా ముఖం పెట్టి.

"ఎందుకవరు? అద్దె గర్భాల్లో పిల్లల్ని కనడానికి కొన్ని వేల మంది ఈ దేశంలో పెళ్ళాళ్ళ చేసుకోవడం లేదా? మనుషులకు కుటుంబం అనే

ఆలోచన పెంచుకుని, విశాలంగా ఆలోచించగలిగితే అందరూ మన పిల్లలే... అంటూ నిరాశపడకు! తప్పకుండా మనకి పిల్లలు పుడతారు" అంటూ ఆమెను ఓదార్చాడు.

తరువాత "రేపు వెళ్ళి ఆ బంగారు బల్లిని తెచ్చుకుందాంలే" అంటూ అనునయించాడు.

లలిత మనసులో ఆనందం వెల్లివిరిసింది.

*****

మర్నాడు మధ్యాహ్నం భాస్కరం, లలిత బంగారయ్య గారి షాపుకు వెళ్ళారు. ఇద్దరినీ చూస్తూనే కౌంటర్ లోంచి ఆయన లేచి నిలబడి సాదరంగా ఆహ్వానించేరు.

భాస్కరం జేబులోంచి పొట్లాంగా తీసి ఆయనకి ఇచ్చి "దీని రేటు కట్టించండి వస్తువు తీసుకోవాలి" అన్నాడు. ఆయన దాన్ని అందుకుని కౌంటర్లో కింద కూర్చున్న మరో ముసలాయనకి అందించేరు. ఆ ముసలాయన కళ్ళజోడు సవరించుకుంటూ దాన్ని అటూ, ఇటూ తిప్పి చూసి, 'శ్రీరంజని' అంటూ బంగారయ్య గారికి తిరిగి ఇచ్చేశాడు. "కనీసం జమునకి దగ్గరగా లేదా?" అంటూ గొణుగుతున్నట్లు అడిగేరు బంగారయ్య. ముసలాయన లేదన్నట్లు తల అడ్డంగా తాటిస్తూ ఆడించేడు. భాస్కరానికి ఈ విన్యాసాలు, మాటలు ఏమీ అర్థం కావటం లేదు.

ఇక ఉండబట్టక "శ్రీరంజని, జమున ఏమిటండీ బాబూ" అంటూ అడిగేశాడు.

బంగారయ్య గారు చనువుగా నవ్వుతూ "చెబుతాను, సరేగానీ... నీరసంగా ఉంది" అన్నారు.

"నీరసంగా ఉంటే షాపుకెందుకొచ్చారు? రెస్టు తీసుకోలేక పోయారా? మీ అబ్బాయిలు షాపు చూసుకుంటారు కదా!" అన్నాడు భాస్కరం.

ఆయన పగలబడి నవ్వుతూ "నీరసం నాకు కాదు! బంగారం నీరసంగా ఉందని చెబుతున్నాను.. అంటే కాసుమచ్చుకి బాగా తక్కువగా ఉంది..." అంటూ గొంతు తగ్గించి "బంగారం మరీ నాసిగా ఉంటే 'శ్రీరంజని' అని, కాసుమచ్చుకు ఉంటే 'జమున' అనీ, మేలిమి అయితే 'సావిత్రి' అని మా కోడ్ వర్డ్స్..." అన్నారు.

తర్వాత సొరుగులోంచి, సెలూన్‌లో గడ్డం గీసే మెండు కత్తిని సైజులో నల్లరాయి లాంటి దాన్ని తీసి, దాని మీద గొలుసుని అటూ, ఇటూ బలంగా రుద్ది, తదేకంగా కొంతసేపు దాని వంక చూసి, తర్వాత పెదాలు చప్పరించి, అనేక విన్యాసాలు చేసి "పెద్దగా రేటు రాదు" అంటూ దాన్ని తూకం వేసి, "తొమ్మిది గ్రాములుంది" అంటూ దాన్ని పక్కన పెట్టి, కాగితం మీద ఏవేవో లెక్కలు కట్టి "పదిహేడు వేల నాలుగు వందలు వస్తుంది... అది కూడా మీరు కాబట్టి!" అంటూ చిరునవ్వుతో భాస్కరం వంక చూశారు.

భాస్కరం గుటకలు మింగుతూ "మరీ అంత తక్కువా? అది కె.డి. బంగారమని మా అత్తగారు చెప్పేరు" అన్నాడు.

అనుకుంటున్నట్లు ఉలిక్కిపడి. "అంటే దొంగ బంగారమా?" అంటూ భయంగా అడిగేరు.

"అయ్యో దొంగ బంగారం కాదండీ.. మంచి బంగారాన్ని పాత అక్షరాంలో కె.డి. అంటూ ఏదో అంటారు కదా?..." అంటూ ఉంటే బంగారయ్య గారు పకీ పకీ నవ్వేరు. "కె.డి. కాదండీ బాబూ కె.డి.యమ్. అనాలి. అది కె.డి.యమ్ కాదు, బాగా పాతకాలం నాటిది... ఈ గొలుసు చేసిన మనిషి ఎవరో బాగా కక్కుర్తిపడ్డారు... అంతకే ఏం తీసుకుంటారు?" అంటూ అడిగేరు.

ఇంకా ఆయన నోట్లోంచి మాటలు పూర్తిగా బయటకు రాకుండానే లలిత ఎంతో మొహమాటం అభినయిస్తూ "అయ్యో! ఇదేం పద్ధతండీ! ఇంట్లో చెప్పేము కదా. కాఫీ తాగి వద్దాం" అంది.

బంగారయ్య గారు కాస్త ఇబ్బందిగా మొహం పెట్టి "మీరు వద్దన్నా కూల్‌డ్రింకులు ఎలాగూ వస్తాయి. వస్తువుల ఏం తీసుకుంటారు అని అడుగుతున్నాను" అన్నారు.

లలిత వంక భాస్కరం కొరకొరా చూసి, తర్వాత ఆయనతో "నల్లరాళ్ళు పొదిగిన బల్లి రూపం తలలో పెట్టుకుంటే సంతానయోగం కలుగుతుందని మా అయ్యన్న సిద్ధాంతిగారు చెప్పేరు. మీ దగ్గర అది రెడీమేడ్ దొరుకుతాయా?" అంటూ కాస్త బిడియ పడుతూనే అడిగేరు.

"ఓ! సంతాన బల్లులా! అలా చెప్పండి. టీ.వీల్లో ఈ రూపుల గురించి, రాళ్ళ గురించి, రుద్రాక్షల గురించి నిత్యమూ చెబుతూ ఉండటం వలన వాటికి గిరాకీ బాగా పెరిగింది. రోజూ కనీసం పది మందయినా ఈ రూపుల కోసం, రంగురాళ్ళ కోసం వస్తూ ఉంటారు. మొన్నటి రోజుల్లో లక్ష్మి రూపునే అడిగేవారు. సంతాన బల్లులు, అప్పుల మొగుళ్ళు, రోగాలు తప్పటం, కీళ్ళ నొప్పులు తగ్గించే ఉడుములు, ఆరోగ్యం ఆవులు, ఇలా రకరకాల రూపులు, రుద్రాక్షలు వస్తున్నాయి. వాటిని మంత్రించి ధరిస్తే మంచి ఫలితాలు వస్తాయంటున్నారు! అందుకే 'హోల్‌సేల్'గా తిరుపతినుంచి పెద్దవాళ్ళు తెప్పించేం" అంటూ కౌంటర్ వెనుక నుంచి ఓ పెద్ద పెట్టె అందుకుని మూత తెరిచి మా ఎదురుగా పెట్టేరు.

'చూసేరా? నేను చెప్తే మూఢ నమ్మకాలు అంటూ తేలిగ్గా కొట్టి పారేశారు మీరు!' అన్నట్లు భాస్కరం వంక గర్వంగా చూసింది లలిత. తర్వాత అనేక రకాల రంగు రాళ్ళతో పొదిగిన బంగారు రూపుల మధ్య నుంచి నల్లరాళ్ళు పొదిగిన బల్లి ఆకారాన్ని బయటికి తీసింది.

"అదేమిటి? అది తొండలా ఉంది!" అన్నాడు భాస్కరం.

"మీకు అన్నీ వెటకారాలే! అది బల్లే" అంటూ దాన్ని బంగారయ్య గారికి అందించింది.

బంగారయ్య గారు మరోసారి కాగితాలు ఖరాబు చేసి దీని రేటు పద్నాలుగు వేలుగా నిర్ధారించారు. "మీ బంగారం పదిహేడు వేల నాలుగు వందలు. మా వస్తువు పద్నాలుగు వేలు. పోతే మీకు మూడు వేల నాలుగు వందలు వస్తుంది" అంటూ సొరుగులోంచి డబ్బు తీసి భాస్కరానికి అందించేరు.

"నీకు సంతాన ప్రాప్తి ఎలాఉన్నా నాకు మాత్రం ధన ప్రాప్తి అయింది" అని లలితతో మెల్లగా అంటూ చిరునవ్వుతో ఆ నోట్లు జేబులో కుక్కుకున్నాడు భాస్కరం.

బంగారయ్య గారు బల్లిని మఖమల్ బాక్సులో పెట్టి, ఓ మూల వెనకనే కొంచెం పైన ఉన్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఫోటోకు హారతి ఇచ్చినట్లు తిప్పి లలిత చేతికి అందించేరు.

"వస్తాం సార్! నమస్తే" అంటూ షాపులోంచి ఇద్దరూ బయటపడ్డారు. బయటకు వస్తూ భాస్కరం అనుకున్నాడు. మన వాళ్ళు అలనాటి అందాలతారల పేర్లు '[illegible]' అన్నారు. ఈవేళ బంగారయ్య గారు నా జేబు పేర్చిన 'శ్రీ రంజని' [illegible] అనుకుంటారు కాబోలు.'

*****

ఆ మూడో రోజున విశాఖకి బుధవారం నాడు బంగారు బల్లికి అయ్యన్న సిద్ధాంతి గారి చేత పూజ చేయించి నెత్తి మీద ధరించింది లలిత.

"ఈరోజు నుంచి మన గదిలో 'మస్కిటో కాయిల్' పెట్టుకోనక్కరలేదు. నెత్తి మీద బల్లి ఉంది కదా!" అంటూ ఆట పట్టించేడు భాస్కరం.

రెండు నెలలు గడిచిపోయాయి! ఓ రోజు సాయంకాలం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చిన భాస్కరాన్ని ఎదురుగా వెళ్ళి వీధిలోనే వాటేసుకుంది లలిత. "మీరు తండ్రి కాబోతున్నారు. ఈ వేళ పొద్దుట డాక్టర్ సుశీలాదేవి గారి దగ్గరకు వెళ్ళి చెకప్ చేయించుకుని 'కన్ఫర్మ్' చేసుకున్నాను.. బల్లి మహాత్మ్యాన్ని తీసి పారేశారు మీరు!" అంటూ బుంగ మూతి పెట్టి తర్వాత తలమీద ఉన్న బల్లిని తీసుకుని ముద్దు పెట్టుకుంది.

"కంగ్రాట్స్ లలితా!" అంటూ లలితను అభినందిస్తూ ముద్దు పెట్టుకుంటున్న బల్లి వెనుక భాగంలో ఏవో అక్షరాలు ఉంటే, కొంతసేపు అటే చూస్తుండి పోయాడు భాస్కరం. లలిత చేతిలోంచి బల్లిని తీసుకుని, వెనుకభాగంలో 'పంచ్' చేయబడిన అక్షరాలను పరిశీలనగా చూశాడు. **'CROCODILE'** అని ఉంది.

వెంటనే నవ్వుతూ లలితతో, "ఇది సంతానం కోసం నెత్తిమీద పెట్టుకునే బల్లి కాదు! ఉబ్బసం తగ్గడానికి మెడలో కట్టుకునే మొసలి... ఏదేమైనా, మరో మారు కంగ్రాట్స్ లలితా!" అంటూ హుషారుగా ఈల వేసుకుంటూ ఇంట్లోకి లలిత చెయ్యి పట్టుకుని నడిచేడు భాస్కరం.

☆



డా॥ ఎన్. శేషగిరి

అది 1981 వ సంవత్సరం. ఏషియా 1982 క్రీడల కోసం ఏర్పాట్లు చేయడంలో భారత ప్రభుత్వం తలమునకలుగా ఉంది. దేశ రాజధాని నగరంలో 18 చోట్ల వివిధ క్రీడలను రంగస్థలాలుగా నిర్ణయించారు. ఒక్కో చోట అనేకాల క్రీడలు జరుగుతూ ఉంటాయి. పద్దెనిమిది చోట్ల జరిగే పోటీల ఫలితాలు ఎప్పటికప్పుడు ఒక కేంద్రానికి వస్తే బాగుంటుందనే ఆలోచన కలిగింది.

ఈ పనిని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (NIC) కి అప్పగించారు. ఈ సంస్థ తయారు చేసిన సాఫ్ట్‌వేర్ చక్కగా పని చేసింది. ఇందులో విజయం సాధించిన అప్పటి ఎన్ఐసి డైరెక్టర్ జనరల్ డా. ఎన్. శేషగిరి మీద అప్పటి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి మంచి గురి కలిగింది. తదనంతరం రాజీవ్‌గాంధీ అధికారం చేపట్టాక సాగింది. 'కంప్యూటర్ బాయ్స్' గా పిలువబడే రాజీవ్‌గాంధీ అతి సన్నిహిత మిత్ర బృందంలో శేషగిరి ఒకరైపోయారు!

ఐ.టి. విప్లవానికి 'గిరి'!

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్‌ను 1976లో ప్రారంభించిన డా. ఎన్. శేషగిరి రెండున్నర దశాబ్దాల పాటు – ఆయన పదవీ విరమణ చేసే దాకా అంటే 2000 సంవత్సరం దాకా కొనసాగడం విశేషం. చాలా కీలకమైన రంగంలో ఉంటూ, ప్రభుత్వాలు మారినా, ప్రభుత్వాలను నడిపే పార్టీలు మారినా– ఆయనే శతాబ్దంలో నాలుగో వంతు కాలం నిరవధికంగా అక్కడే ఉద్యోగం చేయడం అనేది ఆయన పాలనా నైపుణ్యంలోనే కాదు, కొంగ్రొత్త విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని అనువర్తింప చేయడంలో కూడా ప్రతిఫలిస్తుంది.

డా. ఎన్. శేషగిరి (1940–2013) ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదు, శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు, భవిష్యత్ దర్శనం, సమాజ ప్రయోజనం, ఫైన్ ఆర్ట్స్ వంటి పలు అంశాలను ఆకళింపు చేసుకున్న వ్యక్తి.

డా. నరసింహయ్య శేషగిరి కృషిని గమనించినప్పుడు, మనమంతా గతమెంతో గొప్పదని కీర్తిస్తూ, వర్తమానాన్ని విస్మరిస్తున్నామేమో అనిపిస్తుంది. 2013 మే 26న బెంగళూరులో తన 73 ఏట డా. శేషగిరి కాలధర్మం చెందారు. కానీ నేడు భారతదేశం కంప్యూటర్ రంగంలో విజయం సాధిస్తున్నదంటే డా. శేషగిరి వేసిన పునాదులు పటిష్టమైనవని తప్పక చెప్పుకోవాలి.



The Makings of An Information Society అనే వ్యాసాన్ని డా. ఎన్. శేషగిరి 1980 డిసెంబర్ 23న 'ది హిందూ' పత్రికలో రాశారు. అది ఆ తరహా ఆలోచనలో ప్రథమ వ్యాసం.

నేడు విస్తృత ప్రచారంలో ఉన్న ఇన్ఫర్మేషన్ సొసైటీ అనే భావనను మన దేశంలో ప్రవేశపెట్టిన వ్యాసమిది. డా. ఎన్. శేషగిరి 1984లో హార్డ్‌వేర్ పాలసీ, 1986లో సాఫ్ట్‌వేర్ పాలసీ గురించి రెండు కీలకమైన డాక్యుమెంట్లను రూపొందించారు. వీటి కారణంగానే సాఫ్ట్‌వేర్ రంగపు వృద్ధికి అవసరమైన కాంపోనెంట్ల దిగుమతికి మార్గం సుగమం అయ్యింది. ఈ రెండు విధాన పత్రాల అమలు కోసం ఉన్న నియమాలను మార్చవలసి వచ్చింది కూడా!

1940 మే 10 న జన్మించిన నరసింహయ్య శేషగిరి బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎం.ఎస్.సి. పొందారు.

1966లో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్ (TIFR) లో చేరి అక్కడ కంప్యూటర్ విభాగంలో సిస్టమ్స్ సైన్స్ సెక్షన్ ప్రారంభం కావడానికి కారకులయ్యారు. శాటిలైట్ లాంచ్ వెహికల్ 3 (SLV-3) కు కోడ్ వ్రాసిన హార్డ్‌వేర్ ఇంజనీర్ డా. శేషగిరి. 'అప్లయిడ్ డిజిటల్ సిమ్యులేషన్ ఆఫ్ లోకల్ కమ్యూనికేషన్ స్పేస్ క్రాఫ్ట్ డిజైన్' కృషికి గాను ఆయనకు విక్రం సారాభాయి అవార్డు లభించింది.

అప్పట్లో టిఐఎఫ్ఆర్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ ఎం.జి.కె. మీనన్ గారు శేషగిరిలోని మేధావిత్వాన్ని, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని చక్కగా గుర్తించారు. ఆయన ప్రోత్సాహంతో డా. శేషగిరి ఎలక్ట్రానిక్స్ కమిషన్ నిర్మాణంలో భాగస్వాములు అయ్యారు.

జన జీవితంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తోడ్పాటు గురించి అధ్యయనం చేసి మనదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ ఎలా వృద్ధి చెందాలో సూచించినవారు

గోదావరి



బ్రహ్మమైన తెలియదులే
గోదావరి గుండెలోతు
బ్రహ్మాండమైన పండుగలే
గోదావరి సాగునీరు!

వేపవైన ఊడబేపులే
గోదావరి దూరాలు
జనులకేమొ ముచ్చటలే
గోదావరి తీరాలు!

వరద మిగిల్చిన ఎడారులే
గోదావరి లంకలు
జనజీవన సంకెలలే
గోదావరి దిబ్బలు!

గల గలల గోలచేయు
తెప్పలోళ్ళ బతుకు తెరువు
గోదావరి కెరటాలు!
వలలు వేయు
చేపలోళ్ళ కలలబడులు
గోదావరి అలలు!

గోదావరి గుండెమీద
యంత్రాల పడవలోన
గంటల కొద్దీ పయనం
అనుభవించే వారికి ఆనందం
పాపికొండల మకరందం!
గోదావరి తీరం
భద్రాచల గ్రామం
రాములయ్య మందిరం
గోపన్న భక్తికి తార్కాణం
నేటి భక్తులకి గీర్వాణం !!

- రాంతప్రోలు సత్యప్రసాద్

డా॥ శేషగిరి. ఈ వివేకము ఆధారంగా కేంద్ర ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో నేషనల్ డాటా (Data) సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్ ప్రయోజనాలు గమనించి ప్రొఫెసర్ ఎం.జి.కె. మేనన్ జె.ఎన్.యు బయట మరింత విస్తృతమైన ఇన్ఫర్మేషన్ ప్లానింగ్ అనాలిసిస్ గ్రూప్ (ఐపిఎజి)ను డా॥ శేషగిరితో ప్రారంభింపజేశారు. దీనితో ఒక వైపు పరిశోధన, మరోవైపు పరిశ్రమలు వృద్ధి చెందాయి.

డా॥ శేషగిరిలో కఠోర పరిశ్రమతో పాటు సృజనాత్మకమైన, హేతుబద్ధమైన ఆలోచనాధోరణి ఉంది. సరైన సమాచారం, సరైన సమయంలో, సరైన చోట లభించడం ద్వారా ప్రయోజనం ఇన్ఫర్మేటిక్స్ మీద ప్రత్యేక దృష్టి పడటంతో 1976లో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ డా॥ శేషగిరి తొలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఏర్పడింది.

1980లో హిందూ పత్రికలో ఇన్ఫర్మేషన్ సొసైటీ ఎలా ప్రజలకు చేరువవుతుందో రాశారు. 1981 లో ఆసియా క్రీడల కోసం సాఫ్ట్‌వేర్ రూపొందించారు.

నేషన్‌వైడ్ కంప్యూటర్ నెట్‌వర్క్ (NICNET) ను రూపకల్పన చేసిన డా॥ శేషగిరి పార్టనర్, సాఫ్ట్‌వేర్ విధాన పత్రాలను రాశారు.

1987లో దేశంలోని 52 జిల్లాలలో DISNIC కార్యక్రమం ప్రారంభం కావడానికి ఆయనే కారణభూతం. దీనివల్ల దేశంలో ఏ జిల్లా కేంద్రం నుంచైనా మరో జిల్లా కేంద్రానికి NICNET ద్వారా కేవలం నిమిషాలలోపే సమాచారాన్ని పంపగల వ్యవస్థ ఏర్పడింది.

1998 లో ప్రొఫెసర్ ఎం.జి.కె. మేనన్ నేతృత్వంలో 2008కు గ్లోబల్ సాఫ్ట్‌వేర్ పవర్‌గా దేశాన్ని తీర్చిదిద్దాలని 108 ప్రతిపాదనలు చేశారు. దీనితో నేషనల్ ఐటి పాలసీ ఏర్పడింది. ఐటి పార్కులు, ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్ వంటి సంస్థలు రావడానికి తోడ్పడింది.

డా॥ శేషగిరిలోని సాంకేతిక విజ్ఞానపరమైన దార్శనికతకు కారణం ఏమిటి? మిస్సైల్ రాకెట్లకు SIMSPACE అనే సాఫ్ట్‌వేర్ రూపొందించారు. ఉత్తరభారత దేశపు న్యూక్లియర్, థర్మల్, హైడల్ పవర్ సంబంధించిన వినియోగాలలో మెరుగుదల సాధించడానికి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేశారు.

అంతేకాదు, శాంతి ప్రయోజనాల కోసం న్యూక్లియర్ ఎనర్జీ అనే భావనతో అర్థిక శాస్త్రాన్ని అధ్యయనం చేయమన్నారు విక్రం సారాభాయి. ఈ అధ్యయనం కారణంగా పీస్ బాంబ్ (Peace Bomb) పేరున 'సైన్స్ టుడే' లో ప్రచురించబడింది. దీని తర్వాత ఇదే భావనతో మరింత లోతుగా The Bomb: Fallout of India's Nuclear Explosion అనే గ్రంథం 1975లో ప్రచురింపబడింది. విక్రంసారాభాయి ప్రభావం శేషగిరిని మరింత ప్రయోజనకరమైన శాస్త్రవేత్తగా మార్చింది.

2000లో పదవీ విరమణ చేశాక, 2008లో భారతీయ పట్టణాలు, నగరాలకు సంబంధించిన కొన్ని సంపుటాలు, భారతీయ గ్రామాలకు సంబంధించి 2012లో మరికొన్ని సంపుటాలు వెలువరించిన డా॥ నరసింహయ్య శేషగిరి ధన్యులు.

- డా॥ నాగసూరి వేణుగోపాల్

అభినయ పరిణామం

డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి

"పిల్లలు పుట్టకపోతే తల్లి బాధ పడుతుంది. పుట్టిన పిల్లలు ప్రయోజకులు కాకపోతే తండ్రి బాధ పడతాడు. పిల్లలు పుట్టినా పుట్టకపోయినా బాధ పడేది తల్లిదండ్రులేనమ్మా" ఈ రెండు వాక్యాల్లో బాధ అనే అనుభూతికి వాచక పరంగా, ఆంగిక పరంగా ప్రాణం పోసిన ప్రేమాభిషేకం చిత్రంలోని ఓ సన్నివేశాన్ని సెంటిమెంటల్‌గా రక్తి కట్టించిన ఉదాత్త నటుడు డా. ప్రభాకర రెడ్డి.

1936లో నల్గొండ జిల్లా తుంగతుర్తిలో జన్మించిన ప్రభాకర రెడ్డి హైదరాబాద్‌లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో వైద్య విద్యనభ్యసించారు. డాక్టర్ కాబోయి యాక్టరయ్యారు ప్రభాకర రెడ్డి.

సినిమాల్లోకి రాకముందే రంగస్థలంపై ఎన్నో కళా ప్రదర్శనల్లో పాల్గొన్నారు. స్వతహాగా గల రెడ్డిని ప్రముఖ దర్శకులు గమనించారు. 'చివరకు మిగిలేది' (1960) చిత్రంలో సహజ సిద్ధమైన డాక్టర్ పాత్రలో సినీరంగానికి పరిచయం చేశారు.

నాటినుంచి 1996లో కీర్తిశేషులయ్యేదాకా దాదాపు నాలుగు వందలకు పైగా జానపద, చారిత్రక, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో విభిన్న పాత్రలను సమర్థవంతంగా పోషించారు.

1962 లో బి.ఏ. సుబ్బారావు చిత్రం 'భీష్మ'లో శంతను మహారాజుగా హుందాగా, గంభీరంగా నటించారు. అదే సంవత్సరం విడుదలయిన 'రక్త సంబంధం'లో దేవిక అన్నగా సోదరి పట్ల మమకారం అంటే ఎలా వుంటుందో అభినయంలో అభివ్యక్తించారు.



వంటి వర్ణనాతీత, వాచకంలో మెరుపులు, రకరకాల వైవిధ్యాన్ని అన్ని కోణాలలో పౌరాణిక, జానపద చిత్ర పాత్ర నిర్వహణకు ఎంతో దోహదపడ్డాయి.



పాండవ వనవాసం, శ్రీకృష్ణ పాండవీయం చిత్రాలలో కర్ణుడిగా, దానవీరశూర కర్ణ, శ్రీమద్ విరాట పర్వం చిత్రాలలో శాంతమూర్తియైన ధర్మరాజుగా నటనలో వైవిధ్యాన్ని ప్రదర్శించారు.

